రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

మీలో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9696571571


# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక


Ultra Luxurious 4BHK Villas
Gated Community



30 Villas | 2750Sft To 3610Sft | ₹ 6,999/- Per Sft
Starting From
₹ 6,999/- Per Sft.
Gundlapochampally North Hyderabad
ORR
Call Now +91 96965 71571
G+2 4BHK Villas



ప్రచురణ : హైదరాబాద్, రంగారెడ్డి, సంపుటి 01, సంచిక 185, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8 గురువారం - 26 - సెప్టెంబర్ - 2024 , వెల రూ.2/-


## భారత్ పక్కలో బల్లెంలా -డ్రాగన్-..
## ఖండాంతర క్షిపణి రెడీ



ఢిల్లీ : చైనా.. క్రమంగా మరో ఉత్తర కొరియాలా తయారు కాబోతోందా?.. ము న్ముందు భారత్‌కు పక్క లో బల్లెం లా మార బో తోం దా? అంటే అవుననే సమా ధానాలే విని పిస్తో న్నాయి. సరి హద్దు లను

2

## కాళేశ్వరం రుణాలు ఫిక్స్ డిపాజిట్..
## పీసీ ఘోష్ విచారణలో షాకింగ్ అంశాలు

హైదరాబాద్ : కాళేశ్వరం ప్రాజెక్టు అం శంలో ఏర్పాటైన పీసీ ఘోష్ కమిషన్ బహి రంగ విచారణ కొన సాగి స్తోంది. బుధ వారం విచార ణకు కాళేశ్వరం కార్పొరేషన్ అండ్ జనరల్ అకౌంట్స్ అధికారులు హాజ రయ్యారు.



2

## సిద్ధరామయ్యకు కొత్త చిక్కులు..
## లోకాయుక్త విచారణకు ప్రత్యేక కోర్టు ఆదేశం



2

ఢిల్లీ : కర్ణాటక రాజకీయాల్లో ముడా కుంభకోణం సంచ లనం రేపు తున్న సం గతి తెలి సిందే. ఈ కేసులో రాష్ట్ర ముఖ్య మంత్రి సిద్ధ రామ య్యను విచా రించ డానికి గవర్నర్

## బంగాళాఖాతం సమీపంలో అల్పపీడనం..
## తెలుగు రాష్ట్రాలకు మరోసారి వర్ష సూచన



2

అమరావతి: : రెండు రోజులుగా తెలుగు రాష్ట్రా ల్లోని పలు జిల్లా ల్లో మోస్తా రు వర్షా లు కురు స్తూనే ఉన్నా యి. ఈ క్రమం లో బంగా ళాఖాతం సమీ పంలో మరో అల్ప పీడనం ఏర్పడినట్లు వాతా వరణ శాఖ తెలిపింది.

# ప్రజల కోసం రేవంత్ వినూత్న నిర్ణయం..
# దాని వల్ల ఉపయోగం ఏంటి..?

**ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా ముందుకు**



ఇందుకోసం
ప్రజలకు డిజిటల్ కార్డులు అందించేందుకు సిద్ధమయ్యారు.
ఈ కార్డు ద్వారా కేవలం సంక్షేమ పతకాలకే కాకుండా ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలన్నింటికీ అనుసంధానం చేయబోతోంది. ఇటీవల రాష్ట్ర పీసీసీ చీఫ్‌గా మహేశ్ కుమార్ గౌడ్ నియామకం అయ్యారు. ఆయన సన్మానం సందర్భంగా కాంగ్రెస్ శాసనసభా పక్షం ప్రత్యేకంగా సమావేశం అయింది. ఈ సందర్భంగా ఈ రేవంత్ పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

హైదరాబాద్ : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గతంలో ఆధార్ పేరిట కార్డులను తీసుకొచ్చింది. దేశవ్యాప్తంగా ప్రతీ దానికి ఆధార్ కార్డును లింక్ చేశారు. ప్రతీ పథకానికీ

- తెలంగాణ రాష్ట్రంలో పది నెలల క్రితం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చారు
- ప్రభుత్వ పథకాలు, పాలనపైనే ఆయన ప్రధానంగా దృష్టి పెట్టారు
- ఇప్పుడు ఏ చిన్న పనికి అయినా ఆధార్ ప్రామాణి కంగా మారింది
- సరికొత్త విధానంతో అర్హులైన వారికే ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు



జీరో కరప్షన్, జీరో మ్యానిపులేషన్..

## మా విధానం: చంద్రబాబు

2లో

విజయవాడ 38వ వార్డులో వరద సాయంపై గొడవ చేశారని వెల్లడించిన సీఎం

బ్లూ మీడియాకు చెందిన వ్యక్తులు తప్పుడు రాతలు రాశారంటూ మండిపడ్డ చంద్రబాబు

తనపై నమ్మకంతో దాతలు రూ. 400 కోట్లు విరాళం ఇచ్చారని వెల్లడి

అమరావతి: వరద బాధితులకు సాయం అందించిన విషయంలో కొంతమంది

## హామీలు అమలు చేయలేని ప్రభుత్వం
## మంచిదెలా అవుతుంది



- కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన 'తాలి బజావ్' కార్యక్రమంలో
- ఈ 100 రోజుల ప్రణాళికలో ఉద్యోగాల కల్పన మీద ప్రణాళికలు కూడా రచించలేదు
- పరిహారంపై కోత పెట్టిన ప్రభుత్వాన్ని ముంచే ప్రభుత్వం అనక తప్పదు

అమరావతి : ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజలను ముంచే ప్రభుత్వమేనని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల విమర్శించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా

# గతంలోనే అనేక పెట్టుబడులు, వైసీపీ ఐదేళ్ల పాలనలో స్పీడ్ బ్రేకర్‌లా ఆగిపోయాయి

**విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ, తిరుమల లడ్డూ వివాదంపై నారా లోకేశ్ కీలక వ్యాఖ్యలు**

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను జరగనివ్వమన్న లోకేశ్

అసలు చర్చే లేని అంశంపై వైసీపీ దుష్ప్రచారం చేస్తోందని మండిపాటు

తిరుమల లడ్డూపై సిట్ దర్యాప్తులో అన్ని విషయాలు బయటకు వస్తాయన్న మంత్రి

గత వైసీపీ పాలనలో వెనుకబడిన ఏపీని ముందుకు తీసుకువెళ్తామన్న మంత్రి

అమరావతి : విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ, తిరుమల లడ్డూ ప్రసాదం ఘటనపై మంత్రి నారా లోకేశ్ కీలక వ్యాఖ్యలు చేశారు. విశాఖ నోవాటెల్‌లో సీఐఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సదస్సు లో పాల్గొ న్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లా డుతూ... విశాఖ ఉక్కు ప్రైవేటీ కరణను జరగని వ్వమని, ఇది అసలు చర్చనే కాదని, కానీ దీనిపై వైసీపీ దుష్ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. లడ్డూ ప్రసాదం అపవిత్రమైన విషయంలో సిట్ దర్యాప్తులో అన్ని విషయాలు వెలుగు చూస్తాయన్నారు. విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ జరగనిచ్చేది లేదని స్పష్టం చేశారు. ఐదేళ్ల తర్వాత ఏపీలో పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు చాలామంది పారిశ్రామికవేత్తలు, ఫైనాన్షియర్లు,

ఐదేళ్ల తర్వాత ఏపీలో పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు చాలామంది పారిశ్రామికవేత్తలు, ఫైనాన్షియర్లు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా సమ్మిట్ ఏర్పాటు చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో విశాఖకు ఏం చేయాలి? మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను ఎలా ముందుకు తీసుకెళ్లాలి? అనే అంశాలపై చర్చించామన్నారు.



2లో

## మైనింగ్ రంగంలో పెట్టుబడులకు సానుకూలత



2

- ప్రపంచ అతిపెద్ద మైనింగ్ ఎక్స్ పో 2024ను భట్టి విక్రమార్క తన బృందంతో కలిసి సందర్శించారు
- మైనింగ్ ఎక్స్ పోలో తెలంగాణ ప్రభుత్వం తరుపున భాగస్వామ్యమవ్వడం ఆనందంగా ఉంది
- అభివృద్ధిని ప్రోత్సహించే దిశగా అమెరికా, భారత్ భాగస్వామ్యం భవిష్యత్తును మరింత ఆశాజనకం

## తిరుమల కల్తీ నెయ్యి వివాదంలో కీలక పరిణామం..
## ఏఆర్ డెయిరీపై కేసు నమోదు

- తమిళనాడు రాష్ట్రంలోని దిండుగల్ ప్లాంట్‌లో సుమారు 2 రెండు గంటల పాటు తనిఖీలు
- టెస్ట్ చేశాకే ట్యాంకర్లు కంపెనీ నుంచి బయటికెళ్తాయని కంపెనీ స్పష్టం చేసింది



# నిరుద్యోగ యువతకు సీఎం రేవంత్ రెడ్డి గుడ్ న్యూస్



2లో

- తెలంగాణలో 50-60 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారు
- త్వరలో మరో 35 వేల పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వబోతున్నాం
- ఎంత చదువుకున్నా కమ్యూనికేషన్ స్కిల్స్ లేకపోతే ఉద్యోగాలు రావు
- అసాంఘీక కార్యకలపాలకు యువత పాల్పడకుండా చూస్తాం

# మోడీ ఫుల్ హ్యాపీస్ : మరింతగా ఆ ఇద్దరూ

**అటు బాబు టు నితీష్ బాబు ఇద్దరూ మోడీని గ్రేట్ అంటున్నారు**



2లో

మరి నాడు సైలెంట్ గా ఉన్న నితీష్ ఇపుడు మాత్రం మోడీ గొప్ప వారు అంటున్నరు

ఎక్కడా డ్యాం ష్యూర్ గా గెలుస్తామని బీజేపీకి నమ్మకం అయితే లేదు

బీహారీ బాబు నితీష్ కుమార్ మాత్రం తన పాలిటిక్స్ ఏంటో బీజేపీకే అర్థం కాకుండా ఉంది

ఏపీ సీఎం టీడీపీ అధినేత చంద్రబాబు బీజేపీకి తోడ్పాటు అందిస్తున్నారు

పాలిటికల్ ఫిలాసఫీని బీజేపీ దశాబ్దాలుగా కాపాడుకుంటూ వస్తోంది

ఢిల్లీ : దేశంలో బీజేపీ రాజకీయం ఎలా ఉంది అంటే రెండు అడుగులు ముందుకు పడితే నాలుగు అడుగులు వెనక్కి పడుతున్నాయి. కేంద్రంలో అధికారం మిత్రుల చలవతో దక్కింది. లోక్ సభ ఎన్నికల తరువాత

నేటి శుభోదయ — ప్రతి క్షణం - ప్రజల కోసం — తెలుగు దినపత్రిక



## భారత్ పక్కలో బల్లెంలా -డ్రాగన్-.. ఖండాంతర క్షిపణి రెడీ

మొదటి పేజి తరువాయి

దాటుకుని తరచూ భారత భూభాగంలోకి దూసుకొస్తే తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు, యుద్ధ వాతావరణానికి కారణమౌతూ వస్తోన్న ఈ డ్రాగన్ కంట్రీ మరో కీలక అడుగు వేసింది. ఇంటర్ కాంటినెంటల్ బాలిస్టిక్ మిస్సైల్స్‌ను విజయవంతంగా పరీక్షించింది. లాంగ్ రేంజ్ బాలిస్టిక్ క్షిపణులు ఇవి. పసిఫిక్ మహా సముద్రం గగనతలం మీదుగా సంధించిన ఈ క్షిపణి పరీక్ష విజయవంతమైనట్లు చైనా సైన్యం పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ ప్రకటించింది. పసిఫిక్ మహా సముద్రం మీదుగా ఇంటర్ కాంటినెంటల్ బాలిస్టిక్ మిస్సైల్ టెస్ట్ చేపట్టడం ఇదే తొలిసారిగా పేర్కొంది. పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ రాకెట్ ఫోర్స్ విభాగం ఆధ్వర్యంలో ఈ క్షిపణి పరీక్షలు కొనసాగాయి. డమ్మీ వార్ హెడ్ గల మిస్సైల్‌ను ఆ దేశ కాలమానం ప్రకారం ఉదయం 8:44 నిమిషాలకు ప్రయోగించింది. ప్రయోగించిన కొద్దిసేపటికే పసిఫిక్ మహా సముద్ర జలాల్లో తాము నిర్దేశించిన ప్రదేశాన్ని తాకినట్లు పీఎల్ఏ వెల్లడించింది. ఈ పరీక్షలు తమ సైనిక రోజువారీ చర్యల్లో భాగమేనని, రాకెట్ ఫోర్స్‌ను మరింత బలోపేతం చేసుకోవడం కోసమేనని పీఎల్ఏ వివరించింది. ఏ దేశాన్ని కూడా లక్ష్యంగా చేసుకోవాలని వైమానిక దాడులకు పాల్పడాలనే ఉద్దేశంతో కాదని పేర్కొంది. ఈ పరీక్షలను నిర్వహించబోతోన్నట్లు ముందుగానే సంబంధిత దేశాలకు తెలియజేశామని తెలిపింది. కాగా- చైనా నుంచి ముందుగానే తమకు మిస్సైల్ పరీక్షల సమాచారం అందినట్లు జపాన్ కోస్ట్ గార్డ్ అధికారులు వెల్లడించారు. దీనికి అనుగుణంగా నేవిగేషన్ వార్నింగ్‌ను జారీ చేసినట్లు చెప్పారు. ఈ మిస్సైల్ శకలాలు దక్షిణ చైనా సముద్ర జలాలతో పాటు ఫిలిప్పీన్స్ పరిధిలోని లుజాన్ ఐలాండ్స్, సౌత్ పసిఫిక్ రీజియన్‌లల్లో కనిపించాయి. ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి పరీక్షలను నిర్వహించడం వెనుక చైనా ఉద్దేశం వేరుగా ఉందని విశ్లేషకులు అంచనా వేస్తోన్నారు. మున్ముందు అణ్వస్త్రాలను సైతం మోసుకెళ్లేలా తన పీఎల్ఏ రాకెట్ ఫోర్స్‌ను బలోపేతం చేసుకోవడానికే దీన్ని నిర్వహించినట్లు చెబుతున్నారు. న్యూక్లియర్ వార్ హెడ్స్‌ను సైతం సిద్ధం చేసుకొని ఉండొచ్చనీ అంటున్నారు.

## కాళేశ్వరం రుణాలు ఫిక్స్ డిపాజిట్.. పీసీ ఘోష్ విచారణలో షాకింగ్ అంశాలు

మొదటి పేజి తరువాయి

కాళేశ్వరం కార్పొరేషన్ చీఫ్ అకౌంట్ ఆఫీసర్ వెంకట అప్పారావు, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ చీఫ్ అకౌంట్ ఆఫీసర్ పద్మావతి, డైరెక్టర్ ఆఫ్ వర్క్స్ అకౌంట్ చీఫ్ ఫణి భూషణ్ శర్మను కమిషన్ చీఫ్ పీసీ ఘోష్ ప్రశ్నించారు. నిధుల సేకరణ, బిల్లుల చెల్లింపులు, కాళేశ్వరం ప్రాజెక్టు బడ్జెట్ ప్రిపరేషన్ అంశాలపై అధికారులను ఆరా తీశారు. కాళేశ్వరం కమిషన్ ఏర్పాటు, సిబ్బంది జీతాలు ఎవరు చెల్లించారు వంటి అంశాలపై ప్రశ్నించారు. అయితే కార్పొరేషన్ ద్వారా లోన్లు తీసుకుని బిల్లులు వెంటనే చెల్లించకుండా వాటిని బ్యాంకులలో ఫిక్స్ డిపాజిట్లు చేశామని వాటి ద్వారా వచ్చిన డబ్బులను కాళేశ్వరం కార్పొరేషన్ ఆఫీస్ మెయింటెనెన్స్ కోసం వాడినట్లు వెంకట అప్పారావు కమిషన్ తెలిపారు. అయితే ప్రభుత్వ ఉద్యోగులుగా ఉండి రుణాల ద్వారా వచ్చే వడ్డీ నిధులను జీతాలుగా ఎలా తీసుకుంటారని అధికారులను కమిషన్ చీఫ్ ప్రశ్నించారు. కాళేశ్వరం కార్పొరేషన్ లో కాంట్రాక్ట్, డిప్యూటేషన్ పై వచ్చే మాత్రమే విధులు నిర్వర్తిస్తున్నట్లుగా చెప్పారు. కాళేశ్వరం కార్పొరేషన్ ట్రేడింగ్ బ్యారు యాలెన్స్ అకౌంట్స్ ప్రతి సంవత్సరం చెక్ చేస్తారా? లోన్లు ఎవరి ఆదేశాల మేరకు తీసుకున్నారని అధికారులను ప్రశ్నించారు. దీనికి చీఫ్ సెక్రటరీ అదేశాలు, కార్పొరేషన్ బోర్డు ఆమోదం అనంతరమే లోన్లు తీసుకున్నట్లు వివరించారు. రుణాలు తీసుకున్నాక ఎవైనా అసెట్స్ వచ్చాయా అని పీసీ ఘోష్ అడిగిన ప్రశ్నకు అధికారులు బదులిస్తూ.. ప్రస్తుతం కాళేశ్వరం కార్పొరేషన్ కు ఎలాంటి ఆదాయం, అసెంట్స్ లేదని బదులిచ్చారు.

## సిద్ధరామయ్యకు కొత్త చిక్కులు.. లోకాయుక్త విచారణకు ప్రత్యేక కోర్టు ఆదేశం

మొదటి పేజి తరువాయి

థావర్ చంద్ గెహ్లాట్ అనుమతి ఇవ్వడంతో దీనిని సవాల్ చేస్తూ, హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా మంగళవారం సిద్ధరామయ్య వేసిన పిటిషన్‌ను కోర్టు కొట్టివేయగా, తాజాగా ఆయనకు మరో కొత్త చిక్కు వచ్చి పడింది. మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ముడా) స్థలం కేటాయింపు కేసులో సిద్ధరామయ్యపై కర్ణాటకలోని ప్రత్యేక కోర్టు లోకాయుక్త పోలీసుల దర్యాప్తునకు ఆదేశించింది. లోకాయుక్త మైసూరు జిల్లా పోలీసులు ముడా కుంభకోణంపై విచారణ జరిపి మూడు నెలల్లో నివేదికను సమర్పించనున్నారు. తన భార్య పార్వతికి 14 ప్లాట్లను అక్రమంగా కేటాయించారనే ఆరోపణలపై సిద్ధరామయ్యపై విచారణ జరిపేందుకు గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్ మంజూరు చేసిన అనుమతిని హైకోర్టు సమర్థించిన మరుసటి రోజు అనగా బుధవారం ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి సంతోష్ గజానన్ భట్ ఉత్తర్వులు జారీ చేశారు. సిద్ధరామయ్యపై వచ్చిన ఫిర్యాదులపై నిర్ణయాన్ని వాయిదా వేయాలని ప్రజాప్రతినిధుల ప్రత్యేక న్యాయస్థానాన్ని ఆదేశిస్తూ ఆగస్టు 19న ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను కూడా హైకోర్టు రద్దు చేసి, విచారణకు ఆదేశించేందుకు కోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో సీఎం సిద్ధరామయ్యకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది.

## బంగాళాఖాతం సమీపంలో అల్పపీడనం.. తెలుగు రాష్ట్రాలకు మరోసారి వర్ష సూచన

మొదటి పేజి తరువాయి

ఈ అల్పపీడనం ప్రభావంతో వచ్చే 24 గంటల్లో ఏపీలోని కోరీ వర్షాస్త్రాంధ్రలో భాలు కురుస్తాయని తెలిపింది. ఇదిలా ఉంటే మంగళవారం ఏపీలోని పలుచోట్ల భారీ వర్షాలు కురవగా.. అనకపాల్లిలో.. 13 సెంటీమీటర్ల వర్ష కోస్తాంధ్రలో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఇదిలా ఉంటే మంగళవారం ఏపీలోని పలుచోట్ల పాతం నమోదైంది. అలాగే ఇటు తెలంగాణలో కూడా మంగళవారం, బుధవారం భారీ వర్షాలు కురిశాయి. ఈ రోజు కూడా ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాలో మరికొద్ది గంటల్లో మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అలర్ట్ జారీ చేసింది.

## మైనింగ్ రంగంలో పెట్టుబడులకు సానుకూలత

హైదరాబాద్ : తెలంగాణలో మైనింగ్ రంగంలో పెట్టుబడులకు అమెరికా సహా పలు దేశాల కంపనీలు ఆసక్తి కనబరిచాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. అమెరికాలోని లాస్ వేగాస్ నగరంలో నిర్వహిస్తున్న ప్రపంచ అతిపెద్ద మైనింగ్ ఎక్స్ పో 2024ను భట్టి విక్రమార్క తన బృందంతో కలిసి సందర్శించారు. మైనింగ్ పరికరాల తయారీదారులతో, యూఎస్ ప్రభుత్వంలోని వివిధ అత్యున్నత స్థాయి అధికారులతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మైనింగ్ ఎక్స్ పో విశేషాలను ఎక్స్ వేదికగా వెల్లడించారు. పరికరాల తయారీదారుల ప్రపంచంలోనే అతిపెద్ద సమావేశమైన లాస్ వెగాస్‌లోని మైనింగ్ ఎక్స్ పోలో తెలంగాణ ప్రభుత్వం తరుపున భాగస్వామ్యమవ్వడం ఆనందంగా ఉందన్నారు. ఆ మైనింగ్ ఈవెంట్ లో తాజా మైనింగ్ ఆవిష్కరణలు, సాంకేతికతలు, యంత్రాల ప్రదర్శన, పరిశ్రమ నిపుణులతో నెట్‌వర్క్‌కు అవకాశాలపై అవగాహనకు వేదికైందన్నారు. 125 కంటే ఎక్కువ దేశాల నుంచి 44,000 మంది నిపుణులు హాజరైనట్లుగా తెలిపారు. మైనింగ్ రంగం అభివృద్ధిని ప్రోత్సహించే దిశగా అమెరికా, భారత్ భాగస్వామ్యం భవిష్యత్తును మరింత ఆశాజనకం చేస్తుందన్నారు. అమెరికా ప్రతినిధులతో చర్చల్లో ప్రతినిధి బృందం నాయకుడు అరుణ్ వెంకటరామన్, గ్లోబల్ మార్కెట్స్ అసిస్టెంట్ సెక్రటరీ, ఒలిమర్ రివెరా నోవా, సీనియర్ పాలసీ అడ్వైజర్, శ్రీ శంతను సర్కార్, కమర్షియల్ స్పెషలిస్ట్, కార్నెలియస్ గ్యామ్ఫీ, ఇంటర్నేషనల్ ట్రేడ్ స్పెషలిస్ట్, డెరెక్ ష్లికీసెన్, గ్లోబల్ ఎనర్జీ సెక్టార్ లీడ్, జాస్మిన్ బ్రాస్వెల్, గ్లోబల్ డిజైన్ కన్స్ట్రక్షన్ ట్రేడ్ స్పెషలిస్ట్‌లు పాల్గొన్నారు. హైదరాబాద్‌లో కొత్తగా నిర్మించనున్న నాల్గవ నగరం ప్రణాళికలను, తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు వృద్ధి ఇంజన్‌గా హైదరాబాద్ యొక్క ప్రాముఖ్యతను, హైదరాబాద్‌లోని అమెరికన్ కంపెనీల పురోగతిని ఈ సమావేశంలో భట్టి వివరించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ప్రతినిధుల బృందం సానుకూలత తెలుపడంతో చర్చలు ఫలప్రదమైనట్లుగా భట్టి తెలిపారు.

### తిరుమల కల్తీ నెయ్యి వివాదంలో కీలక పరిణామం..

## ఏఆర్ డెయిరీపై కేసు నమోదు

అమరావతి : తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో జంతు కొవ్వు ఆనవాళ్లు ఉన్న నెయ్యిని వాడారంటూ ఇటీవల సీఎం చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించాయి. ఈ వివాదంపై శ్రీవారి భక్తులు, మఠాధిపతులు, పీఠాధిపతులు, రాజకీయ నాయకులు, సినీ ప్రముఖులు సైతం ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో కల్తీ నెయ్యి వివాదంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. తిరుమల ఆలయనికి నెయ్యి సరఫరా విషయంలో ఏఆర్ డెయిరీ ఎలాంటి నిబంధనలు పాటించలేదని టీటీడీ అధికారి మురళీకృష్ణ, తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఏఆర్ డెయిరీ పై కేసు నమోద చేసిన పోలీసులు దర్యాప్తును ప్రారంభించారు. కాగా, వైసీపీ హయాంలోని టీటీడీకి ఆవు నెయ్యిని సరఫరా చేసిన ఏఆర్ డెయిరీలో కేంద్ర ఆహార భద్రతా విభాగం ఉన్నతాధికారులు మూడు రోజుల క్రితం తనిఖీలు చేపట్టారు. తమిళనాడు రాష్ట్రంలోని దిండుగల్ ప్లాంట్‌లో సుమారు 2 రెండు గంటల పాటు తనిఖీలు చేసి నెయ్యి, వెన్న, పెరుగు శాంపిల్స్ సేకరించారు.

**ఏ విచారణకైనా సిద్ధం: ఏఆర్ డెయిరీ**

మరోవైపు టీటీడీ కి సరఫరా చేసిన నెయ్యిలో జంవు ఆనవాతు కొవ్వు ఉన్నట్లుగా వస్తున్న ఆరోపణల్లో నిజం లేదని ఏఆర్ డెయిరీ ఫుడ్ ప్రైవేట్ లిమిటెడ్ ఇప్పటికే ప్రకటించింది. ఈ విషయంలో ఎలాంటి న్యాయ విచారణకైనా తాము సిద్ధంగా ఉన్నామని పేర్కొంది. నెయ్యి తయారీలో తాము ఎలాంటి తప్పులు చేయలేదనే విషయం త్వరలోనే బయటకు వస్తుందని అన్నారు. జూన్, జులైలో టీటీడీకి పంపిన నెయ్యిని అంతా ఆలయ అధికారులు తిరిగి వెనక్కి పంపించేశారని డెయిరీ యాజమాన్యం తెలిపింది. తిరుమలకు తాము స్వచ్ఛమైన నెయ్యినే పంపించామని, టెస్ట్ చేశాకే ట్యాంకర్లు కంపెనీ నుంచి బయటికెళ్తాయని కంపెనీ స్పష్టం చేసింది. నెయ్యిని టెస్ట్ చేసిన రిపోర్టు కూడా లారీలతోనే ఆలయానికి పంపుతామని ఏఆర్ డెయిరీ పేర్కొంది.?

## గతంలోనే అనేక పెట్టుబడులు , వైసీపీ ఐదేళ్ల పాలనలో స్పీడ్ బ్రేకర్‌లా ఆగిపోయాయి

మొదటి పేజి తరువాయి



ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా సమ్మిట్ ఏర్పాటు చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో విశాఖకు ఏం చేయాలి? మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను ఎలా ముందుకు తీసుకెళ్లాలి? అనే అంశాలపై చర్చించామన్నారు. భోగాపురం విమానాశ్రయం నిర్మాణంతో పాటు భోగాపురానికి రోడ్డు, మెట్రో కనెక్టివిటీపై చర్చించడం జరిగిందన్నారు. అభివృద్ధి వికేంద్రీకరణ భాగంలో ఒక్కో జిల్లాకు ఒక్కో ఫోకస్ ఏరియా గతంలోనే టీడీపీ ప్రభు త్వం రూపొందించిందన్నారు. గతం లోనే అనేక పెట్టు బడులు వచ్చాయని, వైసీపీ ఐదేళ్ల పాలనలో స్పీడ్ బ్రేకర్‌లా అవి ఆగిపోయాయని ఆరోపించారు. వాటిని ముందుకు తీసుకెళ్లేందుకు ఏం చేయాలనే అంశాలపై చర్చించినట్లు తెలిపారు.

గత వైసీపీ పాలనలో వెనుకబడిన ఏపీని ముందుకు తీసుకెళ్తాం

గత ప్రభుత్వం రోడ్లు నిర్మించలేదని... కనీస గుంతలు కూడా పూడ్చలేదన్నారు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని ధ్వజమెత్తారు. పారిశ్రామికవేత్తలు కూడా వెనక్కి వెళ్లిపోయారన్నారు. ఎకనామిక్ యాక్టివిటీ మొత్తం రివైజ్ చేయాలని, మౌలిక సదుపాయాలపై పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టాలని పేర్కొన్నారు. వెనుకబడిన ఏపీని మళ్లీ ముందుకు తీసుకుళ్లేందుకు సమ్మిట్ ద్వారా చర్చిస్తున్నామన్నారు. వారి సలహాలతో వాటిని ముందుకు తీసుకు వెళ్తామన్నారు. 20 లక్షల ఉద్యోగాల కల్పనే తమ లక్ష్యమన్నారు. ఎవరెక్కువ ఉద్యోగాలు కల్పిస్తే అందుకు తగ్గట్లుగా రాయితీలు కల్పిస్తామని, ఇందులో భాగంగా పెట్టుబడులను పెద్దఎత్తున ఆహ్వానిస్తున్నామన్నారు.

విశాఖను ఐటీ డెస్టినేషన్‌గా తీర్చిదిద్దుతాం

గతంలో అనేక డేటా సెంటర్ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకున్నామని, కానీ గత ప్రభుత్వం పక్కన పెట్టేసిందని విమర్శించారు. రాబోయే రోజుల్లో పెద్దఎత్తున విశాఖలో పెట్టుబడులు రాబోతున్నాయన్నారు. విశాఖను ఇతర రాష్ట్రాలతో పోటీపడే విధంగా చేస్తామన్నారు. నిరుద్యోగ యువతకు సొంత రాష్ట్రంలోనే ఉద్యోగాలు కల్పిస్తామని, ఇప్పటికే అనేక ఐటీ, ఎలక్ట్రానిక్స్ కంపెనీతో చర్చించామన్నారు. ఇప్పటికే విశాఖలో ఉన్న ఐటీ కంపెనీలతో సమావేశమై వారికున్న సమస్యలపై చర్చించడం జరిగిందన్నారు. వాటిని పరిష్కరించినట్లు కూడా చెప్పారు. ఓ పెద్ద ఐటీ కంపెనీ 1,500 మందికి ఉద్యోగాలు కల్పించనుందన్నారు. కానీ ఆ కంపెనీకి గతంలో వీధిదీపాలు కూడా వేయలేదని గత ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. వారికి కావాల్సిన బస్ సౌకర్యం కూడా అందించలేదన్నారు. టీడీపీ వచ్చాక అవన్నీ క్లియర్ చేశామని, కొంతమంది పారిశ్రామికవేత్తలు కూడా వచ్చారని తెలిపారు. ఫీల్డ్ విజిట్స్‌కి కూడా వెళుతున్నట్లు చెప్పారు.

రాబోయే వంద రోజుల్లో ఐటీ పాలసీ తీసుకువస్తాం

రాబోయే వంద రోజుల్లో ఐటీ, జీసీసీ పాలసీ తీసుకువస్తామని లోకేశ్ వెల్లడించారు. రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఐటీ పెట్టుబడులు తీసుకువస్తామన్నారు. ఎమర్జింగ్ టెక్నాలజీస్‌పై దృష్టి సారిస్తున్నట్లు చెప్పారు. డేటా సెంటర్ల ఏర్పాటును ప్రోత్సహిస్తున్నామని, గతంలో ఓ సంస్థతోనూ ఒప్పందం కుదుర్చుకున్నామన్నారు. దాదాపు లక్ష కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వచ్చినట్లు తెలిపారు. భూమి కూడా ఇచ్చి శంకుస్థాపన కూడా చేశామన్నారు.

గత ఐదేళ్లలో విధ్వంసం చేశారు

పరిశ్రమలకు పెండింగ్‌లో ఉన్న రాయితీలను అందిస్తామని హామీ ఇచ్చారు. వారం రోజుల్లో కన్సల్టేటివ్ ఫోరం ఏర్పాటు చేస్తామన్నారు. పెట్టుబడిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు సిద్ధమన్నారు. గత ఐదేళ్ల కాలంలో విధ్వంసం చేశారని ఆరోపించారు. ఈడీబీ (ఎకనామిక్ డెవలప్ మెంట్ బోర్డు)ని కూడా రద్దు చేశారని మండిపడ్డారు. దీనిని పునరుద్ధరించినట్టు చెప్పారు. గతంలో ఐటీ మంత్రి ఎప్పుడూ ఐటీ పరిశ్రమలతో సమావేశం నిర్వహించలేదని, తాము ఫోకస్డ్‌గా వెళుతున్నామన్నారు. టాటా ఛైర్మన్ స్వయంగా వచ్చారని, ఇప్పుడు వైజాగ్ గురించి, ఏపీ గురించి మాట్లాడుకునే పరిస్థితికి తీసుకువచ్చామన్నారు. గతంలో లూలూ సంస్థకు చంద్రబాబు రెడ్ కార్పెట్ వేసి తీసుకువచ్చారన్నారు. జగన్ వచ్చిన తర్వాత ఏపీలో తప్ప అన్ని రాష్ట్రాల్లో పెట్టుబడులు పెడతామని లూలూ చెప్పిందన్నారు. పొరపాటున మళ్లీ సైకో వస్తే పరిస్థితి ఏమిటని పారిశ్రామికవేత్తలు భయపడిపోయారన్నారు.

విశాఖ ఉక్కుపై వైసీపీ దుష్ప్రచారం చేస్తోంది

ఏ విషయంలో అయినా చట్టాన్ని ఉల్లంఘించిన అధికారులపై న్యాయబద్ధంగా చర్యలు తీసుకుంటామన్నారు. తాము పరదాలు కట్టుకొని తిరగడం లేదని, ప్రజలకు అందుబాటులోనే ఉంటున్నామన్నారు. ఎన్నికలకు ముందు విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మాట్లాడామని గుర్తు చేశారు. గత వైసీపీ ప్రభుత్వం విశాఖ ఉక్కు పరిశ్రమను పట్టించుకోలేదన్నారు. వారికి కావాల్సిన రాయితీలు కూడా ఇవ్వలేదన్నారు. మైనింగ్‌ను కూడా రద్దు చేసినట్లు చెప్పారు. చంద్రబాబు కేంద్ర పెద్దలతో మాట్లాడారని, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణపై అసలు చర్చే లేదని తేల్చి చెప్పారు. అయినప్పటికీ వైసీపీ దుష్ప్రచారం చేస్తోందని మండిపడ్డారు.

తిరుమల లడ్డూపై సిట్ దర్యాప్తులో అన్ని విషయాలు బయటకు వస్తాయి

బాబాయి హత్య కేసులో జగన్ రెడ్డి ఎందుకు సీబీఐ విచారణ కోరడం లేదని ప్రశ్నించారు. సీబీఐ కోర్టుకు వెళ్లకుండా ఎగ్గొడుతున్నారని ధ్వజమెత్తారు. తిరుమల లడ్డూపై ప్రమాణానికి సిద్ధమని సవాల్ చేస్తే.. వైవీ సుబ్బారెడ్డి పారిపోయారని ఎద్దేవా చేశారు. నెయ్యిని మార్కెట్ ధర కంటే 40 శాతం తక్కువ ధరకు ఇచ్చారని, సిట్ దర్యాప్తులో అన్ని విషయాలు బయటకు వస్తాయన్నారు. వైసీపీ తప్పులను కప్పిపుచ్చుకునే ప్రయత్నాలు చేస్తోందన్నారు. ఇప్పుడు కావాల్సింది రాజకీయాలు కాదని... ప్రజల మనోభావాలు దెబ్బతిన్నాయని గుర్తించాలన్నారు.

## నిరుద్యోగ యువతకు సీఎం రేవంత్ రెడ్డి గుడ్ న్యూస్

హైదరాబాద్ : గడిచిన 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో విద్యార్థులకు అన్యాయం జరిగిందని దాంతో విద్యార్థులంతా రోడ్డున పడ్డారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పదేళ్ల తర్వాత కూడా రాష్ట్రంలో భారీగా నిరుద్యోగం ఉందని, తెలంగాణలో 50-60 లక్షల మంది నిరుద్యోగుల ఉన్నారన్నారు. 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేసినా రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పోదన్నారు. కానీ మేమొచ్చాక నిరుద్యోగ సమస్యను గుర్తించి అన్ని శాఖల్లో భర్తీ ప్రక్రియ చేపట్టామన్నారు. బుధవారం హైదరాబాద్ లోని జేఎన్ఎఫ్ఏయూలో బీఎఫ్ఎస్ఐ (బ్యాంకింగ్, ఫైనాన్స్ సర్వీసెస్, ఇన్సూరెన్స్) రంగాలకు అవసరమైన నైపుణ్యాలు నేర్పేందుకు స్కిల్ డెవలప్ మెంట్ ప్రోగ్రామ్ ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రాష్ట్రంలోని యువతకు ఉద్యోగాల భర్తీని బాధ్యతగా తీసుకున్నామని మేమొచ్చాక 35 వేల పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చామన్నారు. త్వరలో మరో 35 వేల పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వబోతున్నామని 2,3 నెలల్లో ఈ భర్తీ పూర్తవుతుందన్నారు.

**యువత ఈ సూత్రం గుర్తుంచుకోవాలి:**

నిరుద్యోగ యువత డిమాండ్-సప్లై సూత్రం గుర్తుంచుకోవాలని ఈ సందర్భంగా సీఎం సూచించారు. నాలెడ్జ్, కమ్యూనికేషన్ ఉంటేనే మంచి ఉద్యోగాలు వస్తాయని ఎంత చదువుకున్నా కమ్యూనికేషన్ స్కిల్స్ లేకపోతే ఉద్యోగాలు రావన్నారు. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను నేర్చుకోవాలి. టీజీపీఎస్ సీ వెబ్ సైట్లో 30 లక్షల మంది నమోదు చేసుకున్నారన్నారు. పరిశ్రమలకు, నిరుద్యోగులకు మధ్య గ్యాప్ ఉందన్న సీఎం.. వీటిని పరిష్కరించేందుకు స్కిల్ యూనివర్సిటీని ప్రారంభించామని ఐటీఐలను ఏటీసీలుగా అప్ గ్రేడ్ చేస్తున్నామన్నారు. మొత్తం 75 ఐటీఐలను ఏటీసీలుగా మారుస్తున్నామన్నారు. అలాగే పాలిటెక్నిక్ కాలేజీలు కడా అప్ గ్రేడ్ చేస్తున్నట్లు వెల్లడించారు. నైపుణ్యమైన యువత ఉంటేనే పెట్టుబడులు వస్తాయన్నారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుతో క్రీడలకు మేలు జరగబోతున్నదని రాష్ట్రంలో ప్రపంచ స్థాయి క్రీడాకారులను తయారు చేస్తామన్నారు. గత పాలకుల్లో కొందరు డ్రగ్స్, చైన్ స్నాచింగ్ వృత్తి అనుకున్నారు. ఇంజినీరంగ్ విద్యార్థులు డ్రగ్ పెడ్లర్ గా మారుతున్నారు. ఇది తెలంగాణకు అత్యంత ప్రమాదకరం. రాష్ట్రంలో యువతను గాలికి వదిలేద్దామా అన్నారు. అసాంఘిక కార్యకలపాలకు యువత పాల్పడకుండా చూస్తామన్నారు. ఉపాధి అవకాశాలు కల్పిస్తే యువత సరైన మార్గంలో నడుస్తారన్నారు. మాదక ద్రవ్యాలపై పోరాటంలో యువతే ముందుండాలన్నారు.

**డబుల్ బెడ్ రూమ్, ఇందిరమ్మ ఇండ్లు పెద్ద థికింగ్ కాదు:**

వృద్ధాప్య పింఛన్లు, షాదీ ముబారక్, కల్యాణ లక్ష్మి, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం ఇదంతా పెద్ద విషయమేమీ కాదని సీఎం చెప్పారు. ఒకరు వెయ్యి ఇస్తే మరొకరు రెండు వేలు ఆ పై వచ్చే వారు నాలుగు వేలు ఇవ్వొచ్చు. కల్యాణ లక్ష్మికి ఈ సారి లక్ష ఇస్తే వచ్చే సారి రెండు లక్షలు ఇవ్వొచ్చు. ఒకరు డబుల్ బెడ్ రూమ్ అంటే ఇంకొకరు ఇందిరమ్మ ఇండ్లు న్నోవేటివ్ థింకింగ్ ఏమి కాదు. ఇవన్నీ సంక్షేమంలో భాగం మాత్రమే. కానీ అనవచ్చు. ఇదంతా పెద్ద ఇప్రభుత్వం ఫోకస్ పెట్టవలసింది వీటిపై కాదన్నారు. యువతకు నైపుణ్యం కల్పించి, ఉపాధి మార్గాలు పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. భారతదేశంలో తెలంగాణ ఒక రోల్ మోడల్ చేసేం విషయంలో రాష్ట్ర యువతను తీర్చిదిద్దడంలో మా ప్రభుత్వం అలుపెరగని కృషి చేస్తుందని ఇది నా మాట అన్నారు. తెలంగాణ రాష్ట్రం వన్ ట్రిలియన్ ఎకానమీ రాష్ట్రంగా నిలబెట్టే బాధ్యత మాది అన్నారు. రాబోయే నాలుగేళ్లలో రూ.3 లక్షల కోట్ల రాష్ట్ర బడ్జెట్ ను రూ.7 లక్షల కోట్ల బడ్జెట్ కు తీసుకుపోతామన్నారు.

## మోడీ ఫుల్ హ్యాపీస్ : మరింతగా ఆ ఇద్దరూ

మొదటి పేజి తరువాయి

వచ్చి పడిన పన్నెండు స్థానాలకు ఉప ఎన్నికల్లో బీజేపీ దారుణంగా ఓటమి పాలు అయింది. ఇక ప్రస్తుతం రెండు చోట్ల అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. మరిన్ని క్యూలో ఉన్నాయి. ఎక్కడా డ్యాం ష్యూర్ గా గెలుస్తామని బీజేపీకి నమ్మకం అయితే లేదు. ఈ నేపథ్యంలో బీజేపీ తన బండిని కేంద్రంలో సాఫీగా అయిదేళ్ల పాటు నడిపించగలదా అంటే అది మిలియన్ డాలర్ల ప్రశ్నగానే ఉంది. ఏపీ సీఎం టీడీపీ అధినేత చంద్రబాబు బీజేపీకి తోడ్పాటు అందిస్తున్నారు. అయితే బీహారీ బాబు నితీష్ కుమార్ మాత్రం తన పాలిటిక్స్ ఏంటో బీజేపీకే అర్థం కాకుండా ఉంది. ఈ నేపథ్యంలో కొన్నాళ్ళుగా గ్యాప్ పాటిస్తూ వస్తున్న నితీష్ కుమార్ బీజేపీని మోడీని తిరిగి పొగుడుతున్నారు. అయోధ్యలో రామ మందిర నిర్మాణం మీద మోడీని నితీష్ కుమార్ ప్రశంసించారు. మోడీ ఈజ్ గ్రేట్ అన్నారు. చిత్రమేంటి అంటే ఈ రామమందిరానికి ప్రాణ ప్రతిష్ట జరిగి కరెక్ట్ గా ఎనిమిది నెలలు అయింది. మరి నాడు సైలెంట్ గా ఉన్న నితీష్ ఇపుడు మాత్రం మోడీ గొప్ప వారు అంటున్నరు. మరి ఈ తేడా ఎందుకు వచ్చిందో అని అర్థం కాక కమలనాథులు కొంచెం తలలు పట్టుకునే పరిస్థితి అంటున్నారు ఇంకో వైపు చూస్తే ఏపీ సీఎం చంద్రబాబు బీజేపీ రూట్ లోకి వస్తున్నారు. ఆయన శ్రీవారి లడ్డూ ప్రసాదాలలో కల్తీ అంటూ ఒక ఇష్యూని రెయిజ్ చేశారు ఆ విధంగా ఆయన గట్టిగానే హిందూత్వ వాణిని వినిపిస్తున్నారు. వీటిని చూసిన వారు బీజేపీ ఫిలాసఫీ ఈ రెండు పార్టీలకు నచ్చిందా లేక తమ పార్టీలలో దానిని అడాప్ట్ చేసుకుని బీజేపీకే సవాల్ విసురుతున్నారా అన్నది కూడా చర్చిస్తున్నారు. నిజానికి హిందువులు అధికంగా ఉన్న దేశం మనది. బీజేపీ హిందూత్వతోనే నెట్టుకుని వస్తున్న పార్టీ. ఆ పార్టీకి పోటీ ఇచ్చే పార్టీ మరోటి లేదు. అలా తన పొలిటికల్ ఫిలాసఫీని బీజేపీ దశాబ్దాలుగా కాపాడుకుంటూ వస్తోంది. ఇపుడు ఈ ఎమోషనల్ ఫిలాసఫీని అంది పుచ్చుకోవడానికి ఎన్డీయే మిత్రులే జోరు చేస్తున్నారా అన్న చర్చ కూడా సాగుతోంది. బీజేపీ వరకూ చూస్తే అది బాగానే కలసి వచ్చింది. మరి ఇతర పార్టీలు ఎంత వరకూ తమ దోవలో ఈ నినాదాన్ని తీసుకుని పోగలవు. సక్సెస్ చేయగలవు అన్నది చూడాలి. అయితే బీజేపీ హిందూ ఓటు బ్యాంక్ చీలిక కూడా ఈ విధంగా జరుగుతుందా అది మిత్రుల వల్లనే జరుగుతుందా అన్నది కూడా ఒక హాట్ డిబేట్. పరిస్థితి అంతవరకూ వస్తే బీజేపీ చూస్తూ ఊరుకోదు, అలాగని చేతులు ముడుచుకోదు, దేశంలో ఎప్పటికీ హిందూత్వ బీజేపీదే. ఆ హక్కుభుక్తాలు ఆ పార్టీవే. ఎందుకంటే ఈ విషయంలో ఎందాకైనా వెళ్ళే పార్టీ బీజేపీయే తప్ప మరోటి లేదు. సరే ఏ వ్యూహం అయితేనేమి అటు బాబు టు నితీష్ బాబు ఇద్దరూ మోడీని గ్రేట్ అంటున్నారు. అది చాలు చాన్నాళ్ల పాటు చల్లగా కేంద్రాన్ని మోడీ ఏలడానికి అని కూడా అంటున్నారు.

## జీరో కరప్షన్, జీరో మ్యానిపులేషన్.. మా విధానం: చంద్రబాబు

మొదటి పేజి తరువాయి



బ్లూ మీడియాకు చెందిన వ్యక్తులు తప్పుడు రాతలు రాశారంటూ ఏపీ సీఎం చంద్రబాబు మండిపడ్డారు. విజయవాడలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడుతూ.. విజయవాడ వరదల్లో 28వ వార్డులో సాయం అందించడంపై గొడవను ప్రస్తావించారు. వాస్తవానికి ఆ వార్డులోకి వరద నీళ్లు రాలేదని చెప్పారు. అయినప్పటికీ వారు కూడా కష్టాలను ఎదుర్కొన్నారనే మానవతా దృక్పథంతో 25 కేజీల బియ్యం ప్యాకెట్లను అక్కడి ప్రజలకూ అందించామని చెప్పారు. దీనిపై మీడియాలో అవాస్తవాలు ప్రచారం చేశారని చెప్పారు. ప్రజలను ఎలా ఎడ్యుకేట్ చేయాలో తమకు తెలుసని చెప్పారు. వరద సాయం విషయంలో చాలామంది తనపై నమ్మకంతో విరాళం అందించారని తెలిపారు. తనపై నమ్మకంతో, తామిచ్చే డబ్బు నిజమైన బాధితులకు చేరుతుందనే విశ్వాసంతో పెద్ద సంఖ్యలో దాతలు ముందుకొచ్చి తోచిన సాయం అందించారని చెప్పారు. తనపై నమ్మకంతో 400 కోట్ల రూపాయల విరాళం అందించారని, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి పూర్తి పారదర్శకంగా పనిచేస్తున్నామని వివరించారు. బాధితుల కోసం ఇచ్చిన విరాళం విషయంలో బాధ్యతతో వ్యవహరించకుంటే దాతల స్ఫూర్తికి విఘాతం కలుగుతుందని అన్నారు. ఈ విషయంలో అక్రమాలను ఎట్టిపరిస్థితుల్లోనూ సహించబోనని... వ్యక్తులైనా, సంస్థలైనా ఎవరైనా సరే అలాంటి చర్యలకు పాల్పడవద్దని కోరారు. ఎవరైనా ఇప్పటికే అలాంటి పనులేమైనా చేసి ఉంటే తప్పు సరిదిద్దుకోవాలని, ఆ డబ్బు తిరిగివ్వాలని ఈ సందర్భంగా చంద్రబాబు హెచ్చరించారు.

## ప్రజల కోసం రేవంత్ వినూత్న నిర్ణయం.. దాని వల్ల ఉపయోగం ఏంటి..?

మొదటి పేజి తరువాయి

ఆధార్‌తోనే ముడిపెట్టారు. ఇప్పుడు మన జీవితానికి అదే పెద్ద ఐడెంటిటి అయిపోయింది. ఇప్పుడు ఏ చిన్న పనికి అయినా ఆధార్ ప్రామాణికంగా మారింది. ఆధార్ లేనిదే ఏ పని కూడా అవ్వదు. తెలంగాణ రాష్ట్రంలో పది నెలల క్రితం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చారు. అప్పటి నుంచి ప్రభుత్వ పథకాలు, పాలనపైనే ఆయన ప్రధానంగా దృష్టి పెట్టారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా ముందుకు సాగుతున్నారు. గత ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలు రిపీట్ కాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఆధార్ కార్డు వలే రాష్ట్రంలోనూ అలాంటి వినూత్న ప్రయోగానికి రేవంత్ ఆలోచన చేశారు. సరికొత్త విధానంతో అర్హులైన వారికే ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోబోతున్నారు. ఇందుకోసం ప్రజలకు డిజిటల్ కార్డులు అందించేందుకు సిద్ధమయ్యారు. ఈ కార్డు ద్వారా కేవలం సంక్షేమ పతకాలకే కాకుండా ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలన్నింటికీ అనుసంధానం చేయబోతోంది. ఇటీవల రాష్ట్ర పీసీసీ చీఫ్‌గా మహేశ్ కుమార్ గౌడ్ నియామకం అయ్యారు. ఆయన సన్మానం సందర్భంగా కాంగ్రెస్ శాసనసభా పక్షం ప్రత్యేకంగా సమావేశం అయింది. ఈ సందర్భంగా ఈ రేవంత్ పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రధానంగా ప్రజల కోసం డిజిటల్ కార్డులు తీసుకువచ్చేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఈ . భవిష్యత్తులో రేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీ కార్డులు, కల్యాణ లక్ష్మి అన్ని కూకార్డును ప్రజల కోసం అమలయ్యే ప్రతీ కార్యక్రమానికి ఈ కార్డును అనుసంధానిస్తారుడా ఈ కార్డు ద్వారానే ఇవ్వబోతున్నారు. అయితే.. ఈ డిజిటల్ కార్డుతో పాటే హెల్త్ కార్డును కూడా అందించబోతున్నారు. రాష్ట్రంలోని ప్రతీ పర్సన్‌కు ఈ కార్డును అందించనున్నారు. ఇక హెల్త్ కార్డులో ప్రతీ ఒక్క వ్యక్తి హెల్త్ ప్రొఫైల్ ఉంటుందని ప్రభుత్వ పెద్దలు చెబుతున్నారు. ఏదేని వ్యక్తి అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరితే ఆ హెల్త్ కార్డు ఆధారంగా ఆయనకు ట్రీట్‌మెంట్‌అందించనున్నారు.

## హామీలు అమలు చేయలేని ప్రభుత్వం మంచిదెలా అవుతుంది

మొదటి పేజి తరువాయి

కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన 'తాలి బజావ్' కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్లేట్లపై గంటెలతో బాదుతూ...ఇది మంచి ప్రభుత్వం కాదు, సూపర్ సిక్స్ సూపర్ ఫ్లాప్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ మాజీ సీఎం జగన్ పరిపాలనపై విసుగెత్తి కూటమి సర్కార్‌కు అధికారం కట్టబెడితే ఈ ప్రభుత్వం కూడా ప్రజల్లో విశ్వసనీయత కోల్పోతోందన్నారు. అధికారంలోకి వచ్చి నెలలు గడుస్తున్నా ఇప్పటికీ సూపర్ సిక్స్ అమలు చేయలేదన్నారు. "టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి తమది మంచి ప్రభుత్వమని ఊరూరా ప్రచారం చేసుకుంటోందని.. ఇప్పటికీ సూపర్ సిక్స్ హామీలు అమలు చేయలేని ప్రభుత్వం మంచిదెలా అవుతుందని ప్రశ్నించారు. ప్రభుత్వం దగ్గర నిధులు లేవంటున్న ప్రభుత్వానికి ఎన్నికలకు ముందే రాష్ట్రానికి రూ.11 లక్షల కోట్లు అప్పులున్నాయని తెలియదా అని నిలదీశారు. సూపర్ సిక్స్‌లో భాగంగా 20 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చారని.. అంటే ఏడాదికి 4 లక్షల ఉద్యోగాలివ్వాల్సిన కూటమి ప్రభుత్వం ఈ 100 రోజుల ప్రణాళికలో ఉద్యోగాల కల్పన మీద ప్రణాళికలు కూడా రచించలేదని విమర్శించారు. ప్రభుత్వంలో 3 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని.. వాటిని ఎలా నింపుతారో ప్రణాళికలు లేవన్నారు. రైతులకు సంబంధించిన పథకాలను ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నారని, రూ.20 వేలు ఇస్తామని చెప్పిన హామీ అటకెక్కించారని ఆరోపించారు.. రాష్ట్రంలో ఇటీవల కురిసిన వర్షాలకు 7 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగితే..కూటమి సర్కార్ కేవలం 2 లక్షల ఎకరాలే అని తేల్చిందని. పరిహారంపై కోత పెట్టిన ప్రభుత్వాన్ని ముంచే ప్రభుత్వం అనక తప్పదన్నారు. ప్రధాని మోదీకి రాష్ట్రమంటే మొదటి నుంచి చిన్నచూపు ఉందని, వరదల్లో సర్వస్వం కోల్పోయిన వారిని ఆదుకునేందుకు కేంద్రం నిధులు మంజూరు చేయలేదని విమర్శించారు. రాష్ట్రాన్ని మోసం చేసిన బీజేపీతో ఎందుకు జట్టుకట్టారో సీఎం చంద్రబాబు సమాధానం చెప్పాలన్నారు. తల్లికి వందనం పథకం ఇంకా అమలు లేదు. మహాశక్తి పథకం కింద ఇచ్చే రూ.1,500 ఎక్కడ? కోటి మంది మహిళలకు ఎప్పుడు పథకం వర్తింపజేస్తారు. మనది రాజధాని లేని రాష్ట్రమే కాదు...బడ్జెట్ లేని రాష్ట్రం కూడా. 100 రోజుల్లో బడ్జెట్ పెట్టే ధైర్యం లేదు. ఏ పథకానికి ఎంత బడ్జెట్ అవుతుందో చెప్పే వారు లేరు. కనీసం మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం అందించే ధైర్యం కూడా చేయడం లేదు. బాబు సర్కార్ మీదా జనాలు విశ్వసనీయత కోల్పోతున్నారు. మీది ప్రజాప్రభుత్వమైతే వెంటనే సూపర్ సిక్స్ అమలు చేయండి. బాధ్యతలను విజయాలుగా చెప్పుకోవడం మానండి.

## ఎస్ జీ ఎఫ్,గేమ్స్ డిస్టిక్ లెవెల్ వాలీబాల్ టీమ్ కీ సెలెక్ట్ ఐనా గీతంజలి స్కూల్ విద్యార్థి



దమ్మపేట (నేటి శుభోదయ): స్థానిక గీతంజలి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లొ టెన్త్ క్లాస్ చదువుతున్న కోరం వీరశంకర్ డిస్టిక్ లెవెల్ వాలీ బాల్ టీమ్ లొ సెలెక్ట్ అయ్యినందుకు గీతంజలి స్కూల్ ప్రిన్సిపాల్ మాట్లాడుతు మా విద్యార్థి డిస్టక్ లెవెల్ కి సెలెక్ట్ అవ్వడం చాలా ఆనందం గా వుంది అనీ. ప్రతీ విద్యార్థి లో ఏదో ఒక నైపుణ్యం దాగి ఉంటుంది అనిదానిని వెలికి తీసి ఆ రంగం లో నిష్ణాతులుగా తయారు చేయటం లో గీతంజలి స్కూల్ ముందు ఉంటుంది అని అన్నారు ఈ కార్యక్రమం కి ముక్య అతిధి గా విచ్చేసిన దార మల్లికార్జునరావు గారు మాట్లాడతూ వీర శంకర్ ని అభినందిస్తు విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాలలో నిష్ణతులు గా తయారు చేయటం లో గీతంజలి స్కూల్ ముందు ఉంటుంది అని నిరూపించారు అని ప్రిన్సిపాల్ వెంకటరత్నం ని అభినందిచారు, మరియు పి ఈ టీ నాగ బాబు ను అభినందించారు ఈ కార్యక్రమం లో రామకృష్ణ, నాగభద్ర, అమృత, నాగబాబు, శ్రీలక్ష్మి, ఉపాధ్యాయ లూ విద్యార్థి లు పాల్గొన్నారు....

## తిరుమల వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదం కల్తి చేసిన వారిని తక్షణమే శిక్షించాలంటూ ఒకరోజు దీక్ష కార్యక్రమం...




పెద్దపల్లి జిల్లా(నేటి శుభోదయ): కలియుగ ప్రత్యక్ష దైవం సాక్షాత్తు శ్రీ వెంకటేశ్వర స్వామి నైవేద్యం మహా లడ్డు ప్రసాదాన్ని కల్తీ చేసిన వారిని వెంటనే శిక్షించాలని సెప్టెంబర్ 28 శనివారం సుల్తానాబాద్ పట్టణంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో ఉదయం 10 నుండి మధ్యాహ్నం 4. గంటల వరకు ఒకరోజు దీక్షా కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది.కావున వెంకటేశ్వర స్వామి భక్తులు మరియు హిందూ బంధువులు హిందూ ధర్మ కథ నడిపించే కార్యకర్తలు ప్రతి ఒక్కరూ ఇందులో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా వెంకటేశ్వర స్వామి భక్త బృందం వారు కోరుచున్నారు .సనాతన ధర్మంలో హిందూ ధర్మం చాలా గొప్పది ఇప్పుడు ఉన్న పరిస్థితులలో హిందూ దేవాలయాలపై హిందువులపై జరుగుతున్న వాటిని ముక్తకంఠంతో ఖండించాలని సుల్తానాబాద్ నుండే నాంది పలకాలన్న సంకల్పం కావున ప్రతి ఒక్క హిందూ బాంధవులు పాల్గొని హిందువుల ఐక్యత ప్రతి ఒకరు చాటిచెప్పాలి అన్నారు.

## అడవిశ్రీరాంపూర్ ఉన్నత పాఠశాలలో జాతీయ ఆరోగ్య మిషన్ చైల్డ్ హెల్త్ స్క్రీనింగ్



ముత్తారం మండల ప్రతినిది(నేటి శుభోదయ): ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామ ఉన్నత పాఠశాలలో రాష్ట్రీయ బాల్ స్వాస్థ్య కార్యక్రమం (ఆర్ బీ ఎస్ కే )మంథని టీం వారు నిర్వహించారు విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు మరియు ముందస్తు జోక్యానికి ఒక క్రమబద్ధమైన విధానాన్ని రూపొందించడానికి ఆర్ బీ ఎస్ కే ప్రయత్నిస్తుంది. పిల్లల జీవితం యొక్క ప్రారంభ సంవత్సరాలు వారి మనుగడ మరియు అభివృద్ధి రెండింటికీ అత్యంత కీలకమైనవి మరియు ప్రస్తుతానికి, నిర్మాణాత్మక పిల్లలను పరీక్షించే విధానం, వైద్య సంరక్షణకు అవసరమైన ఆరోగ్య పరిస్థితులను గుర్తించడం మరియు ముందస్తు జోక్యాన్ని నిర్ధారించడం వంటివి ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం భారతదేశంలో పుట్టుకతో వచ్చే వైకల్యాలు, లోపాలు, బాల్యానికి సంబంధించిన వ్యాధులు గుర్తించడం రాష్ట్రీయ బాల్ స్వాస్థ్య కార్యక్రమం ఉద్దేశం 0-18 సంవత్సరాల వయస్సు గల 27 కోట్ల మంది పిల్లలకు అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రజారోగ్య సౌకర్యాల వద్ద మరియు ఇంటి వద్ద నవజాత శిశువు యొక్క స్క్రీనింగ్ వ్యూహంలో ముఖ్యమైన భాగం. అగన్‌వాడీలను వేదికగా చేసుకొని 6 సంవత్సరాల వరకు ఉన్న ప్రీ-స్కూల్ పిల్లలకు రెగ్యులర్ హెల్త్ స్క్రీనింగ్ మరొక ముఖ్యమైన భాగం. అంతేకాకుండా, ప్రభుత్వ మరియు ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలల్లో చదువుతున్న 6 నుండి 18 సంవత్సరాల వయస్సు గల పిల్లలు కూడా క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేస్తుంటారు. 30 జబ్బులలో ఏదైనా వ్యాధి నిర్ధారణ అయిన పిల్లలందరికీ ఈ కార్యక్రమం కింద తృతీయ స్థాయిలో శస్త్రచికిత్స జోక్యాలతో సహా ఫాలో-అప్ రెఫరల్ సపోర్ట్ మరియు చికిత్సను ఉచితంగా అందిస్తారు. ఈ కార్యక్రమాన్ని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బియ్యాని ఐశ్వర్య , డాక్టర్ విజయ్ కుమార్ ఫార్మాసిస్ట్ శారద మరియు ఏ ఏన్ఎం లు నిర్వచించగా , మండల విద్యాధికారి ఇనుగురాల ఓదెలు, అమ్మా ఆదర్శ పాఠశాల ఛైర్మన్ చిగురు. స్రవంతి మరియు అధ్యాపక బృధం పాల్గొన్నారు.

## సఖి జాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

### నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ




ఖమ్మం(నేటి శుభోదయ): నగరంలో జరిగిన సమావేశంలో మహిళలకు చట్టసభలతో పాటు అన్ని రంగాలలో 33% రిజర్వేషన్లు కల్పించాలని సఖి జాతీయ మహిళా మండలి నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ తెలియజేశారు . మహిళలను క్రీడారంగము తో పాటు , రాజకీయరంగముతో పాటు , విద్యారంగము తో పాటు , సాంస్కృతిక రంగాలలో, ఉద్యోగ రంగాలలో అణిచివేత ధోరణి ఎక్కువగా కనిపిస్తుందని నరాల సత్యనారాయణ ఆవేదన చెందారు . మహిళలకు పార్లమెంట్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పినప్పటికీ అది పేపర్లకే పరిమితం అవుతుంది తప్ప అమలు కావడం లేదు అని అన్నారు . మహిళలను బానిసలుగా చూస్తున్న ఈ సమాజానికి బుద్ధి చెప్పాలంటే అన్ని రంగాలలో మహిళలకు 33% రిజర్వేషన్లు అమలు అయ్యే విధంగా పార్లమెంటులో చట్టాలు తేవాలని సూచించారు . విద్యాలయాలలో, క్రీడా రంగంలో, రాజకీయ రంగంలో, సాంస్కృతిక రంగంలో, ఉద్యోగ ఉపాధి రంగంలో 33 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తే భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా ముందుకు పోతుంది . ఒక స్త్రీ చదువుకున్నట్లయితే ఆ కుటుంబమంతా చదువుకున్నట్లే . స్త్రీ విద్యావంతురాలు అయితే ఆ కుటుంబంలో ఉన్న వారందరినీ కూడా విద్యావంతులుగా తయారు చేసే బాధ్యతను తీసుకుంటుంది . అందుకే మహిళలకు చట్టసభల్లో 33% రిజర్వేషన్లు కల్పించాలని కోరారు . ఈ కార్యక్రమంలో సోమా కిరణ్ మై , సిహెచ్ నాగమణి , ఉమా , విజయలక్ష్మి , నాగమణి , సరోజ , దిరిశాల ఉమా , సౌజన్య , రాయల సంధ్య , అనిగా గౌరీ , మహేశ్వర పుమాధవి , గంగుల శ్రీదేవి , అనసూర్య , రాజ్యలక్ష్మి , సింధు , కమల , చింతల సుజాత , రమాదేవి , దుగ్గిరాల కోటేశ్వరి , కనకమండి విజయలక్ష్మి , ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు .

## తుఫాన్ బాధితులకు అన్యాయంబిబి గ్రామ పెద్దలకు ప్రభుత్వా సాయం

### శీలం నరసింహారావు సిపిఎం జిల్లా నాయకులు



రాథోడ్(నేటి శుభోదయ): మధిర , సెప్టెంబర్ 25 :- ఇటీవల తుఫాన్ వల్ల నష్టపోయిన మధిర మండల లోని పలు గ్రామాలకు చెందిన మున్సిపాలిటీకి చెందిన పేదలు తమ ఇల్లు వస్తువులను వసతులను కోల్పోయారు. అటువంటి బాధితులకు సహాయం అందించేందుకు ప్రభుత్వం ప్రకటించగా బాధితులకు అందిన సహాయం కంటే పెద్దలకు ఇల్లు చెక్కుచెదరని వారికి పలుకుబడి కలిగిన రాజకీయ నాయకులకు మాత్రమే సహాయాన్ని ప్రభుత్వాలు అధికారులు ఎంపిక చేయటాన్ని నిరసిస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక తాసిల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా నాయకులు శీలం నరసింహారావు మాట్లాడుతూ మధిర మండల వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో బాధితులు ప్రభుత్వం అందించే సహాయం అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. బాధితులకు సహాయం అందించకపోగా పరిశీలనకు వెళ్లిన అధికారులు ఉద్దేశపూర్వకంగా కొందరి నాయకులకు లబ్ధి చేకూర్చారు తప్ప పేదలకు న్యాయం జరగలేదని అన్నారు. గ్రామాలలో మరియు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి తప్పుడు లబ్ధిదారులను ఎంపిక చేసిన అధికారులను విచారణ జరిపించి విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. మధిర మండలంలోని తొండల గోపారం మడుపల్లి మధిర మున్సిపాలిటీ మర్లపాడు ఆత్కూరు ఇంకా పలు గ్రామాలలో అధికారుల నిర్లక్ష్యానికి అధికారుల నిర్ణయాలకి సాధారణ ప్రజలు బలవుతున్నారని అన్నారు. ఈ సమస్యపై ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని సంబంధిత విచారణ జరిపించి అధికారులపై చర్య తీసుకోపోతే బాధితులతో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మంద సైదులు హెచ్చరించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మండల అభివృద్ధి అధికారికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు మద్దాల ప్రభాకర్ తేలపోలు రాధాకృష్ణ పల్లె కంటి విల్సన్ శ్రీనివాసరావు కొండయ్య సుధాకర్ శివ మరియు ఇతరులు పాల్గొన్నారు.

## తిరుపతి లడ్డు వివాదంపై నిరసన - అధ్యక్షుడు గుర్రం పవన్ కుమార్ గౌడ్



సికింద్రాబాద్ జిల్లా (నేటి శుభోదయ): లడ్డు తయారీలో జంతువుల కొవ్వులను వాడారు అనే వివాదంపై ఈరోజు లష్కర్ జిల్లా సాధన సమితి గుర్రం పవన్ కుమార్ ఆధ్వర్యంలో నామాల గుండు వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నామాలు గుండు వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ నోముల ప్రకాష్ గౌడ్, పార్టీలకతీతంగా బిజెపి నాయకుడు రవి ప్రసాద్ గౌడ్. కాంగ్రెస్, టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు పవన్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ అత్యంత పరమ పవిత్రమైన తిరుపతి లడ్డు అనగానే ప్రతి ఒక్క హిందువు పవిత్రంగా కళ్ళకు అద్దుకొని తినే ఆ ప్రసాదంలో కూడా ఇలాంటి జంతు కొవ్వులను కలపడం నాణ్యతలేని కల్తీ నెయ్యిని వాడడం చాలా దారుణం అని, దీనికి సంబంధించిన అధికారులను పాలకమండలిని విధుల నుంచి తొలగించి, కఠినంగా శిక్షించాలని లేనిపక్షంలో తీవ్రమైన పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకుడు రవి ప్రసాద్ గౌడ్, మేకల సారంగపాణి, రాచమల్ల కృష్ణమూర్తి, ఆకారం రమేష్, టిడిపి నాయకులు మహేందర్ యాదవ్, కె కొమరయ్య, రమేష్, ప్రవీణ్, కుంచాల ఏడుకొండలు, కరాటే రాజు బాలరాజు యాదవ్, లష్కర్ జిల్లా కన్వీనర్ కొండల్ వెంకటేశ్వరరావు, ప్రభు గుప్త సునీల్, కృష్ణ ముదిరాజ్, శైలేందర్, మిట్టపల్లి బాబురావు, అశోక్, అశోక్ చారి, టిఆర్ఎస్ శేఖర్, మహాత్మా లలిత సహస్రనామ పారాయణ మండలి సత్యవతి, విశాలాక్షి, జబర్దస్త్ ఆర్టిస్టు శ్రీహరి, లయన్స్ క్లబ్ రామారావు, పర్రె గోపాల్,వివేక్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం మద్దతు ప్రకటించారు. అదేవిధంగా పంచ ఆశయ పరిషత్ బ్రాహ్మణ సంఘం ప్రధాన కోశాధికారి జగన్ బృందం మద్దతు ప్రకటించారు

## వరద బాధితులకు ఉచిత హెల్త్ క్యాంప్ మరియు కంటి వైద్య శిబిరం ప్రారంభం




ఖమ్మం(నేటి శుభోదయ): ప్రతినిధి స్థానిక ఖమ్మం నగరంలో కవిరాజ్ నగర్ 11వ డివిజన్లో శ్రీ సాయిబాబా గుడి ప్రక్కన మండపంలో హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పిటల్ వారిచే ఉచిత హెల్త్ క్యాంపు మరియు ఖమ్మం శరత్ మ్యాక్స్ విజన్ వారిచే ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఇందుకు ఈమధ్య వరదల కారణంగా అనారోగ్య సమస్యలతో దృష్టిలో ఉంచుకొని



కవిరాజు నగర్ లోని వాస్తవ్యులు బి లక్ష్మీకాంత్ మరియు సిద్దు ఆధ్వర్యంలో ఈ ఉచిత వైద్య క్యాంపు ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు తెలియజేసినారు అదేవిధంగా ఈ క్యాంపు కి సుమారు 200 మందిని వైద్య పరీక్షలు నిర్వహించినారు. అని అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో వరదలకు గురి అయిన ఈ ప్రాంత ప్రజలు అనారోగ్య సమస్యలతో బాధపడకుండా ఉండటానికి ఉచితంగా ఈ వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా వారు చెప్పారు అదేవిధంగా భవిష్యత్తులో డివిజన్ ప్రజలకు ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా మా హాస్పటల్ వారు ప్రజలకు ఉచితంగా అందిస్తారని ఈ సందర్భంగా వారు తెలియజేసినారు. ఈ కార్యక్రమానికి సహకరించిన గుడి చైర్మన్ కీసర పద్మా రెడ్డి,లి స్థానిక కాంగ్రెస్ నాయకులు సయ్యద్ ఫరీక్ ఖాద్రి, డి చైతన్య తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు యశోద హాస్పిటల్ వైద్యులు డాక్టర్ నిఖిల్, డాక్టర్ వర్షిత మరియు వైద్య సిబ్బంది. శరత్ మ్యాక్స్ విజన్ నుండి డాక్టర్ సింధు, విక్రం సింగ్, శ్రీకాంత్, బి లక్ష్మీకాంత్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# లాభాపేక్ష లేకుండా జనరిక్ మందులు ...

### ఖమ్మం మెడికల్ హబ్ లో బివికె - వివిసి మరో ముందడుగు...

### ట్రస్ట్ ల ఆధ్వర్యంలో త్వరలో ప్రజలకు మరింత చేరువగా మెడికల్ సేవలు...



ఖమ్మం(నేటి శుభోదయ): నగరంలో సామాన్య ప్రజలకు అందుబాటులో వుండే విధంగా ఎటువంటి లాభాపేక్ష లేకుండా, నాణ్యత కలిగిన జనరిక్ మెడిసిన్స్ ను అందుబాటులో ,మెడికల్ షాపు ప్రారంభం చేస్తున్నట్లు వివిసి , బివికెట్రస్ట్ ల ఛైర్మన్ లు వంకాయలపాటి రాజేంద్రప్రసాద్, నున్నా నాగేశ్వరరావు స్పష్టం చేశారు. వివిసి (వంకాయలపాటి వీరయ్య చౌదరి) మరియు బివికె (బోడేపూడి వెంకటేశ్వరరావు కేంద్రం) సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం ఖమ్మం వైరా రోడ్ డాక్టర్ సత్యనారాయణ హాస్పిటల్ కాంప్లెక్స్ లో నూతన జనరిక్ మందుల షాపు ను వంకాయలపాటి ద్రౌపది, రాజేంద్రప్రసాద్, నున్నా నాగేశ్వరరావు లు ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం నగరంలో జనరిక్ మందుల షాపు ఏర్పాటు చేసి



ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షణ కోసం, శరీరంపై ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా , లాభాపేక్షణ లేకుండా తక్కువ ధరలకు, నాణ్యత కలిగిన మందులు ప్రజలకు అందుబాటులో వుండే విధంగా జనరిక్ మందుల షాపు ప్రారంభం చేస్తున్నట్లు పేర్కొన్నారు గత కొన్ని సంవత్సరాలుగా ఇరువురు ట్రస్ట్ ల ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేశామని, కరోనా సమయంలో పలువురు చనిపోయినప్పుడు వారి కుటుంబ సభ్యులు కూడా అంత్యక్రియలకు వెనకాడితే తమ ట్రస్ట్ ల ఆధ్వర్యంలో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా దహన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. వరద బాధితులకు సహాయం చేయడంలో, ఆపద సమయంలో ప్రజలకు నిజాయితీగా, చిత్తశుద్ధితో సేవా కార్యక్రమాలు పలు నిర్వహించామని పేర్కొన్నారు. పలు సందర్భాల్లో తాగునీరు సమస్య వచ్చినప్పుడు పెద్ద ఎత్తున వాటర్ ట్యాంక్ లు ఏర్పాటు చేశామని తెలిపారు. పేద ప్రజలు , మిడిల్ క్లాస్ ఏరియాలో అనేక మెడికల్ క్యాంపులు పెట్టి లక్షలు విలువైన మందులు ఉచితంగా పంపిణీ చేశామని తెలిపారు. బివికె, వివిసి ఆధ్వర్యంలో త్వరలో ఖమ్మం నగరంలో పేద, మధ్యతరగతి ప్రజలకు పూర్తి స్థాయిలో మరింతగా నిరంతరం వైద్య సేవలు కొనసాగించడం కోసం ఒక కార్యక్రమం తీసుకోబోతున్నట్లు తెలిపారు . రాబోయే కాలంలో రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు వైద్యం సేవలు అందిస్తామని వారు హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, కళ్యాణం వెంకటేశ్వరరావు , వై విక్రమ్, కాంగ్రెస్ నాయకులు మిక్కిలినేని నరేందర్, బాబ్జి,సిపిఎం పార్టీ నాయకులు నాయకులు వై శ్రీనివాసురావు, బోడపట్ల సుదర్శన్, సుబ్బారావు, మాదినేని రమేష్, జబ్బర్, పి ఝాన్సీ, వాసిరెడ్డి వీరభద్రం, శివనారాయణ, బండారు యాకయ్య, మీరా సాహిబ్, ప్రకాష్, రమేష్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు

## ఉద్యోగ విరమణ పొందనున్న అధికారికి ఆత్మీయ సన్మానం



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి(**నేటి శుభోదయ**): ఆర్ జి త్రీ జి.ఎం. కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో భాగంగా ఈ నెలాఖరున ఉద్యోగ విరమణ పొందనున్న రామగుండం రీజియన్ నాణ్యత విభాగం జనరల్ మేనేజర్ కె.వేంకటేశ్వర రావు(కె.వి.రావు) ను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు తో పాటు ఏరియాలోని వివిధ గనులు, విభాగాధిపతులతో కలిసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కె.వేంకటేశ్వర రావు సింగరేణి సంస్థలో సుమారు 40 సంవత్సరాల పాటు వివిధ హోదాలలో, వివిధ గనులు, విభాగాలలో విధేయతతో, అంకిత భావంతో అందించిన సేవలు అందరికీ ఆదర్శమన్నారు. ఎన్నో సంస్కరణలు చేపట్టి ఉన్నతాధికారుల మన్ననలు పొందారన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి ఓసిపి-1ఎన్.రాధాక్రిష్ణ,ఫైనాన్స్ఎజిఎం పి.శ్రీనివాసులు,ఎస్వోటుజీఎంలు జి.రఘుపతి, బి.సత్య నారాయణ, ఏరియా ఇంజినీర్లు వై.వి.శేఖరబాబు, కె.యాదయ్య, ఓసిపి-2 ప్రాజెక్ట్ అధికారి సిహెచ్.వెంకట రమణ, ఏరియా సేఫ్టీ అధికారి జె.రాజశేఖర్ తోపాటు ఇతర విభాగాల అధిపతులు, అధికారులు పాల్గొన్నారు.

## బడుగు బాలహిన వర్గాల కోసం పోరాడిన నాయకులు బోగె రాజారాం...

### ఎంపీ గడ్డం వంశీకృష్ణ....




పెద్దపల్లి, మంథని, (**నేటి శుభోదయ**): పెద్దపల్లి జిల్లా మంథని లో దళిత ఉద్యమకారుడు బోగే రాజారాం 3 వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ భవన్ ఆవరణలో ఏర్పాటు చేసిన సంస్కరణ సభలో



పాల్గొని భోగె రాజారాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ. అనంతరం ఆయన మాట్లాడుతూ దళిత వర్గాల కోసం ఎన్ని ఇబ్బందులనైన ఎదుర్కొని వారి అండగా నిలిచిన నాయకుడు భోగే రాజారాం అని కొనియాడారు .ఈ ప్రాంతం నుండి బి ఎస్ పి పార్టీ నుండి ఎమ్మెల్యేగా పోటీ చేశారని రాజారాం ఈ ప్రాంతంలోని దళితులకు ఆయన సేవలు అందించారని దళితుల హక్కుల కోసం ఆయన పోరాడాలని భోగి రాజారాం ఆశయ సాధనకు కొనసాగిద్దామని ఆయన పేర్కొన్నారు. దళితులకు ఏలాంటి ఇబ్బందులు ఉన్న వారి కోసం అండగా ఉంటానని బోగే రాజారాం కుటుంబానికి అండగా ఉంటానని పెద్ద పల్లి ఎంపీ గడ్డం వంశి అన్నారు,ఈ కార్యక్రమానికి జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు నక్క రవి అధ్యక్షత వహించగా దళిత సంఘాల నాయకులు నూకల బానయ్య తగరం సీనియర్ న్యాయవాది రఘైతంరెడ్డి. శంకర్ లాల్ బూడిద రాజయ్య రామగిరి కుమార్ ఎడ్ల కిష్టయ్య అప్పల పోచయ్య . జంజర్ల శ్రీనివాస్ జానీ. నర్సాపూర్ రవీందర్ . మామిడిపల్లి బాపయ్య . బొంకూరి మధు .ఎరుకల సుమన్.న్యాయవాది ఆర్ల నాగరాజు. బండి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి గుర్చి ఆరోగ్యశాఖ మంత్రి కి వినతి

### వెల్జాల్ గ్రామానికి ప్రభుత్వ ఆసుపత్రి మంజూరు చేయాలని విన్నతి అందజేసిన వెల్జాల్ కాంగ్రెస్ నాయకులు..



రంగారెడ్డి (**నేటి శుభోదయ**): జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో ప్రభుత్వ ఆసుపత్రి లేక వెల్జాల్ మరియు పరిసర గ్రామాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు అని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ కి స్థానిక శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదేశాల మేరకు వెల్జాల్ గ్రామ కాంగ్రెస్ నాయకులు వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఇప్పుడు ప్రజల వద్దకే పాలన అనే మన ప్రభుత్వంలో అయిన వెల్జాల్ గ్రామం మూడు మండలాల ప్రజలకు తక్కువ దూరంలోనే ఉంటుంది కావున ప్రభుత్వ ఆసుపత్రి మంజూరు చేసి వెల్జాల్ గ్రామ మరియు పరిసర ప్రజల చిరకాల కోరిక తీర్చాలని మంత్రిగారిని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జి శ్రీనివాస్ మూర్తి, మాజీ ఉప సర్పంచ్లు, బి నర్సింలు, ఎంఏ అజీజ్, మండల్ కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి అరిఫ్, సీనియర్ నాయకులు సి .వెంకటరెడ్డి,పి.అశోక్ బాబు, మాజీ సింగల్ విండో డైరెక్టర్, తిరుమణి కృష్ణయ్య గౌడ్, యువ నాయకులు లకు మల్ల మల్లేష్, చింతకాయల లక్ష్మణ్, పుల్జాల విష్ణు తదితరులు పాల్గొన్నారు.


## సిరి సీడ్స్ ఆర్థిక సహాయం

### రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల కు 5 లక్షల చెక్కు అందజేత



ఖమ్మం(**నేటి శుభోదయ**): రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , సిరి సీడ్స్ ప్రైవేటు లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిన మురళీకృష్ణ, వివేకానంద్ అరిమిల్లి, రాకేష్ రెడ్డి లు ఐదు లక్షల రూపాయల చెక్కును అందించారు. హైదరాబాదులోని సచివాలయంలో బుధవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు చెక్కును అందించారు ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ వరద ముంపు బాధ్యత ప్రాంతాల వారికి సిరి సీడ్స్ తమ వంతు సహాయం అందజేయడం అభినందనీయం అన్నారు.

## వీరబాబు కుటుంబానికి ఆర్థిక చేయూత



### జే.కె.సి.టి.ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్

వి.ఆర్.పురం,ప్రతినిధి(**నేటి శుభోదయ**): స్థానిక వడ్డిగూడెం, నివాసి ముళ్ల వీరబాబు,బ్రతుకు దెరువు కోసం హైద్రాబాద్,వెళ్లి ప్రమాధవశాత్తు ఇనుప ఊసులు తలపై పడి మృతి చెందాడు. విషయం ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్,కు వివరించారు.వెంటనే తన అనుచరులతో మాట్లాడి 5000/-రూపాయలు ఆర్థిక సహాయం అనుచరులచే ఆ కుటుంబానికి అందించారు.ఈ కార్యక్రమంలో సయ్యద్ సర్పరాజ్ ఆలీ,ముత్యాల మల్లికార్జున రావు,కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తదితరులు హాజరయ్యారు.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు దక్కాలన్నదే ఏకైక లక్ష్యం

- జర్నలిస్ట్ యూనియన్ నేతల ఏకగ్రీవ తీర్మానం
- హౌసింగ్ కమిటీ నూతన అధ్యక్షునిగా కనకం సైదులు ఎన్నిక
- హౌసింగ్ సొసైటీ లో కీలక పరిణామాలు
- జర్నలిస్టుల్లో నూతన ఉత్సాహం



ఖమ్మం(**నేటి శుభోదయ**): ఖమ్మం హౌసింగ్ సొసైటీ లో కీలక పరిణామాలు చోటు చేసుకున్నది. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు దక్కాలన్న ఏకైక లక్ష్యంతో మూడు జర్నలిస్టుల యూనియన్ల పెద్దలు ఏకతాటిపై



వచ్చి ఏకవాక్య తీర్మానాన్ని ప్రవేశపెట్టి హౌసింగ్ కమిటీ ప్రక్షాళన తధానంతరం నూతన కార్యవర్గ ఎంపికకు శ్రీకారం చుట్టాలని సూచించారు. హౌసింగ్ కమిటీ అత్యవసర సమావేశంలో నూతన అధ్యక్షులుగా కనకం సైదులు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఖమ్మంలోని మంచి కంటి భవనంలో బుధవారం తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐజేయు) జిల్లా అధ్యక్షులు మనం వెంకటేశ్వర్లు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు పల్లా కొండలరావు నేతృత్వంలో అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. హౌసింగ్ కమిటీ పాలకవర్గ సభ్యులు, పలు జర్నలిస్టు యూనియన్ల నాయకులు జర్నలిస్టులు పెద్ద ఎత్తున సమావేశానికి తరలి వచ్చారు. ఈ సందర్భంగా టి యు డబ్ల్యూ జే (టి జె ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ ఏకవాక్య తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచన మేరకు ఖమ్మం హౌసింగ్ కమిటీ ప్రక్షాళన చేసి తధానంతరం నూతన కమిటీని ఎన్నుకోవాలన్నా తీర్మానాన్ని ప్రవేశపెట్టడంతో ఐజేయు జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు పల్లా కొండలరావు లు దానిని బలపరుస్తూ తీర్మానాన్ని ఆమోదించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 320 మంది జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు దక్కాలన్నదే తమ ఏకైక లక్ష్యమని ఇందులో ఎటువంటి భేదాభిప్రాయాలు లేవని స్పష్టం చేశారు. జర్నలిస్టుల చిరకాల స్వప్నం ఇళ్ల స్థలాల ప్రక్రియ ను త్వరితగతిన పూర్తి చేసి సకాలంలో ఇళ్ల స్థలాలు వచ్చే విధంగా హౌసింగ్ కమిటీ ఆ దిశగా అడుగులు వెయ్యాలని సూచించారు. పదవులు ముఖ్యం కాదని, ఇళ్ల స్థలాలు సాధించడమే ప్రధమ కర్తవ్యమని అందుకు ప్రతి జర్నలిస్టు తమ వంతు సహాయ సహకారాలు అందించి సంయమానంతో ఉండాలని కోరారు.



### హౌసింగ్ కమిటీ అధ్యక్షునిగా కనకం సైదులు:-

హౌసింగ్ కమిటీ పాలకవర్గ సమావేశం అత్యవసరంగా బుధవారం సమావేశమయ్యారు. హౌసింగ్ కమిటీ ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో డైరెక్టర్లు పాల్గొని ఏకగ్రీవంగా హౌసింగ్ కమిటీ అధ్యక్షున్ని ఎన్నుకున్నారు. టెన్ టీవీ ఖమ్మం ఉమ్మడి జిల్లా ప్రతినిధి కనకం సైదులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కనకం సైదులు అధ్యక్షతన తధానంతరం జరిగే సమావేశంలో ప్రధాన కార్యదర్శి, కోశాధికారి తోపాటు నూతనంగా కమిటీ కి మరి కొంతమంది సభ్యులను ఎన్నుకోనున్నారు. మొత్తం మీద జర్నలిస్ట్ యూనియన్ పెద్దలు, హౌసింగ్ కమిటీ ఇరువురు కూడా ఏకతాటిపై వచ్చి ఇళ్లస్థలాల ప్రక్రియకు శ్రీకారం చుట్టడం జర్నలిస్ట్ వర్గాల్లో నూతన ఉత్సాహాన్ని తెప్పించాయి. రెండు రోజుల్లో పూర్తిస్థాయి నూతన కమిటీ ఎన్నిక అనంతరం మంత్రులను కలిసి వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలపన్నున్నారు. ఈ కార్యక్రమంలో మూడు యూనియన్ల ప్రధాన కార్యదర్శులు చిర్రా రవి, ఏనుగు వెంకటేశ్వర్లు, కె.శ్రీనివాస్ రెడ్డి, హౌసింగ్ కమిటీ నూతన అధ్యక్షులు కనకం సైదులు, ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, కోశాధికారి సాంబశివరావు, డైరెక్టర్లు ఖదీర్ ,వాసు, మైస పాపారావు, అప్పారావు, మాటేటి వేణు, సివిఆర్ శ్రీను, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, పలువురు జర్నలిస్టు నేతలు ప్రశాంత్ రెడ్డి, సాగర్, చక్రవర్తి, మహేందర్, శ్రీధర్, మోహినిద్దీన్, నాగరాజు, కొరకొప్పుల రాంబాబు ,ముత్యాల కోటేశ్వరరావు, బిక్కి గోపి, మహిళా ప్రతినిధి ఈశ్వరి, చెరుకుపల్లి శ్రీనివాస్, కె.వి, పురుషోత్తం, మేడి రమేష్, జానీ పాషా, అమరవరపు కోటేశ్వరరావు, కిరణ్, సత్యనారాయణ, వెంకటకృష్ణ, రాము, వెంకట్, పులి శ్రీను, ఈసంపల్లి వెంకటేశ్వర్లు, మురళి, నల్లమోతు శ్రీను, ఉత్కంఠం శ్రీను, గుండ్ల రాంబాబు, మోహన్, సునీల్, తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సేవలను ప్రజలు మరింత విస్తృతంగా వినియోగించుకోవాలి.....

### పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గత 3 నెలలుగా గణనీయంగా మెరుగైన ప్రభుత్వ ఆసుపత్రుల పని తీరు జిల్లా ఆసుపత్రిని 150 పడకలకు విస్తరించేందుకు కృషి చేస్తున్నాం జిల్లా ఆసుపత్రిలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్, ఎంఎల్ఏ



పెద్దపల్లి జిల్లా ప్రతినిది(**నేటి శుభోదయ**): రోగుల కోసం ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా కల్పించిన వసతులు , వైద్య సేవలను ప్రజలు మరింత విస్తృతంగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ,ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తొ కలిసి పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి, మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రంలో ఏర్పాటు చేసిన కంటి శస్త్ర చికిత్స విభాగం, చిన్న పిల్లల వైద్య విభాగం, డి.ఈ.ఐ.సి., ఏసీ పేయింగ్ రూం లు,ఔట్ పోస్ట్, డెంటల్ విభాగంలో పరికరాలు, ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఆస్పత్రిలో నేడు ప్రారంభించుకున్న నూతన పరికరాలు, విభాగాల ద్వారా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. ఆర్థోపెడిక్, కంటి శస్త్ర చికిత్స, డెంటల్ విభాగం, చిన్న పిల్లల వైద్య సదుపాయాలు అందుబాటులోకి తెచ్చామని వీటిని ప్రజలు సంపూర్ణంగా వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ, జిల్లా ఆసుపత్రిలో పోలీసు ఔట్ పోస్టు, కంటి శస్త్ర చికిత్స విభాగం, చిన్న పిల్లల వైద్య సదుపాయాలు, డెంటల్ పరికరాలు మొదలగు సేవలు కొత్తగా ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు.గత 3 నెలలుగా జిల్లా ఆసుపత్రి, ఎంసిహెచ్ పనితీరు గణనీయంగా మెరుగైందని, ప్రసవాల సంఖ్య, ఆర్థోపెడిక్ శక్తుల చికిత్సలు, ఓపి సేవలు, డయాగ్నిస్టిక్ హబ్ ద్వారా పరీక్షల నిర్వహణ వంటివి పెరిగాయని, ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల విశ్వాసం బలపడుతుందని ఎమ్మెల్యే అన్నారు.ఎంసిహెచ్ లో గర్భిణుల కోసం టిఫా స్కానింగ్ సేవలు అందుబాటులో ఉన్నాయని, అదే విధంగా జిల్లా ఆస్పత్రిలో ఆర్థోపెడిక్ విభాగంలో సంక్లిష్టమైన క్షత్రియ చికిత్సలు చేయడానికి సీనియర్ ఆర్థోపెడిక్ వైద్యులు ఉన్నారని, దంతాలకు కావిటి ఫీలింగ్, రూట్ కెనాల్ సర్జరీ నిర్వహణ జరుగుతుందని, కంటి శస్త్ర చికిత్సల పరికరాలు అందుబాటులోకి వచ్చాయని వీటిని వినియో గించుకోవాలని ఎమ్మెల్యే కోరారు.ప్రజలకు మెరుగైన చికిత్సలు అందించే దిశగా వైద్యులను నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన సౌకర్యాలు కల్పించడంలో జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహించారని ఎమ్మెల్యే ప్రశంసించారు. పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిని 150 పడకల ఆసుపత్రికి పెంచేందుకు కృషి చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, ఆర్.ఎం.ఓ డాక్టర్



రవీందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు కు వినతి పత్రం

ఖమ్మం(**నేటి శుభోదయ**): క్షేత్ర స్థాయిలో వ్యవసాయ విస్తరణ అధికారులు అధిక పని ఒత్తిడితో లిసతమతవుతున్నారు అని ఎఇఓ ల సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టి ఎఇఓ ల సమస్యలను పరిశీలించి పరిష్కారం చూపవలసిందిగా కోరుతూ ఈరోజు ఖమ్మంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు లి వినతిపత్రం ఇవ్వడం జరిగినది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అనేక కార్యక్రమాలను ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి విజయవంతంగా నిర్వహించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్న వ్యవసాయ విస్తరణ అధికారుల సమస్యలను ఎదుర్కొంటూ ఎటువంటి సదుపాయాలు లేక తీవ్రమైన అసంతృప్తితో ఉన్నాము. గత 7 సంవత్సరాలుగా వ్యవసాయ విస్తరణ అధికారుల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తున్నప్పటికినీ మాకు ఏ ఒక్క సమస్య కూడా పరిష్కరించబడలేదు. ప్రస్తుతం రాష్ట్రంలో సరాసరిగా 5 నుండి 6 రెవెన్యూ గ్రామాలకు మరియు 7000 - 8000 ఎకరాల సాగు భూమికి ఒక ఎఇఓ మాత్రమే ఉన్నారు, కొన్ని పోడు భూములు ఉన్న క్లస్టర్ లలో 10000-15000 ఎకరాల సాగు భూమికి ఒక ఎఇఓ మాత్రమే ఉన్నారు. రైతు బంధు, రైతు భీమా, సీఎం కిసాన్, పంట నష్టం సర్వేలు, పంట కోత ప్రయోగాలు, వంటి 49 రకాల మాయొక్క రెగ్యులర్ విధులే కాకుండా తెలంగాణ ప్రభుత్వం





వివిధ ఇతర శాఖలలో చేపడుతున్న కార్య క్రమాలను పర్యవేక్షించడంలో సమయానుసారంగా ప్రత్యేక అధికారులుగా కూడా మాయొక్క సేవలను అందిస్తూ తలకు మించిన భారాన్ని మేము మోస్తున్నాము. ఇంత పని ఒత్తిడిని తట్టుకోలేక చాలా మంది ఎఇఓ లు మానసికంగా ఇబ్బందులకు గురై అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారు. కావున ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నతాధికారులు మా సమస్యలను పరిశీలించి ప్రతీ రెవెన్యూ గ్రామానికి ఒకరి చొప్పున గ్రామ వ్యవసాయ సహాయకులు , లను నియమించి క్షేత్రస్థాయిలో మేము మరింత సమర్థవంతంగా పనిచేసే వాతారణం కలిపించవలసిందిగా కోరుతున్నాము, వ్యవసాయ శాఖ చేపట్టబోతున్న డిజిటల్ పంట సర్వేలో క్షేత్ర స్థాయిలో ఫీల్డ్ టూ ఫీల్డ్ తిరుగుతూ పంట సర్వే చెయ్యడం ఎఇఓ లకు రిస్కుతో కూడుకుని ఉన్నది . ముఖ్యంగా మన శాఖలో మహిళా అధికారులు ఎఇఓలుగా చక్కటి విస్తరణ సేవలను అందిస్తున్నప్పటికినీ ఒంటరిగా ఫీల్డ్ టూ ఫీల్డ్ తిరుగుతూ డిజిటల్ క్రాప్ సర్వే చేయడం సవాలుతో కూడుకున్న విషయం, కావున క్షేత్ర స్థాయిలో వీఎఎ లను నియమించిన తరువాత మాత్రమే డిజిటల్ పంట సర్వే చేపట్టవలసిందిగా కోరుతున్నాము . మన పొరుగు రాష్ట్రము ఐన ఆంధ్ర ప్రదేశ్ లో వ్యవసాయ శాఖలో ప్రతీ 1,000 ఎకరాలకు ఒక వీఎఎ లను నియమించారు అనే విషయాన్ని ఈ సందర్భంగా తమరి దృష్టికి తీసుకువస్తున్నాము. గ్రామస్థాయిలో గ్రామ వ్యవసాయ సేవకులను నియమించడంతో పాటుగా క్షేత్ర స్థాయిలో వ్యవసాయ విస్తరణ అధికారుల ఇతర సమస్యలపై ఎఇఓ సంఘాలతో చర్చలు జరిపి మా సమస్యలను పరిష్కరించవలసిందిగా విన్నవించుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఈఓ ఫోరం సభ్యులు నాగుల్ మీరా,శ్రీకాంత్,కుమార్ రాజా,మహేష్,దివ్య,ఇందు భవాని,రాము, వెంకటేశ్వర్లు, ఆదర్శ్, రఘు, మౌనిక, ఆయేషా, ఏఈఓలు అందరూ పాల్గొన్నారు

## విలీన మండలాలు నా పుట్టిన ఇల్లు

### నాపుట్టింటికి కష్టం రాకుండా చూసుకుంటాను రంపచోడవరం శాసన సభ్యులు మిరియాల శిరీషాదేవి..







వి.ఆర్.పురం ప్రతినిధి చింతూరు డివిజన్(**నేటి శుభోదయ**)సెప్టెంబర్ 25,:-విలీన మండలాలు నా పుట్టిల్లుతొ సమానం,నాపుట్టింటికి కష్టం రాకుండా చూసుకుంటానని రంపచోడవరం,నియోజకవర్గ శాసనసభ్యులు మిరియాల శిరీషా దేవి,స్పష్టంచేశారు.గత రెండురోజులుగా,వి.ఆర్.పురం,ఎట పాక, కూనవరం,చింతూరు, మండలాల్లో,ఇదిమంచి ప్రభుత్వం, ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా శాసనసభ్యులు ఎమ్మెల్యే శిరీషాదేవి,మాట్లాడుతూ పర్యటనలో భాగంగా కూనవరం, మండలంలోని అభిచర్ల,పెద్ద ఆర్కూరు,చింతూరు మండలంలో చట్టి గ్రామాల్లో ప్రజా వేదిక కార్యక్రమాల్లో పాల్గొని,గ్రామాల్లో పలుగ్రామ వీధుల్లో ఇంటింటికి తిరిగి, ఇదిమంచిప్రభుత్వం స్టిక్కర్లను అంటించి వంద రోజుల్లో కూటమి ప్రభుత్వం చేసిన మంచి పనులను ప్రజలకు వివరించడం జరిగిందని వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపించడానికి శక్తి వంచన లేకుండా పనిచేస్తున్నారనిఅన్నారు. రంపచోడవరం నియోజకవర్గ అభివృద్ధికి



పాటుపడతానని అన్నారు.హామీఇచ్చారు.అభివృద్ధి అంటే ఏంటో చేసిచూపిస్తానని,ఈ సందర్భంగా గుర్తుచేశారు. పంచాయతీల నుంచి ప్రజలు ఇచ్చినటువంటి ధస్తులను ఎమ్మెల్యే శిరీష దేవి,స్వీకరించారు. పరిష్కారానికి సంబంధించిన అధికారులతో మాట్లాడికృషి చేస్తానని హామీఇచ్చారు.నియోజకవర్గ పరిశీలకులు, చెల్లుబోయిన శ్రీనివాసరావు, మాట్లాడుతూ.. ప్రజలు,కూటమి ప్రభుత్వ నాయకు లందరూ సఖ్యతతో ఉంటూ అధికారులతో సమన్వయం చేసుకుంటూ!మీ,మీ ప్రాంత అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. ఈకార్యక్రమంలో రంపచోడవరం నియోజకవర్గ పరిశీలకులు చెల్లుబోయిన శ్రీనివాస్ రావు, పంచాయతీ ప్రజలు, ప్రజా ప్రతినిధులు, ఎన్డీఏ కూటమి పార్టీ మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, వార్డ్,గ్రామ, మండల జిల్లా,రాష్ట్ర స్థాయినాయకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## విశాఖపట్నం కూడలి నందు దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ ఆధ్వర్యంలో



విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి పూజా కార్యక్రమం నిర్వహించి మహా హెూమం యజ్ఞం నిర్వహించారు, ఈ కార్యక్రమం అనంతరం ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతుగా ఎమ్మెల్యే సంఘీభావం తెలుపుతూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి జనసేన నాయకులు , భక్తులు , మద్దతుదారులు పాల్గొన్నారు , ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పారిశ్రామిక ప్రాంతం పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త , రాష్ట్ర కార్యదర్శి దుర్గా ప్రశాంతి మరియు జనసేన పార్టీ 61వ వార్డు అధ్యక్షులు దుంగ దేవన్ రాజు పూజా కార్యక్రమాలు నిర్వహించి ఎమ్మెల్యే వంశీకృష్ణ కి సంఘీభావం తెలియజేశారు.

## ఏపీలో వరి ధాన్యం కనీస మద్దతు ధర రూ.2,300



విశాఖపట్నం జిల్లా**(నేటి శుభోదయ):** ఏపీలో ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్ల పై రాష్ట్ర ప్రభుత్వం గైడ్ లైన్స్ రిలీజ్ చేసింది. కామన్ వెరైటీ ధాన్యానికి రూ.2,300, గ్రేడ్ ఏ రకానికి రూ.2,320 కనీస మద్దతు ధర చెల్లించాలని పేర్కొంది. రైతు సేవా, ధాన్యం సేకరణ కేంద్రాలు, ఈకేవైసీ వంటి వాటి ద్వారా కొనుగోళ్లు చేయాలని ఆదేశించింది. ఈ సీజన్లో 37 లక్షల టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొంది.

## జాతీయ రహదారి పై రోడ్డు ప్రమాదం

### ఇద్దరు యువకులు మృతి. ఒకరికి గాయాలు





విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** విశాఖపట్నం మంగళవారం ఉదయం 6.15 గంటలకు కంచరపాలెం ఇందిరా నగర్ ఎదురుగా జాతీయ రహ దారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతిచెందగా,ఒక యువకుడు తీవ్ర గాయాలు పాలయ్యాడు. ఊర్వశి జంక్షన్ వైపు నుండి తాటి చెట్ల పాలెం వైపు ఏపీ 40 డి .కే .9061 నెంబర్ గల రేష్ బండిపై ముగ్గురు యువకులు అతివేగంతో వెళు తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు అనుకుంటున్నారు అయితే మృతి చెందిన యువకుల్లో ఒక యువకుడి గుండె భాగం బయటికి వచ్చేసింది మరో యువకుడు తలపగిలి మృతి చెందాడు. ఒకే బండి పై అతివేగంతో వెళ్తున్న ముగ్గురు వ్యక్తులు ఒక యువకుడు తీవ్ర గాయాల పాలై రోడ్డుపై పడి ఉండడంతో వెంటనే స్థానికులు అంబులెన్స్ ఫోన్ చేయడంతో క్షణాల్లో అంబులెన్సర్ చేరుకుని ఆ యువకుడికి ప్రథమ చికిత్స చేపట్టింది



ఇదిలా ఉండగా రేస్ బయట వస్తున్న యువకుల వాహనాన్ని ఏదైనా వాహనం ఢీ కొట్టిందా? లేదా యోగలే అతి వేగంతో వచ్చి డివైడర్ను ఢీకొంటున్నారా? అన్నది ప్రశ్న అర్థం గా మిగిలింది. అంతేకాకుండా యువకులు మృతి చెంది ఉన్న స్థలానికి వీరు వాహనం దూరంలో డివైడర్ను ఢీకొని పడి ఉంది వాహనానికి ఎటువంటి ప్రమాదం జరగలేదు ఆ వాహనంపై వస్తున్న ఇద్దరు యువకులు చెందగా ఒక యువకుడు తీవ్ర గాయాలు పాలయ్యాడు ఈ రోడ్డు ప్రమాదం ఓ పెద్ద సత్యం మారింది పోలీసులు రంగ ప్రవేశం చేస్తే మిగతా వివరాలు తెలియాల్సి ఉంది ఈ ముగ్గురి యువకులు కంచరపాలెం సమీపానగలకప్పరాడకు చెందిన వారిని తెలిసింది.

## వరద బాధితులకు రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడుకు ఆర్థిక సహాయం అందజేత



విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** విజయవాడ వరద బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధికి ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కు అందజేశారు. మంగళవారం నిమ్మాడ లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో టెక్కలి నియోజకవర్గానికి చెందిన పట్టుపురం గ్రామానికి చెందిన కొత్తకోట కృష్ణారావు, కొత్తకోట వెంకటరమణ, తదితరులు ఆర్థిక సహాయ రూ.25 వేలు చెక్కును అందజేసారు.

## వైసీపీ నాయకుల తప్పులు మీకు కనిపించడం లేదా?

### ఏపీ మహిళా కమిషన్ చైర్మన్ గజ్జెల లక్ష్మికి ప్రభుత్వం ఉద్వాసన




విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** ఏపీ మహిళా కమిషన్ చైర్మన్ గజ్జెల లక్ష్మికి ప్రభుత్వం ఉద్వాసన పలికింది. ఆమె పదవి కాలం ఆగస్టులోనే ముగియడంతో వెంటనే తొలగించాలని ఏపీ సర్కార్ ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు మంగళవారం నాడు సంబంధిత శాఖకు ఆదేశాలు ఇస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. చైర్మన్ పదవికి రాజీనామా చేస్తున్నట్టు మంగళవారం ఉదయం గజ్జెల లక్ష్మి ప్రకటించారు. ఆమెకు నిన్ననే ప్రభుత్వం నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. చైర్మన్‌కు ఉద్వాసన పలకడంతో సభ్యుల పదవి కాలం పూర్తి అయినట్టే అని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. గతంలో ఇలా.. కాగా.. ముంబై నటి కాదాంబరి జెత్వాని కేసుతో తనకు ఎలాంటి సంబంధం లేదంటూ గతంలో గజ్జెల లక్ష్మీ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపిన విషయం తెలిసిందే. దీనిపై టీడీపీ నేతలు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఇతర రాష్ట్రాల మహిళల విషయంలో తాము జోక్యం చేసుకోలేమని, ఆమె ముంబయికి చెందిన మహిళ కాబట్టి మహరాష్ట్ర మహిళా కమిషన్‌ను ఆశ్రయించాలంటూ వెంకటలక్ష్మి ఇచ్చిన ఉచిత సలహాపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇతర రాష్ట్రాల మహిళల విషయంలో తాము సుమోటోగా కేసు తీసుకోలేమంటూ ఏపీ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ చెప్పిన మాటలతో దుమారం చెలరేగింది. ఉన్నత చదువులు చదివిన కాదంబరి ముందుగా ఏపీ మహిళా కమిషన్‌ను ఎందుకు ఆశ్రయించలేదని బాధితురాలిపైనే ఏపీ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ గజ్జల వెంకటలక్ష్మి ప్రశ్నలు సంధించడంపై సోషల్ మీడియా వేదికగా తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. "మహిళకు అన్యాయం జరిగితే మాకు సంబంధం లేదని అంటావా. ఏపీ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ పదవికి నువ్వు మాయని మచ్చ. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఏపీ ఎన్నికలకు ముందు నీకు పదవి వరించింది. వైసీపీ నాయకుల తప్పులు మీకు కనిపించడం లేదా?. ఇతర రాష్ట్ర మహిళలకు మన రాష్ట్రంలో అన్యాయం జరిగితే మహిళా కమిషన్‌కు సంబంధం లేదని అంటారా?. నీ పదవీ కాలం ఇంకో సంవత్సరం ఉంది. ఈ యేడాది పాటు వైసీపీ నాయకులు మహిళలను వేధిస్తే ఇలానే ఏదో ఒక వంక పెట్టుకుని వారిని రక్షిస్తావు. ఇలాంటి క్రిమినల్స్‌ను వెనకేసుకు రావడం వైసీపీలో సంప్రదాయంగా మారింది. మేము ట్యాక్సులు కట్టిన డబ్బుతో నీకు ప్రభుత్వం లక్షలు లక్షలు జీతం ఇవ్వడం లేదా?. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుని అసభ్య పదజాలంతో తిడుతూ సోషల్ మీడియాలో పోస్టులు చేస్తావు. మా నుంచి రియాక్షన్ వస్తే టీడీపీ సోషల్ మీడియాపై కేసులు పెడతావు. మళ్లీ మీ పార్టీ 2029లో గెలిస్తే ఇలాంటి నేరస్థులనే ఇంకా పెంచి పోషిస్తుంది" అంటూ ఘాటు విమర్శలు గుప్పించారు.

# అర్ధశతాబ్దపు అంధకారాన్ని తొలగిస్తూ...

### విద్యుత్ వెలుగులు నింపిన ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్

వి.ఆర్.పురం ప్రతినిధి చింతూరు డివిజన్(నేటి శుభోదయ) సెప్టెంబర్ 25:-అర్ధశతాబ్దపు అంధకారాన్ని తొలగిస్తూ, శబరినది





వారధి పై ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్,లక్షయాభైవేల రూపాయల వ్యయంతో,తన సొంత ఖర్చులతో,శబరినది బ్రిడ్జిపై, విద్యుత్ కాంతులను లాంఛనంగా ప్రారంభించారు.వారధి నిర్మించి నేటికి 51 సంవత్సరాలు అవుతున్నా,విద్యుత్ లైట్లు లేక అంధకారం లోనేఉంది.తరచూ ప్రమాదాలు జరుగుతూ ఎంతోమంది గాయాలపాలైన సందర్భాలు ఉన్నాయి. ఏప్రభుత్వము.. ఏ!నాయకులు.. పట్టించుకోలేదు.మండలప్రజలు అనేకమార్లు శబరి వారధిపై విద్యుత్ లైట్లు వేయమని విన్నవించినా,కానీఎవరు ముందుకు రాలేదు.భారీవర్షాలు తుఫానులకు తల్లడిల్లిన ప్రజానీకం శబరి వంతెనపై లైట్లు నిర్మించాలని ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్,ని కోరగా,తక్షణమేసామాగ్రిని తెప్పించి హుటాహుటిన విద్యుత్ లైట్లనుఏర్పాటుచేసి అంధకారానికి వెలుగులతో నింపారు.తన జే.కే. సి.టీ.ట్రస్ట్ ద్వారా ఎంతోమంది చీకటి బ్రతుకుల్లో వెలుగులు నింపిన ఆత్మబంధువుడని,జమాల్ ఖాన్,సేవలను ఈసందర్భంగా ప్రతి ఒక్కరు కొనియాడారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కార్యదర్శి మహమ్మద్ ఇమ్రాన్ ఖాన్,టి.డి.పి,పార్టీ నాయకులు మాజీ జెడ్పి.టి.సి,ముత్యాల



రామారావు,శ్రీరామ్,సురేష్‌చౌదరి,పొదిలిరామారావు,సీలం తమ్మయ్య, జనసేననాయకులుమడివి రాజు,పయ్యావుల నాగేశ్వరరావు,ఓబులనేని నరసింహారావు,బేడి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# జగన్ ఆంధ్రప్రదేశ్లో ఉండే అర్హత లేదు,,,

- జగన్ నీచ రాజకీయాలకు దిగజారాడు,?
- జగన్ తల్లకిందులు తప్పక చేసిన మళ్లీ అధికారంలో రాలేడు ?
- హిందువుల దేవాలయాలను కూల్చివేసిన జగన్కు ప్రజలు బుద్ధి చెప్పారు,,,
- టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్..



విజయవాడ**(నేటి శుభోదయ):** హిందువుల మనోభావాలను కించపరిచే విధంగా జగన్ అండ్ కో బ్యాచ్ వ్యవహరించారని, ఆంధ్రప్రదేశ్లో ఉండే అర్హత లేదని జగన్కు లేదని తిరుమల పవిత్రతను జగన్ ప్రభుత్వం దెబ్బతీసిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ తీవ్రంగా మండిపడ్డారు. విజయవాడలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తిరుమల ప్రసాదాన్ని అపవిత్రం చేసి ప్రజల మనోభావాలను దెబ్బతీశారని వెంకటేశ్వర స్వామి లడ్డులో జంతువుల కొవ్వు వినియోగించారని టెస్ట్ నివేదికలో వెల్లడైందని ఆయన తెలిపారు తిరుమల పవిత్రను దెబ్బతీసేలా ఇప్పటివరకు ఏ పాలకులు జగన్నా ప్రవర్తించలేదని ఆయన తెలిపారు జగన్ రెడ్డి తప్పుతో దేశ విదేశాల్లో హిందువులు తీవ్రంగా మనోవేదంతో బాధపడుతున్నారని ఆయన తెలిపారు కల్తీ నెయ్యి సరఫరా చేసిన ఏ ఆర్ కంపెనీకి వైసీపీ గతంలోనే టెండర్ ఖరారు చేశారని కల్తీ నెయ్యి కొనుగోలుకు జగన్ ప్రభుత్వం హయాంలోనే ఆర్డర్ ఇచ్చారని ఆయన విమర్శించారు జగన్ తిరుమల ప్రతిష్ట అనుకుంటూ ఈ పాపానికి ఒడికట్టాడని ఆయన ఆరోపించారు లడ్లు వివాదంపై తమ వైఫల్యం కప్పిపుచ్చుకునేందుకే జగన్ అంబటి డైవర్షన్ రాజకీయాలకు తెరతీసారని ఆయన విమర్శించారు చంద్రబాబును జగన్, అంబటి విజయసాయిరెడ్డి విమర్శించడం దుర్మార్గమన్నారు వైసీపీ పిచ్చి కలలు కంటున్నారని జగన్ తల్లకిందులు తప్పక చేసిన మళ్లీ అధికారం రావటం కళ అని ఆయన జోష్యం చెప్పారు రాష్ట్రంలో ప్రజలు చంద్రబాబు ప్రభుత్వం పై మంచి ప్రభుత్వం మనీ చంద్రబాబును ప్రజలు కొనియాడుతున్నారని ఆయన తెలిపారు జగన్ లడ్డు కల్తీ పైన వాస్తవాలు ప్రపంచానికి తెలియ చేయాల్సిన అవసరం ప్రతి ఒక్కరికి ఉందని ఆయన తెలిపారు జగన్ నీచ రాజకీయాలకు తెరతీసాడని ఆయన విమర్శించారు ఎలాంటి ఆధారాలు లేకుండా చంద్రబాబుపై అంబటి జగన్ విష ప్రచారం చేయటం సిగ్గుచేటు అన్నారు ఎలాంటి తప్పు చేయని చంద్రబాబుపై అవినీతి మచ్చ అంటించి 53 రోజులు అన్యాయంగా చంద్రబాబును జైల్లో ఉంచడంతో ప్రజలంతా జగన్ పై రగిలిపోయారని అందుకే జగన్కు 11 సీట్లకు పడేసారని ఆయన తెలిపారు చంద్రబాబును విమర్శించే స్థాయి జగన్కు విజయసాయిరెడ్డి అంబటిలకు లేదని ఆయన అన్నారు తమ ప్రభుత్వం 100 రోజులో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసిన చరిత్ర తెలుగుదేశం కూటమి ప్రభుత్వాని ఉందని ఆయన తెలిపారు స్వామివారి లడ్లు ప్రసాదములు కల్తీ నెయ్యి కలిపిన దుర్మార్గులు తప్పు చేసిన వారు ఎంతటి వారైనా వారికి కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు తిరుమలలో నాణ్యమైన నెయ్యిని వాడటంలో లడ్డూలు నాణ్యత పెరిగిందని అన్న ప్రసాదములు లడ్లు తో పాటు కూడా పవిత్ర ల సమర్పణ జరిగిందని ఆయన తెలిపారు జగన్ ఐదేళ్ల భక్తుల సమస్యలు పట్టించుకోలేదని ఆయన విమర్శించారు ప్రపంచవ్యాప్తంగా తిరుమలకు ఎంతో విశిష్టత ఉందని, రాష్ట్రంలో ఐదేళ్లు జగన్ పాలనలో హిందూ దేవాలయాలను కూల్చివేశారని ఆయన విమర్శించారు ఐదేళ్లు జగన్కు అధికారమిస్తే వ్యవస్థలన్నీ సర్వనాశనం చేశాడని తమ ప్రభుత్వం 100 రోజుల్లో 175 అన్నా క్యాంటీన్లను తెరిచి పేదవారికి ఐదు రూపాయలకు భోజనం పెడుతున్న చరిత్ర తెలుగుదేశం కూటమి ప్రభుత్వాన్ని ఆయన కొనియాడారు రాష్ట్రంలో పేదలకు 3 వేల రూపాయలు ఉన్న పెన్షన్ ను తమ ప్రభుత్వం 4, వేల రూపాయలు పెంచి పెన్షన్ను ఒకటవ తేదీనే ఉదయాన్నే ఇస్తున్నామని ఆయన తెలిపారు తమ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నా ప్రభుత్వామన్ని ఆయన తెలిపారు

# అక్రమాలకు పాల్పడిన వారిని శిక్షించాలి

**జీవీఎంసీ ఉద్యానవన విభాగంలో అక్రమాలు జరిగాయని తెలుగు శక్తి ఆందోళన**

**జీవీఎంసీ హార్టికల్చర్ డిప్యూటీ డైరెక్టర్ తో నిందితుల నుంచి సొమ్ము రికవరీ చేయాలి**

**అప్పటివరకు ప్రజలు ఎవరూ జీవీఎంసీ కి పన్నులు కట్టొద్దని తెలుగు శక్తి పిలుపు**

**జీవీఎంసీ మేయర్, కమిషనర్ కు ఫిర్యాదు చేసిన తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్**





విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** విశాఖపట్నం : మహా విశాఖ నగరంలోని సుందరీ కరణ బాధ్యతలను చేపడుతున్న ఉద్యానవన విభాగంలో అక్రమాలలో దోషులు ఎవరో తేల్చి.. వారి పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే జీవీఎంసీ కి ప్రజలు కట్టిన పన్నులు దుర్వినియోగం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు కట్టిన పన్నులకు న్యాయం జరగాలంటే నగర అభివృద్ధికి / సుందరీకరణకు పూర్తిస్థాయిలో నిజాయితీగా పాటుపడే వారికే జీవీఎంసీ చెల్లింపులు చేయాల్సి ఉందన్నారు. అయినప్పటికీ ప్రజల సొమ్ము అర కొర పనులు చేసే వారికి చేరుతోందన్నారు. అందుకే జీవీఎంసీ పట్టణ సుందరీకరణ విభాగంలో టెండర్ల అవక తవకల పై విచారణ పూర్తి చేసి ఆ సొమ్మును రికవరీ చేసే వరకు.. ప్రజలు ఎవరూ పన్నులు చెల్లించవద్దని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలోనే ఆయన మంగళవారం ఉదయం జీవీఎంసీ మేయర్ గొలగాని హరి వెంకట కుమారిని ఆమె చాంబర్లో కలుసుకున్నారు. ఇదే సందర్భంలో జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్ ని కూడా రామ్ కలుసుకున్నారు. హార్టికల్చర్ విభాగంలో టెండర్ ప్రక్రియలోనే మోసం దాగి ఉందన్నారు. పరిస్థితి ఎంత దారుణంగా ఉందంటే హార్టికల్చర్ విభాగంలో టెండర్లను సొంతం చేసుకున్న ధనలక్ష్మి, లీలారాణి అనే ఇద్దరు మహిళలను ఇంతవరకు హార్టికల్చర్ విభాగం డిప్యూటీ డైరెక్టర్ దివాకర్ చూడలేదన్నారు. కనీసం సంబంధిత డాక్యుమెంట్ల పై సంతకం పెట్టే సమయంలో కూడా ఆ ఇద్దరు మహిళలు రాలేదని.. ఆ మహిళల సంతకాలను స్టీల్ ప్లాంట్ లో శాశ్వత ఉద్యోగులుగా పనిచేస్తున్న వారి భర్తలే ఫోర్జరీ చేశారని బి.వి.రామ్ ఆరోపించారు. మొత్తం ఈ ప్రక్రియలో స్టీల్ ప్లాంట్ ఉద్యోగులకు భార్యలుగా ఉన్న ఆ ఇద్దరు మహిళలు, వారి సంతకలను ఫోర్జరీ చేసిన భర్తలు, బాధ్యత రహితంగా వ్యవహరించిన డిప్యూటీ డైరెక్టర్ దివాకర్ ను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారం పై పూర్తిస్థాయిలో విచారణ చేయాలని జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశానని తెలిపారు. ఇదే విషయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి కూడా తీసుకువెళతానని అన్నారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్న వ్యక్తులు ఎవరైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని రామ్ స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా వైసిపి ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ, వైసీపీ రాజ్యసభ సభ్యుడు గొల్ల బాబురావు దృష్టికి కూడా ఇదే అంశాన్ని తీసుకువెళ్లామని రామ్ తెలిపారు. దీని పై వారు స్పందిస్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసేవారు ఎవరైనా వదిలి పెట్టకూడదన్నారన్నారు. దీనిపై తాము కూడా ఒక లేఖ రాస్తామని తెలిపారన్నారు. డాక్టర్ పప్పూర్ నికుంజ్, తెలుగు శక్తి యువత అభివృద్ధి సలహాదారు వి.వంశి బాబు, బొలినేని వెంకటేశ్వరరావు తదితరులు కలిసిన వారిలో ఉన్నారు.

# మిల్లెట్ ఆర్టిస్ట్ ను అభి నందించిన కేంద్రమంత్రి

విశాఖపట్నం జిల్లా(నేటి శుభోదయ): ఉత్తరాంధ్ర నుంచి అద్భుతమైన కళాకారులు రావడం శుభ పరిణామం అని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు అన్నారు. మంగళవారం విశాఖ నగరానికి చెందిన మిల్లెట్ ఆర్టిస్ట్ మోక విజయ్ కుమార్ ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. గడచిన ఏడాదిన్నర కాలంగా మిల్లెట్స్ ఉపయోగించి విజయ్ కుమార్ తీర్చిదిద్దిన వందలాది కళాఖండాలు, దాని వెనుక ఉన్న కృషిని ప్రశంసించారు. ఇటువంటి అద్భుతమైన కళ కలిగిన వ్యక్తి ఉత్తరాంధ్ర ప్రాంత వాసి కావడం గర్వకారణం అన్నారు. అరుదైన ఈ మిల్లెట్



ఆర్ట్ ను జాతీయస్థాయిలో తగిన గుర్తింపు తీసుకురావడానికి తన వంతు సహకారాన్ని అందిస్తానని చెప్పారు. సహజ సిద్ధంగా ఎటువంటి రంగులు ఉపయోగించకుండా మిల్లెట్స్ ను మాత్రమే వినియోగిస్తూ కళాఖండాలను తీర్చిదిద్దడాన్ని ప్రశంసించారు. కళకు సామాజిక సందేశాన్ని జోడిస్తూ విజయకుమార్ చేస్తున్న కృషిని ప్రత్యేకంగా అభినందించారు. ప్రజల్లో చిరుధాన్యాల పట్ల మరింత అవగాహన పెంచే విధంగా మిల్లెట్స్ ను మాధ్యమంగా చేసుకుని విజయ్ కుమార్ తయారుచేసిన కళారూపాలను ప్రత్యేకంగా తిలకించారు.

## టార్చ్ లైట్లు వెలుగులతో సవారి చేస్తున్న మహిళలు



విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** పారిశ్రామిక ప్రాంతం పశ్చిమ నియోజకవర్గం జివిఎంసి 63వ వార్డు చింతల లోవ క్రాంతి నగర్ కాలనీ తదితర గ్రామాలకు వెళ్లే ప్రధాన మార్గం పోలీస్ స్టేషన్ నుంచి పైకి వెళ్లే ఈ ప్రధాన మార్గం చీకటిలో ఉండటం వల్ల టార్చ్ లైట్లు వెలుగులతో సవారి చేస్తున్నారు మహిళలు మరియు పాదచారులు చీకటి కావడంతో విషపు ప్రాణులు ఆ మార్గాన్నే సంచరించడంతో భయాందోళన చెందుతున్నారు గ్రామస్తులు ఈ విషయంపై పలు పత్రికల్లో వార్తలు వెలువడిన ప్రభుత్వాలు మారిన పరిస్థితులు మారలేదు అంటూ మండిపడుతున్నారు ఆ వార్డ్ గ్రామస్తులు నియోజకవర్గం లో జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ మరియు వార్డ్ కార్పొరేటర్ గల్లా చిన్న ఈ ఘటనపై చర్య తీసుకొని సరి చేస్తారని పలువురు రాజకీయ పండితులు కోరుతున్నారు..



## ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలి ఉప్పల వెంకటేష్

### పేద ప్రజలు బాగుండాలని ఉప్పల చారిట్రబుల్ ట్రస్ట్ ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం



తలకొండపల్లి**(నేటి శుభోదయ):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం చెన్నరం గ్రామంలో వర్షకాలం సీజనల్ వ్యాధులు గ్రామాలలో వ్యాపిస్తున్నాయి అని గ్రహించి ప్రజలందరూ బాగుండాలని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. డాక్టర్ అఖిల్ డాక్టర్ అనిల్ మరియు కామినేని హాస్పిటల్ ఆధ్వర్యంలో 171 మందికి డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ బిపి షుగర్ జలుబు దగ్గు వైరల్ ఫీవర్ వంటి వ్యాధుల బారిన వారికి మందులు అందజేసీ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ స్వప్న భాస్కర్ రెడ్డి రమేష్ నాయక్,మాల్య నాయక్, నరసింహ, ఆనంద్,రాములు,రాజు నాయక్, శంకర్ నాయక్, బుచ్చిరెడ్డి, చిన్న ఈదపురెడ్డి, చందు నాయక్, శ్రీశైలం, మల్లేష్, నరేష్ నాయక్, ఏం మల్లయ్య, ఎన్ మల్లయ్య, గ్రామ కార్యదర్శి రాజు నాయక్, జి మహేష్, వై మల్లయ్య, జి నరసింహ, కృష్ణమ చరి, సత్యనరి, అర్షత్, లింగారెడ్డి, ఆశా వర్కర్లు పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు...



## బడుగు బాలహీన వర్గాల కోసం పోరాడిన నాయకులు బోగే రాజారాం...

### ఎంపీ గడ్డం వంశీకృష్ణ....




పెద్దపల్లి, మంథని, **(నేటి శుభోదయ):** పెద్దపల్లి జిల్లా మంథని లో దళిత ఉద్యమకారుడు బోగే రాజారాం 3 వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ భవన్ ఆవరణలో ఏర్పాటు చేసిన సంస్కరణ సభలో పాల్గొని భోగె రాజారాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ. అనంతరం ఆయన మాట్లాడుతూ దళిత వర్గాల కోసం ఎన్ని ఇబ్బందులనైన ఎదుర్కొని వారి అండగా నిలిచిన నాయకుడు భోగే రాజారాం అని కొనియాడారు . ఈ ప్రాంతం నుండి బి ఎస్ పి పార్టీ నుండి ఎమ్మెల్యేగా పోటీ చేశారని రాజారాం ఈ ప్రాంతంలోని దళితులకు ఆయన సేవలు అందించారని దళితుల హక్కుల కోసం ఆయన పోరాడాలని భోగి రాజారాం ఆశయ సాధనకు కొనసాగిద్దామని ఆయన పేర్కొన్నారు. దళితులకు ఏలాంటి ఇబ్బందులు ఉన్న వారి కోసం అండగా ఉంటానని బోగే రాజారాం కుటుంబానికి అండగా ఉంటానని పెద్ద పల్లి ఎంపీ గడ్డం వంశి అన్నారు, ఈ కార్యక్రమానికి జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు నక్క రవి అధ్యక్షత వహించగా దళిత సంఘాల నాయకులు నూకల బానయ్య తగరం సీనియర్ న్యాయవాది రఘైతంరెడ్డి. శంకర్ లాల్ బూడిద రాజయ్య రామగిరి కుమార్ ఎడ్ల కిష్టయ్య అప్పల పోచయ్య . జంజర్ల శ్రీనివాస్ జానీ. నర్సాపూర్ రవీందర్ . మామిడిపల్లి బాపయ్య . బొంకూరి మధు .ఎరుకల సుమన్.న్యాయవాది ఆర్ల నాగరాజు. బండి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఏపీలో నామినేటేడ్ పోస్టుల్లో ఎంపికైన సిక్కోలు వాసులు వీరే..



విశాఖపట్నం జిల్లా**(నేటి శుభోదయ):** ఏపీలో ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన నామినేటేడ్ పోస్టుల భర్తీలో శ్రీకాకుళం నుంచి ముగ్గురు ఎంపికయ్యారు. పలాస కాశీబుగ్గకు చెందిన మాజీ మున్సిపల్ ఛైర్మన్ బాబురావు రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ ఛైర్మన్, బూర్జ మండలానికి చెందిన ఆనెపు రామకృష్ణ కార్పొరేషన్ పదవుల్లో మార్క్ ఫెడ్ డైరెక్టర్, శ్రీకాకుళానికి చెందిన సీర రమణయ్య అర్బన్ ఫైనాన్స్ - ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులయ్యారు.

## రెండు, మూడు రోజుల్లోగా నోటిఫికేషన్ జారీ చేసేలా చర్యలు..



విశాఖపట్నం జిల్లా**(నేటి శుభోదయ):** ఏపీలో కొత్త మద్యం షాపుల నోటిఫికేషన్ విడుదలకు ఎక్సైజ్ శాఖ కసరత్తు.. రెండు, మూడు రోజుల్లోగా నోటిఫికేషన్ జారీ చేసేలా చర్యలు.. మద్యం దుకాణాలు ప్రభుత్వమే నడిపేలా చట్టం చేసిన గత ప్రభుత్వం.. చట్టాన్ని సవరించి ఆర్డినెన్స్ తెచ్చేందుకు కేబినెట్ ఆమోదం.. ఆర్డినెన్స్ ఆమోదం కోసం సవరణ బిల్లును గవర్నర్‌కు పంపనున్న ప్రభుత్వం

## ఏపీలో జనసేన పార్టీ కీలక నిర్ణయం




విశాఖపట్నం జిల్లా**(నేటి శుభోదయ):** జనసేన పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. సనాతన ధర్మ పరిరక్షణ కోసం జనసేన పలు కార్యక్రమాలు చేపట్టనుంది. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావంగా 4 రోజుల పాటు జనసేన పార్టీ ధార్మిక కార్యక్రమాలు నిర్వహించనుంది. ఈ నెల 30న దీపారాధన, అక్టోబర్ 1న ఓం నమో నారాయణాయ మంత్ర పఠనం, 2న నగర సంకీర్తన, 3న ఆలయాల్లో భజన కార్యక్రమాలు చేపట్టనుంది.

# ఏ ఎన్ ఎం లకు స్టాఫ్ నర్సు పదోన్నతులు వద్దు

### కౌన్సెలింగ్ రద్దు చేయాలి
### నర్సుల స్ట్రగుల్ కమిటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సూర్య కళ




విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** బురుజుపేట రాష్ట్రంలోని వివిధ ఆస్పత్రులలో పనిచేస్తున్న కాంట్రాక్టు నర్సులను రెగ్యులర్ చేయాలని కాంట్రాక్టు నర్సు ఈనెల 5 నుంచి నిరసన తెలియజేస్తున్నారు. వన్ టౌన్ బురుజు పేట విక్టోరియా ఆస్పత్రి వద్ద నర్సుల స్ట్రగుల్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన జరిగింది. ఇక్కడ కాంట్రాక్ట్ నర్సులు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా నర్సుల స్ట్రగుల్ కమిటీ స్టేట్ కార్య నిర్వాహక సభ్యురాలు కే.సూర్యకళ, తదితరులు,నాయకులు మాట్లాడుతూ ఏఎన్ఎం లకు స్టాఫ్ నర్సుగా పోస్టింగ్ లు ఇచ్చిన పక్షంలో తమ నిరసనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఇప్పటివరకు విధులకు ఆటంకం కలిగించకుండా శాంతియుతంగా అతి తక్కువ మందితో నిరసన వ్యక్తం చేస్తున్నామన్నారు. కాంట్రాక్టు నర్సులకు తెలుగు శక్తి చొరవతో కూటమి ప్రభుత్వం న్యాయం చేస్తుందని ఆశాభావంతో ఉన్నా మని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆయన కార్యదక్షత పై తమకు నమ్మకం ఉందని ఖచ్చి తంగా కాంట్రాక్టు నర్స్ లను స్టాఫ్ నర్సులుగా రెగ్యులర్ చేస్తారని భావిస్తున్నామన్నారు. ఒకవేళ ప్రభుత్వం సానుకూలంగా స్పందిం చకపోతేరాష్ట్ర వ్యాప్తంగా ఉద్య మిస్తామన్నారు ఏది ఏమైనప్పటికీ రాష్ట్ర ఆరోగ్య,కుటుంబ,సంక్షేమ శాఖ ఇటీవల జారీ చేసిన జీవో నెంబర్ - 115 ను తక్షణమే రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు విక్టోరియా ఆస్పత్రితో పాటు,రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 11,500 మంది నర్సులు న్ హెచ్ ఎం ,డి ఎం ఈ ,ఏపీ వి వి పి ,డి హెచ్, కంట్రోల్ లో మేల్,ఫీమేల్ కాంట్రాక్టు ప్రాతి పదికన పనిచేస్తున్నారన్నారు. నర్సింగ్ విద్యలో మూడు సంవత్సరాల డిగ్రీ చేసినవారు పీజీ చేసినవారు పీహెచ్డీ చేసినవారు కోవిడ్ కు ముందు నుంచి కూడా తమ అమూల్యమైన సేవలను అందిస్తున్నారన్నారు గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల కారణంగా సచివాలయంలో పనిచేస్తున్న ఏఎన్ఎం లకు ఎంపిహెచ్ డబ్ల్యు పేరుతో నామమాత్రపు శిక్షణ ఇచ్చా రన్నారు వారు ఎంత శిక్షణ పొందినప్పటికీ నర్సింగ్ లో డిగ్రీ, పీజీ, పీహెచ్డీ చేసిన ఈ సంద ర్భంగా ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు హెడ్ నర్సు జీ శాంతమ్మ,కే.మణి, ఎస్.మురళీధర్,బీ భవాని,టి.రవి, పీ.మాలతి,కే.పద్మశ్రీ,రేణుక,భార పోరాట కమిటీ మెంబర్స్,హెడ్ సిస్టర్స్,రెగ్యులర్ స్టాఫ్ నర్సులు కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సులు పాల్గొన్నారు

### మీ హయంలో ఒక్క పరిశ్రమ పూర్తి చేసినట్టు నిరూపించగలరా?
### వైసీపీకి గంటా ఛాలెంజ్

## సంపద సృష్టితో అభివృద్ధి, సంక్షేమం

విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** కాపులుప్పాడ సంపద సృష్టించి సంక్షేమాన్ని, అభివృద్ధిని అమలు చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 2047 నాటికి రాష్ట్రాన్ని ప్రగతి పథం వైపు నడిపించడానికి విజన్ డాక్యుమెంట్ ను రూపకల్పన చేశారని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు వివరించారు. "ఇది మంచి ప్రభుత్వం" మంగళవారం కార్యక్రమంలో భాగంగా 4 వ వార్డు కాపులుప్పాడలో



ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రూ.10 వేల కోట్ల ఆదాయంతో ఉన్న హైదారాబాద్ ను రూ.లక్ష కోట్ల ఆర్థిక నగరంగా అభివృద్ధి చేసి, 10 లక్షల మంది యువతకు ఐటీ ఉద్యోగాలు వచ్చేట్టు చేసిన ఘనత చంద్రబాబుకు దక్కుతుందని



చెప్పారు. కియా అటోమొబైల్ పరిశ్రమ కోసం అనేక రాష్ట్రాలు పోటీ పడగా, మన రాష్ట్రానికి వచ్చేట్టు చేసిన ముఖ్యమంత్రి అనంతపురం రూపురేఖలు మార్చివేశారన్నారు. చంద్రబాబు తీసుకువచ్చిన లులు మాల్, అమరరాజా విస్తరణ ప్రాజెక్టు, ఫ్రాంక్లిన్ అండ్ టెంపుల్టెన్, ట్రైటన్, రిలయన్స్ వంటి పరిశ్రమలను కేవలం రాజకీయ కక్షతో వెళ్ల గొట్టిన నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని విమర్శించారు. అయిదేళ్ల వైసీపీ హయంలో శంకుస్థాపన చేసి, నిర్మాణం పూర్తి చేసి ప్రారంభోత్సవం చేసిన పరిశ్రమ ఒక్కటి చూపించినా ఏ శిక్షకైనా సిద్ధమని సవాల్ చేశారు. వాలంటీర్ల ప్రమేయం లేకుండా 65 లక్షల మందికి రూ.450 కోట్ల పెన్షన్లు ఒక్క రోజులో పంచిన ఘనత కూటమి ప్రభుత్వానికే చెదుతుందని తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న ప్రతీ హామీని నెరవేర్చి తీరుతామని పునరుద్ఘాటించారు. అనంతరం "పొలం పిలుస్తోంది" కార్యక్రమంలో భాగంగా వరి చేలను గంటా సందర్శించారు. అధిక దిగుబడితో రైతుకు మేలు చేయాలని ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. వర్షాలొస్తే పొంగి పొర్లుతున్న పరదేశిపాలెం కాజ్ వేను పరిశీలించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కోరాడ రాజబాబు, కె.రామానాయుడు, డి.ఎ.ఎన్. రాజు, పి. నరసింగరావు, త్రినాధ్, గంటా నూకరాజు, బోర బంగారు రెడ్డి, శీరపు రమణ, జోనల్ కమిషనర్ పి. ప్రసన్న వాణి, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# తల్లి పేరు మీద ఒక మొక్కను నాటాలి

### రక్తహీనతపై ప్రత్యేక దృష్టి సారించాలి
### తల్లిబిడ్డల ఆరోగ్యానికి ప్రాధాన్యతనివ్వాలి
### అంగన్వాడీలకు సూచించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** జిల్లాలోని గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులు, ఆరేళ్లలోపు పిల్లల్లో రక్తహీనత లేకుండా ప్రత్యేక దృష్టిని సారించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్



అంగన్వాడీ సిబ్బందికి సూచించారు. ఎప్పటికప్పుడు రక్తపరీక్షలు నిర్వహించి, రక్తహీనత లేకుండా తగిన చర్యలు చేపట్టాలని, తల్లిబిడ్డల ఆరోగ్యానికి ప్రాధాన్యతను ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పౌష్టికాహార మాసోత్సవాలు స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో




మంగళవారం ఉదయం జరిగాయి. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. రాష్ట్రంలో పోషకాహార స్థితిపై దృష్టి సారించి, లోపాన్ని పరిష్కరించడానికి రాష్ట్రీయ పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని ఈ నెల 1వ తేదీ నుంచి 30 వరకు నిర్వహించు కుంటున్నట్లు చెప్పారు. ప్రధానంగా రక్తహీనతపై అవగాహన కల్పించడం దీని ముఖ్య ఉద్దేశ్యమన్నారు. రక్త హీనతతో మహిళల్లో, గర్భిణీల్లో పుట్టిన బిడ్డల్లో అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని అన్నారు. అటువంటి పరిస్థితులు లేకుండా చూడాలని సిబ్బందికి కలెక్టర్ ఆదేశించారు. అలాగే వయసుకు తగిన విధంగా పిల్లల్లో బరువు, ఎత్తు, కొలతలు ఉండాలని, తగిన పోషకాహారాన్ని అందేలా చూడాలని తెలిపారు. ప్రభుత్వం అందించిన పోషకాహారాన్ని గర్భిణీలు, తల్లులు తీసుకునేలా తగు జాగ్రత్తలు చెప్పాలని సూచించారు. శిశువుకు ఆరు నెలల సమయంలో తల్లిపాలుతో పాటు పోషకాహారం అందించాలని, ఇందుకోసం ప్రభుత్వం బాలామృతం అందిస్తుందని కలెక్టర్ వివరించారు. బాలల సంరక్షణ, విద్యపై కూడా దృష్టి సారించాలని, మాతృభాషకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. తల్లి పేరు మీద ఒక మొక్కను నాటడం అనేది మిమ్మల్ని పోషించిన వ్యక్తి పట్ల మీ ప్రేమ మరియు ప్రశంసలను చూపించడానికి ఒక అందమైన మార్గమని అన్నారు. కావున తల్లి పేరుతో ఒక మొక్కను నాటాలని, ఇందుకు అటవీ, ఉద్యానవన శాఖల ద్వారా అవసరమైన మొక్కలను ఉచితంగా సరఫరా చేయిస్తామని తెలిపారు. ఇంటి వెనుక, ఖాళీ ప్రదేశాల్లో మొక్కలను నాటాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు. రాష్ట్రంలో వనం -మనం పేరిట కోటి మొక్కలు నాటేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, జిల్లాలో 3 లక్షల మొక్కలు నాటుతున్నామని, పచ్చదనంతో పర్యావరణం ఆహ్లాదకరంగా ఉంటుందని అన్నారు. అనంతరం సామూహిక సీమంతాలు, అన్నప్రాసన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిటీ సభ్యులు గొండు సీతారామ్ మాట్లాడుతూ పౌష్టికాహార మాసోత్సవాలను సెప్టెంబర్ మాసంలోనే కాకుండా అన్ని మాసాల్లో నిర్వహించుకోవాలని పిలుపు నిచ్చారు. తద్వారా గర్భిణీలు, బాలింతలు, మహిళలు, ఆరేళ్లలోపు పిల్లల్లో రక్తహీనత సమస్య ఉండబోదని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా జిల్లాలో మాసోత్సవాలను ఘనంగా జరుపుకోవడమే కాకుండా, రక్తహీనత కలిగిన వారి సంఖ్య తక్కువగా ఉండటం సంతోషకరమని అన్నారు. జిల్లా నుంచి రక్తహీనతతో గర్భిణీలు, బాలింతలు, మహిళలు, ఆరేళ్లలోపు పిల్లల్లో సమస్య వచ్చిందనే ఫిర్యాదులు అందరాదని, అందుకు తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారి డా. జి.జయలక్ష్మి అధ్యక్షత వహించి, ముందుగా కార్యక్రమ ఉద్దేశ్యాన్ని కలెక్టరుకు వివరించారు. ఈ కార్యక్రమంలో సీడబ్ల్యూసీ మెంబర్ రజని, మెడికల్ ఆఫీసర్ డా.శ్రావణి, సీడిపిఓలు, సూపర్ వైజర్లు, అంగన్వాడీ టీచర్లు,సిబ్బంది, గర్భిణీలు, బాలింతలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 28న తిరుమల వెళ్లనున్న జగన్



**విశాఖపట్నం జిల్లా (నేటి శుభోదయ): 27న రాత్రి తిరుమలకు చేరుకోనున్న జగన్ 28న ఉదయం స్వామిని దర్శించుకోనున్న జగన్**

## బి ఎస్ న్ ఎల్ : రూ.997తో అదిరే ఆఫర్




విశాఖపట్నం **(నేటి శుభోదయ):** జిల్లా జియో, ఎయిర్ టెల్ లాంటి ప్రైవేట్ టెలికం ఆపరేటర్లకు ప్రభుత్వరంగ సంస్థ బి ఎస్ న్ ఎల్ గట్టి పోటీనిస్తూ మరో ఆఫర్ ను తీసుకువచ్చింది. రూ.997తో రీఛార్జ్ చేసుకుంటే రోజుకు 2 జిబి డేటా చొప్పున 160 రోజులకు 320 జిబి డేటా ఇస్తామని ట్విట్టర్ లో పేర్కొంది. అన్ లిమిటెడ్ వాయిస్ కాల్స్ తో పాటు రోజుకు 100 మెసేజ్ లు కూడా అందిస్తున్నట్లు తెలిపింది.

## ఈ నెల 27 నుంచి అయోధ్యకు హైదరాబాద్ నుంచి విమాన సర్వీసులు

శాఖపట్నం జిల్లా**(నేటి శుభోదయ):** అయోధ్యకు హైదరాబాద్ నుంచి విమాన సర్వీసులు అందుబాటులోకి రానున్నాయి. ఈనెల 27 నుంచే శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ఇండిగో ఎయిర్‌లైన్స్ ఈ సేవలను ప్రారంభించనుందని అధికారులు తెలిపారు. వారంలో నాలుగుసార్లు ఈ విమాన సర్వీసులుంటాయి. ఇండిగో ఎయిర్‌లైన్స్ అయోధ్యతో పాటు కాన్పూర్, ఆగ్రా, ప్రయాగ్‌రాజ్ నగరాలకు సంబంధించిన విమాన సర్వీసుల వివరాలను వెల్లడించింది.

## అబిడ్స్ తాజ్ మహల్ హోటల్ యాజమన్యానికి షోకాజు నోటీసులు జారీ



నేటి శుభోదయ (కూకట్‌పల్లి) **(నేటి శుభోదయ):** (సాధనాల వీరేంద్ర): అబిడ్స్ రోడ్ లోని డోర్ నెం. 4-1-999 లో గల తాజ్ మహల్ హోటల్ ( సుందర్ రావు హోటల్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క యూనిట్)లో పప్పులో పురుగు కనిపించడం గురించి సోషల్ మీడియాలో ప్రచారం కావడంతో, ఈ నెల 24న అట్టి హోటల్ లో జిహెచ్ఎంసి ఫుడ్ సేఫ్టి అధికారులు తనిఖీలు నిర్వహించారని హెల్త్ అడిషనల్ కమిషనర్ పంకజ తెలిపారు. తనిఖీలో భాగంగా అట్టి హోటల్ లో సరైన పరిశుభ్రత, పారిశుధ్య నిర్వహణ, ఆహార పదార్థాల నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని, ఆహార పదార్థాలకు సంబంధించిన ఐటమ్స్ పై లేబుల్స్ లేకపోవడం, నిల్వ చేసే ప్రదేశంలో బొద్దింకలు ఉండటం వంటి అనేక లోపాలు ఆహార భద్రత అధికారులు గమనించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా హోటల్ నిర్వహకులకు సంజాయిషి కోరుతూ షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు ఆమె తెలిపారు. సంజాయిషి అందిన పిమ్మట తదుపరి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.

# గీత శ్రీ హై స్కూల్ కి డైనమిక్ స్కూల్ అవార్డు



## అవార్డు అందుకున్న చైర్మన్ సంకర రెడ్డి .

సెప్టెంబర్ 25 (నేటి శుభోదయ ప్రతినిధి) జడ్చర్ల: ఎడ్యుకేషన్ టుడే సంస్థ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎడ్యుకేటర్స్ సుమిత్ అండ్ అవార్డ్స్. డైనమిక్ స్కూల్ గా జడ్చర్ల గీత శ్రీ హై స్కూల్ డైనమిక్ స్కూల్ గా ఎంపిక కావడం జరిగింది. 25 బుధవారం రోజున ఎడ్యుకేషన్ టుడే సంస్థ వారి చేతుల మీదుగా గీతాశ్రీ హై స్కూల్ చైర్మన్ వి. సంకర రెడ్డి కి సంబంధిత అవార్డును మరియు ధ్రువపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గీత శ్రీ హై స్కూల్ చైర్మన్ సంకర రెడ్డి మాట్లాడుతూ ఆల్ ఇండియా డైనమిక్ స్కూల్ అవార్డ్స్ కి ఎంపిక కావడం ఎంతో సంతోషంగా ఉందని ఈ అవార్డు కోసం 1600 పాఠశాలలు దరఖాస్తు చేసుకొనగా 300 పాఠశాలలను మాత్రమే ఎంపిక చేసినట్లు తెలిపారు. ఇందులో జడ్చర్ల గీత శ్రీ స్కూల్ ఎంపిక కావడం జరిగిందని, ఇకముందు కూడా విద్యార్థులకు ఉన్నత విద్య నైపుణ్యాలను అందించే దిశగా కృషి చేస్తామని అన్నారు.



# కొత్తగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా

## మాకు కరెంటు సమస్య పరిష్కారం చేయాలి

## జంతువులు బారి నుండి రాత్రి వేళలో బిక్కిబిక్కుమని బ్రతుకుతున్నారు

## మంగలిపేట గుడ్డే గ్రామానికి కరెంటు సౌకర్యం కల్పించాలి



విశాఖపట్నం జిల్లా**(నేటి శుభోదయ):** అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం రొంపిల్లి పంచాయతీ మంగలి పేట గుడ్డే గ్రామంలో 10 కుటుంబం50 మంది కొండ దొర తెగకు చెందిన జనాభా జీవన కొనసాగిస్తున్నారు ఫారెస్ట్ ఏరియాలో జీవనం సాగిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం 3.0 సంవత్సరాలు కొత్తగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా మాకు కరెంటు సమస్య పరిష్కారం చేయాలి ఆవదంతో నూనెతో దీపాలు వెలిగించుకుంటూ రాత్రి సమయంలో దీపాలు వెలుగులో భోజనం చేస్తున్నారు క్రోరమైన జంతువులు బారి నుండి రాత్రి వేళలో బిక్కిబిక్కుమని బ్రతుకుతున్నారు మా గ్రామానికి కరెంటు సౌకర్యం కల్పించాలి కోనపర్తి సింహాచలం.. సెంపి శీను=బూరుగు ధర్మయ్య కరాశి రామారావు=కె సింహాచలం.. బోట్నాని శంకర్రావు. కొనపర్తి గౌరేష్ కరెంటు కావాలని మేము కోరుతూ డిమాండ్ చేస్తున్నాం..

# బ్రహ్మశ్రీ శ్రీ రామాచార్యులకు ఘన సత్కారం

## కసింకోటకు చెందిన బ్రహ్మశ్రీ రేజేటి శ్రీరామచార్యులను



విశాఖపట్నం జిల్లా**(నేటి శుభోదయ):** విశాఖకు చెందిన శ్రీ బాలభాను అర్చక పురోహిత సంఘం ఘనంగా సత్కరించింది. బుధవారం సంఘం కార్యవర్గ సభ్యులు రామాచార్యులను వేదమంత్రాల నడుమ దుస్సాలువ జ్ఞాపకలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్ష కార్యదర్శులు జోస్యల కామేశ్వర శర్మ మావుదూరు కిషోర్ కుమార్ శర్మ మాట్లాడుతూ.. ఇటీవల విశాఖ తోటగరువు ప్రాంతంలో రామాచార్యుల ఆధ్వర్యంలో ఐదు రోజులపాటు చండీ సహిత సుదర్శన యాగం అత్యంత వైభవంగా నిర్వహించినట్లు తెలిపారు. సర్వేజనా సుఖినోభవంతు అంటూ చేపట్టిన ఈ హెూమానికి రామాచార్యులు బ్రహ్మత్వం వహించారని వెల్లడించారు. ఈ ఐదు రోజులు పాటు వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి, శివపార్వతులు, వెంకటేశ్వర స్వామి, సూర్యనారాయణ స్వామి, సీతారాముల కల్యాణాన్ని కూడా నిర్వహించమన్నారు. దేశం సుభిక్షంగా ఉండాలని సత్సంకల్పంతో రామాచార్యుల ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పంతుల వెంకటరమణ శర్మ, ఉపాధ్యక్షులు మురపాక కృష్ణమూర్తి ఇతర సభ్యులు జోష్యుల గోపి బాబు, దార్లపూడి దినమని శర్మ, వేమకోటి ఉమా శర్మ తదితరులు పాల్గొన్నారు

# ఏపీ వరద బాధితులకు సుప్రీంకోర్టు న్యాయవాదుల విరాళం..



**విశాఖపట్నం జిల్లా (నేటి శుభోదయ): విజయవాడ వరదల నేపథ్యంలో ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళాలు.. దాదాపు రూ.15 లక్షల ఆర్థిక సాయానికి సంబంధించిన చెక్కులను ఢిల్లీలోని ఏపీ రెసిడెంట్ కమిషనర్ కు అందజేసిన న్యాయవాదులు..**

# ఏపీలో 'దేవర'కు ఝలక్ ఇచ్చిన హై కోర్ట్



విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** ఏపీలో 'దేవర' సినిమా టికెట్ ధరల పెంపుపై హైకోర్టులో పిల్ దాఖలైంది. టికెట్ ధరలను 14 రోజులు పెంచుకునేందుకు ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను సవాలు చేస్తూ ఓ పిటిషనర్ పిల్ వేశారు. 10 రోజులకు మాత్రమే అనుమతి ఉండగా మరి 14 రోజులకు ధరలు పెంచుతూ ఆదేశాలు ఇవ్వడాన్ని సవాలు చేస్తూ పిల్ దాఖలైంది. దీంతో పిటిషనర్ వాదనలతో ఏకీభవించిన హైకోర్టు 10 రోజులకే పరిమితం చేయాలని ఆదేశించింది.

# విశాఖలో అంతర్జాతీయ డేటా సెంటర్: లోకేశ్




విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** విశాఖపట్నంలో అంతర్జాతీయ డేటాసెంటర్ ను ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఈ రోజు సీఐఐ సదస్సులో ఆయన మాట్లాడారు. 'విశాఖను ప్రపంచంలోనే నెం.1 ఐటీ హబ్ గా మారుస్తాం. భోగాపురం ఎయిర్పోర్టు వస్తే ఉత్తరాంధ్ర విప్లవాత్మకంగా అభివృద్ధి చెందుతుంది. విశాఖలో డెడికేటెడ్ ఫైట్ కారిడార్ రాబోతోంది. ప్రస్తుతం దేశంలో 9వ అతిపెద్ద ఎకనమిక్ సిటీగా ఉన్న వైజాగ్ ను 5వ ప్లేస్ కు తీసుకొస్తాం' అని మంత్రి నారా లోకేష్ బాబు చెప్పారు.

# ఏపీ రంజీ జట్టులో టెక్కలి యువకుడికి స్థానం




విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** రంజీ క్రికెట్ ట్రోఫీ ఆంధ్రప్రదేశ్ క్రికెట్ జట్టులో టెక్కలికి చెందిన త్రిపురాన విజయ్ కు చోటు దక్కింది. జిల్లా, జోనల్ స్థాయి క్రికెట్ పోటీలు, అండర్-23లో రాష్ట్రస్థాయి ప్రతిభ కనబరిచిన విజయ్ ఆంధ్రా ప్రీమియర్ లీగ్ కూడా కీలకపాత్ర పోషించాడు. రెండేళ్ల క్రితం రంజీ జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. విజయ్ ఎంపిక పట్ల జిల్లా క్రికెట్ సంఘ అధ్యక్ష, కార్యదర్శులు పుల్లెల శాస్త్రి, హసన్ రజా, కోశాధికారి అహ్మద్ అభినందించారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ప్రశ్నే లేదు

## విశాఖ ఉక్కుకు పూర్వవైభవం తీసుకువస్తాం

## స్టీల్ ప్లాంట్ పై అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారం

## చంద్రబాబు వారు కేంద్రంతో చర్చించిన తర్వాత నిర్ణయం

## మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో స్టీల్ ప్లాంట్ అంశంపై చర్చించిన కూటమి నేతలు



విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** విశాఖ ఉక్కుకు పూర్వవైభవం తీసుకువస్తామని విశాఖ ప్రాంత కూటమి నేతలు స్పష్టం చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ఎదుర్కొంటున్న సమస్యలు, పరిష్కారంపై అందరితో చర్చించి ఏకాభిప్రాయానికి రావాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వారి ఆదేశాల ప్రకారం విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో విశాఖ ప్రాంత కూటమి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు రాడిసన్ బ్లూ రిసార్ట్ లో సమావేశమయ్యారు. విశాఖ స్టీల్ ప్లాంట్ అంశంపై విస్తృతంగా చర్చించారు. అందరూ తమతమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. విశాఖ ప్రాంతంపై తనకు ప్రత్యేక అభిమానం ఉందన్నారు. పాదయాత్ర సమయంలోనూ విశాఖ స్టీల్ కు శాశ్వత పరిష్కార చూపుతామని హామీ ఇచ్చామన్నారు. విశాఖ ఉక్కు తో ప్రతి తెలుగు వారికి ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. హైదరాబాద్ లో తమ ఇంటి నిర్మాణ సమయంలోనూ విశాఖ స్టీల్ వినియోగించిన విషయాన్ని గుర్తుచేశారు. విశాఖ ఉక్కు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించి కార్మికుల కళ్ళలో ఆనందం చూడాలనే దృఢ సంకల్పంతో కేంద్రంలోని పెద్దలతో సంప్రదింపులు చేస్తున్నానని లోకేష్ అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ పై అందరి సలహాలు, సూచనలు స్వీకరించారు. విశాఖ ఉక్కుకు పూర్వవైభవం తీసుకువస్తామని, అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారం లభిస్తుందని ఈ సందర్భంగా కూటమి నేతలు వెల్లడించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ప్రశ్నే ఉత్పన్నం కాదని స్పష్టం చేశారు. సమావేశం వివరాలను చంద్రబాబునాయుడు వారితో చర్చించడం జరుగుతుంది. కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడిన తర్వాత స్టీల్ ప్లాంట్ అంశంపై చంద్రబాబుగారు నిర్ణయం వెల్లడిస్తారన్నారు. అందరూ కూర్చొని మాట్లాడుకుంటే పరిష్కారం కాని సమస్యే ఉండదు. అటువంటి సంప్రదాయం విశాఖ ఉక్కు తో మళ్ళీ ప్రారంభించాం. రానున్న రోజుల్లో ఇతర సమస్యల పరిష్కారం కోసం కూడా అందరూ కలిసి



చర్చించి నిర్ణయాలు తీసుకోవాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. సమస్యల పరిష్కారం కోసం ఇదే సంప్రదాయం రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని చంద్రబాబునాయుడు సూచించారని, ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుగుణంగా నడుచుకుంటామని లోకేష్ తెలిపారు.

# బ్యాంకింగ్, ఫైనాన్స్, బీమా రంగాల్లో ఐదు లక్షల ఉద్యోగాలు..

## ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు....

పెద్దపలి**(నేటి శుభోదయ):**తెలంగాణ రాష్ట్రం లో రానున్న కొద్ది సంవత్సరాల్లో బ్యాంకింగ్, ఫైనాన్స్, ఇన్సూరెన్స్ రంగాల్లో ఐదు లక్షల మంది శిక్షణ పొందిన అభ్యర్థుల అవసరం ఉంటుందని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఈ ఖాళీల భర్తీకి








నైపుణ్యం కలిగిన వారిని తయారు చేయగలిగితే రాష్ట్రంలో భారీగా ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని తెలిపారు. బుధవారం నాడు మాసబ్ ట్యాంక్ లోని ఫైన్ ఆర్ట్స్ కళాశాల ఆడిటోరియంలో జరిగిన బిఎస్ఎఫ్ఐ-(బ్యాంకింగ్, ఫైనాన్సియల్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్) నైపుణ్య శిక్షణ ప్రారంభ కార్యక్రమంలో ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ గత పదేళ్లు అధికారంలో ఉన్న ప్రభుత్వం ఏనాడు నిరుద్యోగ యువత ఆకాంక్షలను గుర్తించలేకపోయిందని ఆయన ఎద్దేవా చేసారు. సిఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తమ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి విద్యార్థులు,



యువతకు ఉపాధి కల్పించడంపై దృష్టి సారించామని శ్రీధర్ బాబు తెలిపారు. 5-6 నెలల పాటు ప్రభుత్వ యంత్రాంగం అంతా శ్రమించి ఈ శిక్షణ కోర్సుకు రూపకల్పన చేసిందని వెల్లడించారు. ఇంజనీరింగ్, ఐటీ, మెడిసిన్ లాంటి కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు ఉద్యోగావకాశాలు బాగానే ఉన్నా బిఎ, బికాం, బిఎస్సీ లాంటి డిగ్రీ పూర్తి చేసిన వారికి ఉపాధి అవకాశాలు చాలా తక్కువ ఉన్నాయని ఆయన అన్నారు. వీరితో పాటు ఇంజనీరింగ్ చదివినా అవకాశాలు దక్కని వారిని దృష్టిలో పెట్టుకుని నైపుణ్య శిక్షణ కోర్సుకు రూపల్పన చేసినట్టు వివరించారు. తాను ఎక్విప్ అనే సాంకేతిక శిక్షణ అందించే సంస్థను సంప్రదించినప్పుడు వారు సానుకూలంగా స్పందించడం



ఉత్సాహాన్నిచ్చిందని వెల్లడించారు. సామాజిక బాధ్యత కింద ఎక్విప్ రూ.2.5 కోట్ల వ్యయంతో ఏటా పదివేల మందికి ఉచితంగా ట్రెయినింగ్ ఇవ్వడానికి ముందు కొచ్చిందని తెలిపారు. డిగ్రీ, ఇంజనీరింగ్ కోర్సుల ఆఖరి సంవత్సరంలో ఆరు నెలలపాటు క్షేత్ర స్థాయిలో పనిచేస్తూ శిక్షణ పొందే అవకాశాన్ని కల్పించడానికి పలు బ్యాంకింగ్, ఫైనాన్స్ , ఇన్స్యూరెన్సు సంస్థలు సంసిద్ధత తెలిపాయని వెల్లడించారు. దీని వల్ల చదువ పూర్తయి డిగ్రి పట్టా చేతికి అందిన వెంటనే ఉద్యోగావకాశాలు దొరుకుతాయని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉపాధి మార్గాలను అందిపుచ్చుకోవాలని శ్రీధర్ బాబు చెప్పారు.

# గంజాయి రవాణాపై ఉక్కుపాదం - ఎస్పీ మహేశ్వర్ రెడ్డి



విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** ఇచ్ఛాపురం శ్రీకాకుళం జిల్లాలో గంజాయి అక్రమ రవాణా చేస్తున్న వారి పై ఉక్కుపాదం మోపుతున్నామని ఎస్పీ మహేశ్వర రెడ్డి తెలిపారు. కాశిబుగ్గలో ఎస్పీ బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్ఛాపురం సమీపంలో ఉన్న తులసమ్మ గుడి జంక్షన్ వద్ద ఒడిశా-ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్ కు అక్రమంగా తరలిస్తున్న గంజాయిని స్వాధీనం చేసుకున్నామని అన్నారు. దొంగిలించిన బైక్ పై గంజాయి హైదరాబాద్ కు తరలిస్తుండగా మొగులుపాడు వద్ద ఒక యువకుడిని పట్టుకున్నామన్నామని జిల్లా ఎస్పీ మహేశ్వర్ రెడ్డి తెలిపారు.

# ఏపీలో నేటి నుంచి ఇసుక డోర్ డెలివరీ



విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** ఉచిత ఇసుక స్కీంలో భాగంగా ఇసుకను డోర్ డెలివరీ చేసే అంశంపై నెలకొన్న ప్రతిష్టంభన తొలిగింది. డోర్ డెలివరీ చేసే లారీలు డిపాజిట్ చెల్లించాల్సిన అవసరం లేకుండా, అఫిడవిట్ రూపంలో ఒప్పందం చేసుకోవాల్సిన పని లేకుండా ప్రభుత్వం మినహాయింపు ఇచ్చింది. ఈ మేరకు గనుల శాఖ డైరెక్టర్తో టిప్పర్ల యజమానులు జరిపిన చర్చల్లో నిర్ణయించారు. నేటి నుంచి ఇసుకను రవాణా చేయనున్నట్లు టిప్పర్ల యజమానులు తెలిపారు.

# ఏపీలో నలుగురు ఐఏఎస్లకు అదనపు బాధ్యతలు




విశాఖపట్నం జిల్లా**(నేటి శుభోదయ):** ఏపీలో నలుగురు ఐఏఎస్ అధికారులకు ప్రభుత్వం అదనపు బాధ్యతలు అప్పగించింది. పరిశ్రమలు, వాణిజ్యశాఖ కార్యదర్శి యువరాజ్కు పబ్లిక్ ఎంటర్ప్రైజెస్ శాఖ కార్యదర్శిగా, ఏపీ మార్క్ఫెడ్ ఎండీ మన్జీర్ లానీ సమూన్ కు స్టేట్సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ వైస్ ఛైర్మన్, ఎండీగా ఆర్ అండ్ ఆర్ కమిషనర్ ఎస్.రామసుందర్ రెడ్డికి పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్, ఏపీస్టేట్ ఫైబర్నెట్ లిమిటెడ్ ఎండీ దినేశు కుమార్ కు రియల్టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్) సీఈవోగా బాధ్యతలు అప్పగించింది.

# విశాఖలో రెండు రోజుల పాటు మంత్రి నారా లోకేష్ పర్యటన...



**విశాఖపట్నం జిల్లా (నేటి శుభోదయ): సీఐఐ నిర్వహిస్తున్న ఇన్ఫ్రాస్ట్రక్చర్ సమ్మిట్లో పాల్గొన్న నారా లోకేష్. పలు ఐటీ కంపెనీల ప్రతినిధులతో భేటీ.. రెండు రోజుల పర్యటనలో భాగంగా ప్రజలు, పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులను కలవనున్న నారా లోకేష్.**

# అమరావతిలో ఎం ఎస్ ఎం ఈ శిక్షణ కేంద్రం



విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** ఏపీ రాజధాని అమరావతిలో ఎం ఎస్ ఎం ఈ 2వ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం 20 ఎకరాలను కేటాయించింది. దీనిలో టెస్టింగ్ ఫెసిలిటీ కేంద్రాన్ని అందుబాటు లోకి తీసుకురానుంది. రూ.250 కోట్ల ఖర్చుతో దీన్ని ప్రతిపాదించగా, 20 ఎకరాలభూములను కేంద్ర ఎం ఎస్ ఎం ఈ డెవలప్మెంట్ కమిషనర్ పేరిట ఉచితంగా బదిలీ చేయనుంది. విశాఖలో ఉన్న మొదటి టెక్నాలజీ సెంటర్లో డిప్లొమా, పోస్ట్ డిప్లొమా, పీ జీ డిప్లొమా సహా పలు ఎం ఎస్ ఎం ఈ కోర్సులు అందిస్తోంది.

# గత నెల 21న రూ.5 వేలు లంచం తీసుకున్నాడనే కారణంతో

## విధుల్లో నిర్లక్ష్యం వహించిన హెూంగార్డుల సస్పెన్షన్: జిల్లా ఎస్పీ మహేశ్వర్ రెడ్డి



విశాఖపట్నం జిల్లా**(నేటి శుభోదయ):** శ్రీకాకుళం విధుల్లో నిర్లక్ష్యంగా ఉన్న ఇద్దరు హెూంగార్డులను శ్రీకాకుళం జిల్లా ఎస్పీ మహేశ్వరరెడ్డి మంగళవారం రాత్రి సస్పెండ్ చేశారు. మరో ఐదుగురిపై నెల రోజుల పాటు సస్పెన్షన్ వేటు వేశారు. గత నెల 21న రూ.5 వేలు లంచం తీసుకున్నాడనే కారణంతో పాతపట్నం కానిస్టేబుల్ శ్యామలరావును తాత్కాలికంగా సస్పెండ్ చేశారు. ఈ క్రమంలోనే గత కొద్దిరోజులుగా హెూంగార్డుల పనితీరును పరిశీలించి విధుల్లో నిర్లక్ష్యంగా ఉన్న 17 మందికి నోటీసులు కూడా జారీ చేసిన విషయం విధితమే.

## ఎస్‌సి/ఎస్‌టి కేసు లో నలుగురికి ఆరు నెలల జైలు శిక్ష.....

### రూ 4000/- జరిమానా విధించిన ప్రత్యేక న్యాయమూర్తి....

పెద్దపల్లి, మంథని **(నేటి శుభోదయ):** పెద్దపల్లి జిల్లా రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జన్నారం పోలీస్ స్టేషన్ పరిధిలో తేదీ :16-05-2020 రోజున తమ బంధువును తీసుకెళ్లాడని కోపంతో ఎస్సీ మాల కులానికి చెందిన బాట్ల అన్వేష్ 17సంవత్సరాలు అనే యువకుడు, నేరస్తులకు గారి పెల్లి హరీష్ కుమార్ గౌడ్, ముత్యం సాయి, పట్కూట్ ప్రశాంత్, మహమ్మద్ అజ్మత్ ఖాన్ అనే నలుగురి చేతులు, బెల్టు, కర్రలతో కొట్టి గాయపరిచి కులం పేరుతో దూషించి చంపుతానని బెదిరించి మూత్రం తాగించి హింసించినందున ఆయన దరఖాస్తు మేరకు అప్పటి జన్నారం ఎస్సై ఎం వినోద్ కుమార్ కేసు నమోదు చేయగా జి.నరేందర్ ఏసిపి జైపూర్, మంచిర్యాల సబ్ డివిజన్ ఇంచార్జ్ దర్యాప్తు చేసి పైన నలుగురిపై సెక్షన్ 323,324,290,506,r/w 34IPC, Sec 3(1)(s)& 3(2)(va) SC/ST చట్టంలో దర్యాప్తు నివేదిక కోర్టులో దాఖలు చేయడం జరిగింది. మంచిర్యాల కోర్టు లైజన్ అధికారి సయ్యద్ తాజొద్దీన్, CDO ఇష్తేకార్ అహ్మద్, ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ ముస్కు రమణారెడ్డి లు 17 మంది సాక్షులను విచారించి నేరం రుజువు చేయగా ప్రత్యేక న్యాయమూర్తి డాక్టర్ పి. శివరాం ప్రసాద్ నలుగురి నేరస్తులకు ఒక్కొక్కరికి ఆరు నెలల జైలు శిక్ష, మరియు రూ, 4,000/- వేల జరిమానా విధించడం జరిగింది. నిందితులకు శిక్ష విధించడంలో కృషిచేసిన జన్నారం ఎస్సై జి రాజవర్ధన్, సిఐ లక్షట్ పేట్ ఏ నరేందర్ లను కోర్టు విధుల అధికారులను రామగుండం పోలీస్ కమిషనర్ ఏం శ్రీనివాస్ ఐపిఎస్ ఐజి, మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఐపీఎస్. మంచిర్యాల్ ఎసిపి ఆర్ ప్రకాష్ అభినందించారు.

## నేడు వరద సాయం - 4 లక్షల మందికి రూ.597 కోట్లు అందజేత

### వరద బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధమైంది.

### ఇప్పటికే వరద నష్టం అంచనాలు పూర్తయ్యాయి.

### రాష్ట్రవ్యాప్తంగా 4 లక్షల మందికి, విజయవాడలో లక్షన్నర మంది బాధితులకు వరద సాయం అందించనుంది.

### దాదాపు రూ.597 కోట్లను ప్రభుత్వం బాధితులకు అందజేయనుంది.



విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** రాష్ట్రంలో ఆగస్టు - సెప్టెంబర్?లో వచ్చిన భారీ వర్షాలు, వరద బాధితులకు అందించే సాయంపై ప్రభుత్వం ఎన్యూమరేషన్ ప్రక్రియను పూర్తి చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 4 లక్షల మందికి ప్రభుత్వం ఆర్థిక ప్యాకేజీ ఇవ్వనుంది. విజయవాడ పరిధిలో లక్షన్నర మంది బాధితులకు వరద సాయం కింద ఆర్థిక ప్యాకేజీ అందించనుంది. బాధితులకు ఆర్థిక సాయం కింద దాదాపు రూ. 597 కోట్లను ప్రభుత్వం పంపిణీ చేయనుంది. ఇళ్లు, దుకాణాలు, తోపుడు బళ్లు, వ్యాపారాలు, చిన్న తరహా పరిశ్రమలు, వాహనాలు, పంటలు, పశువులకు ఆర్థిక సాయం అందించనుంది. డీబీటీ కింద బాధితుల బ్యాంక్ ఖాతాలకు నేరుగా ఆర్థిక ప్యాకేజీ ఇవ్వనుంది. ఎన్డీఆర్ఎఫ్ మార్గదర్శకాలకు ప్రభుత్వం మించి ఆర్థిక సాయం అందిస్తోంది. ముంపు ప్రాంతాల్లో రూ. 180 కోట్ల మేర బ్యాంక్ రుణాల రీ-షెడ్యూల్ చేయనుంది. ఎన్యూమరేషన్?లో ఎవరికీ ప్యాకేజీ అందక పోయినా నిబంధనల మేరకు ఆర్థిక ప్యాకేజీ ఇవ్వాలని సీఎం ఆదేశించారు. బుధవారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్?లో వరద బాధితులకు సీఎం చంద్రబాబు ఆర్థిక ప్యాకేజీ అందించనున్నారు.

## హిందువులారా ఏకం కండి... ప్రతి ఒక్కరూ కదిలి రండి

### తిరుమల లో అపవిత్రతను నిలదీసి ఖండించండి

### పాపాత్ముల కృత్యాలు కడిగి మన దైవానికి నీరాజనమివ్వండి

### తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్



విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** విశాఖపట్నం: ప్రపంచ ప్రజల ఆరాధ్య దైవం తిరుమల తిరుపతి వేంకటేశ్వరునికి తీరని దుర్మార్గ చర్యలతో అపవిత్రతనిచ్చిన మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డి తల నేలకు ఆనించి తిరుమలేశు నికి మన్నించాలని వేడుకోవాలని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ డిమాండ్ చేసారు. దేవ దేవుని ప్రసాదాన్ని ధన కక్కుర్తి తో తన మత ఆపేక్షతో హిందుత్వాన్ని కించపరుస్తూ చేసిన దుర్మార్గపు చర్యలకు జగన్ తో పాటు సహకరించిన వారందరూ ప్రతి హిందువుకు పేరు పేరునా క్షమాపణలు చెప్పి ఆ వేంకటేశుని పేరు గుండు కొట్టించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. దక్షిణ నియోజక వర్గం ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ నేతృత్వంలో జన సేన పార్టీ అధినేత రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు ఏర్పాటు చేసిన నిరసన సభలో తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ మాట్లాడుతూ పవన్ కల్యాణ్ కానీ ఏ హిందువూ కానీ ఏనాడు ఏమతాన్ని కించపర్చ లేదన్నారు. అన్నదమ్ముల్లా మెలిగే హిందువుల సౌమ్యతను లూకువగా తీసుకుని మనం గొప్పగా తల్లిగా భావించే గోమాత పణంగా పెట్టి అపవిత్రంగా ఆవు నెయ్యి పేరుతో ఇతర మూగ జీవాల అవశేషాల తైలాలను ఉద్దేశ పూర్వకంగా వినియోగించి పవిత్రతకు ఒడిగట్టి పాపాన్ని భక్తులకు అంటగట్టి జగన్ రెడ్డి, ఆతని బృందానికి తగిన బుద్ధి చెబుదామని బి.వి.రామ్ పిలుపునిచ్చారు. తెలుగుదేశం, జన సేన, బిజెపి లు సమైక్యంగా పవన్ కళ్యాణ్ పిలుపుకు స్పందించి జగన్ రెడ్డి అపవిత్ర పాపపు చర్యలను ఎండగట్టి తగిన శాస్తి జరిగేలా చేద్దామని తన ప్రసంగంలో బి.వి.రామ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో దక్షిణ నియోజక వర్గం ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్, వీర మహిళలు,తెలుగు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మహిళను 59 ముక్కలుగా నరికిన నిందితుడు ఆత్మహత్య



విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** బెంగళూరుకు చెందిన మహాలక్ష్మి (29) హత్య కేసు నిందితుడు ముక్తి రంజన్ రాయ్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు అతడి కోసం ఒడిశా వెళ్లి గాలిస్తుండగా కూలేపాడులో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డట్లు గుర్తించారు. కాగా మహాలక్ష్మి పని చేస్తున్న ఫ్యాక్టరీలో టీమ్ హెడ్ గా ఉన్న రంజన్ కొంతకాలంగా ఆమెతో రిలేషన్లో ఉన్నాడు. మహాలక్ష్మి మరో వ్యక్తితో చనువుగా ఉండటం నచ్చక ఆమెను కిరాతకంగా చంపినట్లు సమాచారం.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల శ్రేయస్సేనాకు ముఖ్యం నానియోజకవర్గ ప్రజలు ఆయు రారోగ్యాలతో ఉండాలి రంపచోడవరం శాసనసభ్యురాలు మిరియాల శిరీషాదేవి,విజయ్ భాస్కర్ దంపతులు



వి.ఆర్.పురం ప్రతినిధి(నేటి శుభోదయ)సెప్టెంబర్ 25:-ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల శ్రేయస్సు,నా నియోజకవర్గ ప్రజల ఆయురారోగ్యాలతొ,సిరిసంపదలతో సంతోషంగా ఉండాలని ఆ సీతారాముల వారిని కోరుకున్నానని రంపచోడవం శాసనసభ్యురాలు మిరియాల శిరీషాదేవి,విజయభాస్కర్ దంపతులు ఆశాభావం వ్యక్తం చేశారు.బుధవారం భద్రాచలం సీతారాముల వారిని సాంప్రదాయంగా దర్శించుకున్నారు.ఆలయ అధికారులు పూజలు నిర్వహించి తీర్ధ ప్రసాదాలు అందించారు.మూలవిరాట్ భక్తి శ్రద్దలతో దర్శనం చేసుకున్నారు. ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి,తో పాటు రాష్ట్ర నాయకులు బొర్ర నరేష్ కుమార్,వల్లభనేని చంద్,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## రేవంత్ అనాడు మాట్లాడిన ఒక్క మాట కూడా అమలు చేయలేదు

**హైదరాబాద్, :** తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు జరిగాయి. ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించిన బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సర్పంచులు, గ్రామ పంచాయతీలను కేసీఆర్ ప్రభుత్వం విస్మరిస్తుందని రేవంత్ రెడ్డీ పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు మాట్లాడారు.. బిల్లులు రాక 60 మంది సర్పంచులు ఆత్మహత్య చేసుకున్నారని అప్పుడు రేవంత్ అన్నారు.. కానీ, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రేవంత్ అనాడు మాట్లాడిన ఒక్క మాట కూడా అమలు చేయలేదు అని ఆయన మండిపడ్డారు. సర్పంచ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు ఆయనని పలకరించిన నాథుడే లేడు.. అడ్డదారులు తొక్కి అధికారంలోకి రేవంత్ రెడ్డి వచ్చారు.. సర్పంచుల పెండింగ్ బిల్స్ వెంటనే చెల్లించాలి అని డిమాండ్ చేశారు. దసరాలోపు పెండింగ్ బిల్స్ క్లియర్ చేయాలని ఈటల రాజేందర్ అన్నారు. లేకుంటే మిమ్మల్ని ఎక్కడికి అక్కడ అడ్డుకునేందుకు సర్పంచులు సిద్దంగా ఉన్నారని బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ తెలిపారు. సర్పంచుల ఆందోళనకు బీజేపీ సంపూర్ణ మద్దతు ఇస్తాం.. సర్పంచ్ ల పదవి కాలం పూర్తయ్యి ఏడు నెలలు దాటినా ఎన్నికలు ఎందుకు పెట్టడం లేదు అని ప్రశ్నించారు. పాలక మండలి లేక గ్రామాల్లో చెత్త పేరుకుపోతుంది.. రేవంత్ గ్రామాలను వల్లకాడుగా మార్చారు.. వెంటనే రిజర్వేషన్లు ప్రకటించి సర్పంచు ఎన్నికలు జరపాలి అని కోరారు.

## రామగుండం పోలీస్ కమిషనరేట్ లో తెలంగాణ స్టేట్ పోలీస్ డ్యూటీ మీట్...

### .చట్టల అమలు, అంతర్గత భద్రత, నేరాలను శాస్త్రీయంగా గుర్తించడం, దర్యాప్తు చేయడం మరియు శాస్త్రీయ సహాయాలతో సామర్థ్యాలను మెరుగుపరచు కోవచ్చు: పోలీస్ కమీషనర్... ఎం.శ్రీనివాస్ ఐపిఎస్...

పెద్దపల్లి, మంథని **(నేటి శుభోదయ):** పెద్దపల్లి జిల్లా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా పోలీస్ డ్యూటీ మీట్ నిర్వహించడం జరుగుతుంది దానిలో భాగంగా గౌరవ డిజిపి ఆదేశాల మేరకు రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి మంచిర్యాల్







జోన్ పరిధిలో ఉన్న పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి రామగుండం పోలీస్ కమిషనరేట్ లో పోలీస్ డ్యూటీ మీట్ నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ సిఎం శ్రీనివాస్ ఐపిఎస్ .,ఐజి గారు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సిపి గారు మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా తెలంగాణ స్టేట్ పోలీస్ డ్యూటీ నిర్వహించడం జరుగుతుందని ఈరోజు రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల పెద్దపల్లి జోన్ అధికారులకు మరియు సిబ్బంది కి 1. సైంటిఫిక్ అయిడ్స్ టూ ఇన్వెస్టిగేషన్ ఈవెంట్‌లి లో ఫొరెన్సిక్ సైన్స్, క్రైమ్ ఇన్వెస్టిగేషన్, క్రిమినల్ లా, వ్రాత పరీక్ష, మెడికో లీగల్ టెస్ట్ ఓరల్ టెస్ట్ లిఫ్టింగ్ అండ్ ప్యాకింగ్ ఆఫ్ ఎక్స్ బిట్స్ ప్రాక్టికల్ టెస్ట్, ఫింగర్ ప్రింట్ సైన్స్ ప్రాక్టికల్ అండ్ ఓరల్ టెస్ట్, క్రైమ్ సీన్ ఫోటోగ్రఫీ ప్రాక్టికల్, పోలీస్ పోర్ట్రైట్ ప్రాక్టికల్ అండ్ రిటన్ టెస్ట్, అబ్జర్వేషన్ టెస్ట్ ప్రాక్టికల్ అండ్ రిటన్ టెస్ట్ 2.యాంటి సబాటేజ్ చెక్‌లి ఈవెంట్ లో వెహికల్ సెర్చ్, గ్రౌండ్ సర్చ్, రూమ్ సెర్చ్, యాక్సిస్ కంట్రోల్, 3. కంప్యూటర్ అవేర్నెస్ కాంపిటీషన్ ఈవెంట్ లో కంప్యూటర్ అవేర్నెస్ ఆఫీస్ ఆటోమేషన్, ప్రోగ్రామింగ్ ఎబిలిటీ,,4. డాగ్ స్క్వాడ్ కాంపిటీషన్... ఈవెంట్ లో ట్రాకింగ్, ఎక్స్ప్లోజివ్ , నార్కోటిక్స్, సెర్చ్



మరియు పోలీస్ ఫోటోగ్రఫీ కాంపిటీషన్, పోలీస్ వీడియోగ్రఫీ కాంపిటీషన్ ఈవెంట్స్ నిర్వహించడం జరుగుతుంది. ఇందులో ప్రతిభ కనబరిచిన వారు అక్టోబర్ 4%వ్ర% రోజు రామగుండం పోలీస్ కమిషనరేట్ లో నిర్వహించే కాళేశ్వరం జోన్ స్థాయి పోలీస్ డ్యూటీకి ఎంపిక కావడం జరుగుతుందని ఆరోజు ఎంపిక బడిన వారు తెలంగాణ రాష్ట్ర స్థాయిలో నిర్వహించే డ్యూటీ మీట్ కీ ఎంపిక చేయడం జరుగుతుంది అన్నారు. ఈ పోలీసు డ్యూటీ మీట్ వలన చట్ట అమలు, అంతర్గత భద్రత నైపుణ్యంను పెంపొందించడానికి, నేరాలను శాస్త్రీయంగా గుర్తించడం మరియు దర్యాప్తు చేయడం కోసం పోలీసు అధికారులలో, సిబ్బంది ని ప్రోత్సహించడం లక్ష్యంగా నిర్వహించడం జరుగుతుంది అన్నారు. డ్యూటీ మీట్ లో పాల్గొనేవారు ఒకరి నుండి మరొకరు అనుభవాలు పొందగలరు, వృత్తిపరమైన పనితీరు యొక్క సామర్థ్యం మరియు మెరుగుదలకు ఉపయోగపడుతుంది అన్నారు. పరిశోధన, పోలీస్ ఫోటోగ్రఫీ, కంప్యూటర్ అవేర్‌నెస్, స్పెషల్ కెనైన్ యూనిట్ పోటీలు, విధ్వంస నిరోధక తనిఖీలు మరియు పోలీస్ వీడియోగ్రఫీకి శాస్త్రీయ సహాయాలు, పోలీసు డ్యూటీ మీట్ చట్టాన్ని అమలు చేసే సిబ్బందికి వారి సామర్థ్యాలను మెరుగుపరచడానికి మరియు ఉత్తమ పద్ధతులను నేర్చు కోవడానికి ఒక వేదికగా పనిచేస్తుంది అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అధికారులు సిబ్బంది జోన్ స్థాయిలో మరియు రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచి రామగుండం కమిషనర్ కు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.రాజు స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు గోదావరి ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి ఖని ఏసిపి, సిసిఎస్ ఏసిపి వెంకటస్వామి, టాస్క్ ఫోర్స్ ఏసిపి మల్లారెడ్డి, ఏ ఆర్ ఏసీపీలు ప్రతాప్, సురేంద్ర లు, ఆర్ ఐ లు దామోదర్, వామనమూర్తి, సంపత్ మల్లేశం, శ్రీనివాస్ లు, కమీషనరేట్ పరిధిలోని పోలీసు అధికారులు, సిబ్బంది, బీడి టీం, డాగ్స్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.

## బుస కొడుతున్న కులవివక్ష!




'కసిరి బుసకొట్టు నాతని గాలిసోక.. నాల్గు పడగల హైందవ నాగరాజు' అంటూ సమాజంలో ఉన్న కుల దురహంకారాన్ని అనేక దశాబ్దాల క్రితమే నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా ఈసడించాడు. నాటి బుసలు.. నేడు కాలకూట విషంగా మారి. ప్రాణాలు తీసే స్థాయికి పెచ్చుమీరడం సిగ్గుచేటు. మన రాష్ట్రంలో ఇలాంటి దాడులు తరచూ చోటుచేసుకుంటుండగా, బిజెపి పాలిత రాష్ట్రాలు దేశంలోనే దళితులపై దాష్టీకాల్లో ముందువరసలో ఉన్నాయి. సమీప బంధువు అంత్యక్రియలకు వెళ్లి వస్తూ కడప జిల్లా ఒంటిమిట్ట మండలం పెన్నపేరూరులో ఓ ఇంటి అరుగుపై ఓ దళిత వ్యక్తి సొమ్మసిల్లి పడిపోయాడు. మనిషిని మనిషిగా చూడలేని పెత్తందారీ కులానికి చెందిన ఆ ఇంటి యజమాని బాధితుడిని కర్రతో కొట్టడంతోపాటు మరిగే నూనె పోసేశాడు. మనం ఏ సమాజంలో ఉన్నాం అంటూ భయపడేలా చోటుచేసుకుంటున్న ఇలాంటి మరిన్ని ఘటనలూ మన రాష్ట్రంలో చోటుచేసుకున్నాయి. దళిత యువకుడు, బిసి యువతి ప్రేమించుకుని ఆరు నెలల క్రితం పెళ్లి చేసుకున్నారు. ఇటీవల ఆ యువకుడి తల్లి తన స్వగ్రామానికి వచ్చింది. ఈ విషయం తెలుసుకున్న గ్రామ పెత్తందారులు యువతి కుటుంబ సభ్యులను రెచ్చగొట్టారు. యువకుడి తల్లిపై దాడి చేయకపోతే గ్రామ బహిష్కారం చేస్తామని హెచ్చరించారు. పెత్తందారులు, యువతి కుటుంబ సభ్యులు కలిసి యువకుడి తల్లిని చెట్టుకు కట్టేసి పాశవికంగా కొట్టారు. కర్నూలు జిల్లా పెద్దకడబూరు మండలం కల్లుకూటలో ఈ అఘాయిత్యం జరిగింది. అగ్రవర్ణ బాలికను ప్రేమించాడని కాకినాడ జిల్లా సామర్లకోట మండలం పెదబ్రహ్మదేవంలో దళిత బాలుడిని స్తంభానికి కట్టేసి కొట్టారు. ఇక అదే జిల్లాలో జనసేన ఎమ్మెల్యే పంతం నానాజీ రంగరాయ కళాశాలకు చెందిన దళిత ప్రొఫెసర్‌పై దాడి చేశారు. బీహార్‌లోని నవాడా జిల్లాలో దళితులు నివాసముంటున్న 21 ఇళ్లకు ఇటీవల నిప్పు పెట్టారు. ఉత్తర ప్రదేశ్‌లో ఇలాంటి నేరాలకు అంతేలేదు. ఈ ఏడాది ఫిబ్రవరిలో పార్కు అభివృద్ధి పేరిట రాంపూర్ జిల్లా సిలారు బరగామ్‌లో లాఠీఛార్జి, కాల్పులు జరిపి పదో తరగతి చదువుతున్న దళిత విద్యార్థిని పొట్టనపెట్టుకుంది. కేంద్ర, సామాజిక న్యాయం, సాధికార శాఖ 2022కు సంబంధించి ఇటీవల విడుదల చేసిన నివేదిక మరిన్ని వాస్తవాలను కళ్లకు కట్టింది. ఆ ఏడాది దళితులపై దాష్టీకాలకు సంబంధించి 51,656 కేసులు దేశవ్యాప్తంగా నమోదయ్యాయి. బిజెపి పాలనలోని ఉత్తర ప్రదేశ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ తొలి మూడు స్థానాల్లో ఉన్నాయి. 12,287 కేసులతో.. 23.78 శాతం నేరాలతో యోగి పాలనలోని ఉత్తరప్రదేశ్ మొదటి స్థానాన్ని వెలగబెట్టింది. 8,661 కేసులు, 16.75 శాతం నేరాలతో రాజస్థాన్, 7,732 కేసులతో 14.97 శాతం నేరాలతో మధ్యప్రదేశ్ ఆ తరువాతి స్థానాల్లో ఉన్నాయి. ఆ తరువాత స్థానాల్లో బీహార్, ఒడిశా, మహారాష్ట్ర ఉన్నాయి. ఈ ఆరు రాష్ట్రాల్లోనే 81 శాతం కేసులు నమోదయ్యాయి. ఇక మన రాష్ట్రం 2,190 కేసులతో ఏడో స్థానంలో ఉంది. ఎస్‌టిలపై వేధింపుల కేసులు దేశవ్యాప్తంగా 8,330 నమోదు కాగా, 379 కేసులతో రాష్ట్రం ఎనిమిదో స్థానంలో ఉంది. ఉమ్మడి కడప జిల్లాలోని 15 మండలాలు, విజయనగరం జిల్లాలో 15 గ్రామాలు సహా రాష్ట్రంలోని ఐదు జిల్లాల్లో అత్యధికంగా ఎస్‌సి, ఎస్‌టిలపై వేధింపులు జరుగుతున్నాయి. ఈ కేసులలో నిందితులు దర్జాగా తిరుగుతుండగా, బాధితులు బిక్కుబిక్కుమంటున్నారు. మొత్తంగా దళితులకు సంబంధించి 97.7 శాతం కేసులు 13 రాష్ట్రాల్లోనూ, అవే రాష్ట్రాల్లో ఎస్‌టిలపై 98.91 కేసులు నమోదయ్యాయి. ఈ విషయాలపై పెదవివిప్పని బిజెపి అగ్రనేత అమిత్‌షా గురివిందగింజ తన నలుపెరగదన్నట్టు ఇతర పార్టీల దళిత వ్యతిరేకత గురించి మాట్లాడుతున్నారు. దళితులు, గిరిజనులు, మైనారిటీలపై నిత్యం విషం చిమ్ముతూ సమాజంలో చీలికలు సృష్టించి లబ్ధి పొందాలని కాచుక్కూర్చున్న సంఘపరివార్, బిజెపి శక్తులకు గట్టిగా బుద్ధి చెప్పాలి. 'అన్నదమ్ముల వలెను జాతులు, మతములన్నీ మెలగవలెనోయి మతం వేరైతేను యేమోయి.. మనసు వొకటై మనుషులుంటే..' అన్న గురజాడ స్ఫూర్తితో ముందడుగు వేయడమే మన కర్తవ్యం.

## మోడీ దిగ్విజయ యాత్ర



మానవాళి విజయం యుద్ధక్షేత్రంలో కాదు.. సమష్టి శక్తిలోనే ఉందని ఐక్యరాజ్యసమితి వేదికపై నుంచి ప్రకటించడం ద్వారా ప్రపంచ శాంతికి భారత్ కట్టుబడి ఉన్నట్లు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మరోసారి విస్పష్టంగా చెప్పారు. పలు దేశాలు యుద్ధాలతో, సంక్షోభాలతో, కలహాలతో కొట్టుమిట్టాడుతున్న తరుణంలో ప్రధాని తన అమెరికా పర్యటనలో దాదాపు ప్రతి వేదికపైనా శాంతి సుస్థిరతలతోనే ప్రపంచం ముందుకు వెళ్తుందన్న విషయాన్ని పదేపదే నొక్కి చెప్పారు. అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్, భారత్ సభ్యత్వ దేశాలుగా గల క్వాడ్ సదస్సులో పాల్గొనేందుకు అగ్రరాజ్యానికి బయల్దేరి వెళ్లిన ప్రధాని మోడీకి ఎప్పటిలాగే అపూర్వ స్వాగతం లభించింది. తన మూడు రోజుల పర్యటనలో అంతర్జాతీయ వేదికలపై ప్రసంగించడంతో పాటు వివిధ దేశాధినేతలతో టెక్నాలజీ, ఆర్థికాభివృద్ధి, ద్వైపాక్షిక సంబంధాలపై ప్రధాని ముఖాముఖీ ఫలవంతమైన చర్చలు జరిపారు. భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం కోసం ఎన్నో ఏళ్లుగా కృషి చేస్తున్న భారత్‌కు మద్దతు ఇస్తామని అగ్రరాజ్యం హామీ ఇవ్వగా, వివిధ టెక్ దిగ్గజాలతో మోడీ జరిపిన భేటీలో పలువురు సిఇఒలు ప్రపంచంలోనే మూడో ఆర్థిక శక్తిగా ఎదుగుతున్న భారత్‌లో పెట్టుబడులు పెట్టేందుకు సంసిద్ధత వ్యక్తం చేయడం హర్షించదగిన మరొక పరిణామం. బైడెన్ తో మోడీ జరిపిన ద్వైపాక్షిక చర్చల్లో కోల్‌కతాలో సెమీకండక్టర్ ఫ్యాబ్రికేషన్ యూనిట్ నెలకొల్పేందుకు అంగీకారం కుదరడం గమనార్హం. ఇరుదేశాల మధ్య పరస్పర సాంకేతిక సహాయ సహకారాల వినిమయంలో భాగంగా ఈ ప్రాజెక్టును ఏర్పాటు చేసేందుకు అగ్రరాజ్యం అంగీకరించింది. సైనిక దళాలు వినియోగించే సాంకేతిక పరికరాలలో వాడే చిప్స్ తయారీలో ఈ సెమీకండక్టర్ ప్రాజెక్టు కీలకమవుతుంది. మోడీ పర్యటనలో మరో ముఖ్యమైన అంశం ఏమిటంటే- ఎప్పుడో అక్రమ మార్గాల ద్వారా తరలిపోయిన 297 ప్రాచీన కళాఖండాలను తిరిగి భారత్‌కు అగ్రరాజ్యం అప్పగించడం. ఢిల్లీలో గత జులైలో జరిగిన ప్రపంచ వారసత్వ కమిటీ సమావేశంలో సాంస్కృతిక కళాఖండాలను తిరిగి రప్పించడంపై అమెరికా -భారత్ కుదుర్చుకున్న ఒప్పందం మేరకు ఈ అప్పగింత జరిగింది. విల్మింగ్టన్‌లో జరిగిన క్వాడ్ సదస్సులో సైతం మోడీ ఉద్రిక్తతలు, సంఘర్షణలు ప్రపంచాన్ని చుట్టుముడుతున్నాయని ఆందోళన వ్యక్తపరిచారు. తనకు, పొరుగు దేశాలకు మధ్య విభేదాలు సృష్టించేందుకు 'విభజించు- పాలించు' అనే వ్యూహాన్ని క్వాడ్ సదస్సు అమలు చేస్తోందంటూ చైనా ఆగ్రహం వ్యక్తం చేసిన నేపథ్యంలో క్వాడ్ సదస్సు ఎవరికీ వ్యతిరేకం కాదని ప్రధాని తేల్చిచెప్పారు. వాస్తవానికి క్వాడ్ సదస్సు ఈసారి ఇండియాలోనే జరగవలసి ఉండగా బైడెన్ అభ్యర్థన మేరకు వేదిక విల్మింగ్టన్‌కు మారింది. తన పర్యటనలో మూడోరోజు ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో ప్రసంగించిన మోడీ, మానవాళి ఆకాంక్షలకు అనుగుణంగా ప్రపంచ నేతల చర్యలు ఉండాలని ఆకాంక్షించారు. 'ఒక భూగోళం- ఒక కుటుంబం- ఒక భవిష్యత్తు' అనే నినాదానికి కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. యుద్ధ సంక్షోభంతో కొట్టుమిట్టాడుతున్న ఉక్రెయిన్, పాలస్తీనా అధ్యక్షులతో సైతం ప్రధాని భేటీ కావడం విశేషం. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీతో మోడీ భేటీ కావడం నెల రోజుల వ్యవధిలో ఇది రెండోసారి కాగా, ఈ ఏడాదిలో మూడోసారి. ఉక్రెయిన్‌లో శాంతి స్థాపనకు భారత్ కట్టుబడి ఉందని మరోసారి పునరుద్ఘాటించిన మోడీ, రష్యా- ఉక్రెయిన్ దేశాల మధ్య కొనసాగుతున్న యుద్ధాన్ని నిలువరించే దిశగా శాంతియుత పరిష్కారాన్ని కనుగొనడంలో భారత్ సహకరిస్తుందని హామీ ఇచ్చారు. తన పర్యటనలో వివిధ దేశాధినేతలతో భేటీ అయిన ప్రధాని.. అమెరికా ఎన్నికలలో పోటీ పడుతున్న రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను కలవకపోవడానికి కారణం ఆ దేశ రాజకీయాలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకోవడమే కారణం కావచ్చు. కేంద్రంలో మూడోసారి అధికార పగ్గాలు చేపట్టిన ఎన్‌డిఎ ప్రభుత్వం స్వతంత్ర విదేశాంగ విధానానికి అత్యంత ప్రాధాన్యమిస్తోందనడానికి మోడీ ఇటీవలి కాలంలో రష్యా, ఉక్రెయిన్, అమెరికాలలో జరిపిన పర్యటనలు, సాధించిన విజయాలే ఉదాహరణలు. వివిధ దేశాలతో సంబంధ బాంధవ్యాలను పటిష్టపరచుకోవడంలో ప్రధాని కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ నేపథ్యంలో అమెరికా రాయబారి ఎరిక్ గార్సెట్టీ 'భారత దేశ చరిత్రలో అమెరికాకు బాగా దగ్గరైన ప్రధాని మోడీ, అమెరికా చరిత్రలో భారత్ కు బాగా దగ్గరైన అధ్యక్షుడు బైడెన్' అంటూ చేసిన వ్యాఖ్యలు అక్షర సత్యాలు!



# ఏపీకి తొలి వందే మెట్రో.. రూట్‌లోనే



అమరావతి: దేశవ్యాప్తంగా వందేభారత్ రైళ్ల సంఖ్య పెరుగుతోంది. భారతీయ రైల్వే వీటి తయారీపై ఎక్కువగా దృష్టిసారిస్తోంది. ప్రయాణికుల నుంచి రోజురోజుకు ఆదరణ దక్కుతుండటంతో రైల్వే వీటికే అధిక ప్రాధాన్యతనిస్తోంది. ఇటీవలే వందే మెట్రో రైలును కూడా ప్రారంభించిన సంగతి తెలిసిందే. గుజరాత్ లోని భుజ్ నుంచి అహ్మదాబాద్ వరకు ఇది ప్రయాణిస్తుంది. తక్కువ దూరం ఉండే నగరాల మధ్య దూరాన్ని వేగంగా అందుకునే ఉద్దేశంతో వందే మెట్రోను అందుబాటులోకి తెచ్చారు. దీనికి నమో భారత్ రైలు అనే పేరు పెట్టారు.

రెండువేల మంది ప్రయాణించొచ్చు

గంటకు 130 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే ఈ రైలులో కూర్చొని 1150 మంది, నిలబడి రెండువేల మంది ప్రయాణించవచ్చు. మెట్రో రైళ్లల్లో ఏ తరహా సౌకర్యాలుంటాయో వాటినే వీటిల్లో కూడా ఏర్పాటు చేశారు. లగేజీ పెట్టుకునేందుకు అల్యూమినియం ర్యాక్స్, ఆటోమాటిక్ తలుపులు, ఛార్జింగ్ సాకెట్లలాంటివి ఏర్పాటు చేశారు. అన్నీ అనుకున్నట్లుగా జరిగితే ఏపీకి తొలి వందే మెట్రో రైలు రాబోతోంది. శ్రీకాకుళం నుంచి విశాఖపట్నం మధ్య ఇది పరుగులు తీయనుంది. దీనికిగల సాధ్యాసాధ్యాలను పరిశీలించాలంటూ విశాఖపట్నం రైల్వే డివిజన్ అధికారులను కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఆదేశించారు.

తిరుపతి, సికింద్రాబాద్ కు ప్రత్యేక సర్వీసులు కావాలి లో జరిగిన ఈస్ట్ కోస్ట్ రైల్వే జోన్ డీఆర్ ఎం సమావేశంలో విశాఖపట్నం సందర్భంగా మంత్రి పాల్గొని ఉత్తరాంధ్రలో జరుగుతున్న రైల్వే అభివృద్ధి పనులపై చర్చించారు. శ్రీకాకుళం నుంచి రోజువారి పనులమీద ప్రతిరోజు విశాఖపట్నం వెళ్లేవారు ఎక్కువ అని, ఈ మార్గంలో వందే మెట్రోను ప్రారంభించించాలని అధికారులకు సూచించారు. అలాగే శ్రీకాకుళం నుంచి తిరుపతి, సికింద్రాబాద్ కు కూడా ప్రత్యేక రైలు సర్వీసులు నడిపించాలని, రైల్వేలో మౌలిక సదుపాయాలను కల్పించేందుకు అధికారులు కృషిచేయాలని మంత్రి కోరారు. వాల్తేరు డీఆర్ఎం డివిజన్ చైర్మన్ గా మంత్రి రామ్మోహన్ నాయుడును ఎన్నుకున్నారు. అన్ రిజర్వుడు ప్రయాణికులను దృష్టిలో ఉంచుకొని ఇంటర్ సిటీ రైళ్ల తరహాలో వందే మెట్రోలను భారతీయ రైల్వే తయారుచేస్తోంది.

# బురదలో దిగాను - చంద్రబాబు..!!



అమరావతి: వరద సమయంలో అందరం కలిసి ఉద్యమ స్ఫూర్తితో ముందుకెళ్లామని సీఎం చంద్రబాబు చెప్పారు. వరద బాధితులకు ప్రభుత్వం ప్రకటించిన పరిహారాన్ని ముఖ్య మంత్రి విడుదల చేసారు. గత ప్రభుత్వం గండ్లు పట్టించు కోక పోవటం..అక్రమ నిర్మాణాలతో బుడమేరు ఊహించని స్థాయిలో ముంచెత్తిందని పేర్కొన్నారు. వరద సమయంలో అందరం ఒక్కటిగా పని చేసామని చంద్రబాబు వివరించారు. రాష్ట్రంలో అకాల వర్షాలు..వరదల కారణంగా నష్టపోయిన బాధితులకు ప్రభుత్వ సాయం విడుదల చేసింది. డీబీటీ విధానంలో బాధితుల బ్యాంకు ఖాతాల్లోకి నిధులు జమ చేసారు. దాదాపు నాలుగు లక్షల మందికి రూ 602 కోట్ల మేర సాయంను ముఖ్యమంత్రి విడుదల చేసారు. విజయవాడలో భారీ వర్షంతో పాటుగా ఒక్కసారిగా బుడమేరు పొంగటంతో వరదలు వచ్చాయని చెప్పారు. గత ప్రభుత్వం గండ్ల విషయంలో నిర్లక్ష్యంతో పాటుగా అక్రమ నిర్మాణాలు వరదలకు కారణంగా చంద్రబాబు చెప్పుకొచ్చారు. తాను వరదల సమయంలో స్వయంగా బురదలోకి దిగానన్నారు. తనతో పాటుగా అధికార యంత్రాంగం మొత్తం 11 రోజులు నిర్విరామంగా పని చేయటంతో విపత్తు నుంచి తక్కువ సమయంలోనే బయట పడగలిగామని చంద్రబాబు చెప్పారు. విరాళాల కోసం రాష్ట్ర ప్రజలంతా బ్రహ్మాండంగా స్పందించారని అభినందించారు. వరద బాధితులకు సాయం చేద్దామని పిలుపునిస్తే అంతా ముందుకొచ్చారని ముఖ్యమంత్రి వివరించారు. సీఎం సహాయనిధికి రూ. 400 కోట్లు రావడం ఒక చరిత్రగా పేర్కొన్నారు. వరద బాధితులకు అన్నిరకాల సాయం అందించే ప్రయత్నం చేశామన్నారు. తాను ఇప్పటి వరకు ఇలాంటి విపత్తు చూడలేదన్నారు. బుడమేరులో ఎన్నడూ చూడని వరదను ఎదుర్కోవాల్సి వచ్చిందని చెప్పారు. బుడమేరు కబ్జాకు గురైందని పేర్కొన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంగా మోడరైజేషన్ పనులు నిలిపేసిందని చెప్పుకొచ్చారు. ప్రకృతితో ఆటలాడితే ఇలాంటి వరదలు వస్తాయని వ్యాఖ్యానించారు. వరద సమస్య పరిష్కారం కోసం కలక్టరేట్‌లో మకాం వేశానని గుర్తు చేసారు.

# మరో నాలుగు రోజులు.. తెలంగాణలోని ఈ జిల్లాల్లో భారీ వర్షాలు!



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రాన్ని వరుణుడు వణికిస్తున్నాడు. ఇప్పటికే భారీ వర్షాలతో సతమతమవుతోన్న ప్రజలకు మరోసారి ఇబ్బందులు తప్పవని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్ప పీడనం కారణంగా రాష్ట్రంలో మరో నాలుగు రోజులు అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు స్పష్టం చేశారు. అయితే, ఈసారి భాగ్యనగరంపై పెద్ద ప్రభావం ఉండే అవకావం లేదని, రూరల్ జిల్లాల్లో మాత్రం భారీ వర్ష సూచన ఉంటుందని అంచనా వేస్తున్నారు.

కుంభవృష్టి వర్షాలు..

తాజాగా హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారులు చెబుతున్న దానిని బట్టీ.. మంగళవారం మధ్య, వాయవ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. దీని ప్రభావంతో తెలంగాణలో కుంభవృష్టి వర్షాలు కురిసే అవకాశం ఉందని అంటున్నారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. మరీ ముఖ్యంగా భాగ్య నగరంపై ఈ అల్పపీడన ప్రభావం పెద్దగా ఉండకపోవచ్చని, రూరల్ జిల్లాల్లో మాత్రం కుంభవృష్టిగా వర్షాలు కురిసే అవకాశం ఉందని అంటున్నారు.

ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్..


వారి అంచనా ప్రకారం.. తాజా అల్పపీడనం కారణంగా ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో కొన్ని చోట్ల అతి భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ స్పష్టం చేసింది. మిగిలిన జిల్లాల్లో ఓ మోస్తరు వర్షాలు పడొచ్చని అంచనా వేస్తోంది. అలాగే, కూడా రాష్ట్రంలోని ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, మెదక్, కామారెడ్డి జిల్లాలతో పాటు మరి కొన్ని జిల్లాల్లో అక్కడక్కడ ఓ మోస్తారు వర్షాలు కురవనున్నట్లు వెల్లడించింది. ఈ కారణంగా ఇప్పటికే హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారులు ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. అలాగే, ఈ నెల 27 వరకు ఆదిలాబాద్, రాజన్న సిరిసిల్ల, మెదక్, కామారెడ్డి, నిర్మల్ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. అధికారులతోపాటు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఐఎండీ సూచించింది.

# దసరా లోగా రైతుల ఖాతాల్లో నిధుల జమ..!!



హైదరాబాద్ : తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దసరా లోగా నాలుగో విడత రుణమాఫీ పూర్తి చేయాలని నిర్ణయించింది. రైతు రుణమాఫీ అందని అర్హులైన వారికి నిధుల జమ పూర్తి చేయాలని భావిస్తుంది. ఇందుకోసం కసరత్తు ప్రారంభించింది. వచ్చేనెల తొలి వారంలో నిధులు జమ చేస్తామని అధికారులు చెబుతున్నారు. తెలంగాణలో రైతు రుణమాఫీ మూడు విడతలు గా అమలు చేశారు. ఇంకా అర్హులైన కొందరు రైతులకు రుణమాఫీ పూర్తికాలేదు. దీంతో నాలుగో విడత రుణమాఫీగా వీరందరికీ నిధులు జమ చేయాలని ప్రభుత్వం భావిస్తుంది. రేషన్ కార్డు లేకపోవడం, కుటుంబ నిర్ధారణ కాకపోవటం, ఆధార్ తప్పులు కారణంగా రుణమాఫీ పలువురికి నిలిచిపోయింది. ప్రస్తుతం కుటుంబ నిర్ధారణ ప్రక్రియ కొనసాగుతుంది. ఈ నెలాఖరులోగా డేటా అప్లోడ్ పూర్తి చేయనున్నారు. దసరా పండుగలోగా 4.25 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. ఈ మేరకు నిధుల సర్దుబాటు పైన దృష్టి పెట్టింది. ఆగస్టు 15 నాటికి ప్రభుత్వం దాదాపు 22 లక్షల మంది రైతులకు రూ 17,934 కోట్ల రుణమాఫీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా కుటుంబ నిర్ధారణ కాని రైతులు 4.28 లక్షల మంది ఉన్నట్లుగా అధికారులు గుర్తించారు. ఇతర సాంకేతిక సమస్యలు ఉన్న రైతుల సంఖ్య 1. 26 లక్షల వరకు ఉంది. మొత్తం కలిపి 5.54 లక్షల మంది రైతుల ఖాతాలు పెండింగ్ లో ఉన్నాయి. దీనికి సంబంధించి ఆగస్టు 29 న దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైంది. ఈనెల నాలుగో తేదీ వరకు వీటిని స్వీకరించారు. ఏ బోలో క్షేత్రస్థాయికి వెళ్లి అన్ని వివరాలను యాప్ లో అప్లోడ్ చేస్తున్నారు. ఫ్యామిలీ గ్రూపింగ్ ప్రక్రియ దాదాపు పోలికి వచ్చింది. 4.28 లక్షల మంది రైతుల్లో 3.10 లక్షల మంది రైతులకు సంబంధించి ఫ్యామిలీ గ్రూప్ ఇన్ పూర్తయింది. ఈ మొత్తం లెక్కల పైన కసరత్తు చేస్తున్న ప్రభుత్వం దసరా లోగా వీరికి నాలుగో విడత రుణమాఫీ చేయాలని ఆలోచన చేస్తుంది.

# హైడ్రా దెబ్బతో కొత్త డౌట్.. ప్రాపర్టీ లేనప్పుడు లోన్స్ రికవరీ ఎలా..?



హైదరాబాద్ : లేక్ వ్యూ, రివర్ వ్యూ పేరిట హైదరాబాద్, చుట్టు పక్కల అపార్ట్ మెంట్లు, విల్లాలు, ఇండ్లు నిర్మించారు. అన్ని పరిశీలించిన తర్వాతే హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ అధికారులు వీటికి అనుమతులు జారీ చేశారు. నీటి పారుదలశాఖ అధికారులు ఎన్వోసీలు ఇచ్చారు. వీటి నిర్మాణానికి సంస్థలు బ్యాంకుల నుంచి రుణాలు తీసుకున్నాయి. వినియోగదారులూ బ్యాంకుల నుంచి లోన్లు తీసుకొని ఫ్లాట్లు బుక్ చేస్తున్నారు. ఇప్పుడు ఎఫ్టీఎల్, బఫర్ జోన్ పరిధిలో ఇవి ఉన్నాయంటూ హైడ్రా ఈ నిర్మాణాలను కూల్చివేస్తున్నది. ఈ నేపథ్యంలో.. అక్కడ ప్రాపర్టీయే లేనప్పుడు సంస్థలు, వ్యక్తుల నుంచి రుణాల రికవరీ ఎల్ఐసీ హౌజింగ్ వంటి ఫైనాన్షియల్ సంస్థలకు, జాతీయ బ్యాంకులకు సాధ్యమా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

కొనుగోలు చేసిన వారిలో ఆందోళన

హైడ్రా కూల్చివేతల నేపథ్యంలో ఎఫ్టీఎల్, బఫర్ జోన్ల పరిధిలో ఫ్లాట్లు, విల్లాలు కొనుగోలు చేసిన వారిలో ఆందోళన కనిపిస్తున్నది. సొంతగా కూడగట్టుకున్న డబ్బుతోపాటు బ్యాంకు నుంచి తీసుకున్న రుణమూ పోయిందని చాలా మంది వాపోతున్నారు. రుణాలు కట్టకుంటే సిబిల్ స్కోర్ సైతం పడిపోతుందేమోనని ఆందోళన చెందుతున్నారు. అన్ని అనుమతులు ఉన్నాయంటే రూ.కోట్లు పెట్టి ఫ్లాట్స్ బుక్ చేసుకున్నామని, ఇప్పుడు తమ పరిస్థితి ఏం కావాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే హైడ్రా అనేక ప్రాంతాల్లో అపార్ట్ మెంట్లు, విల్లాలను కూల్చివేసింది. వాటికి అడ్వాన్సులు ఇచ్చి, రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారు తమ డబ్బులు పోతాయా? వస్తాయా? అంటూ ఆరా తీస్తున్నారు. హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ అధికారులను సంప్రదిస్తున్నారు. ఇంకొందరేమో సైట్ దగ్గరికి వెళ్లి, డెవలపర్స్ ఆఫీసులకు వెళ్లి ప్రశ్నిస్తున్నారు.

ఆర్బీఐ గైడ్ లైన్స్ ప్రకారమే: బ్యాంకులు

'హోమ్ లోన్స్ విషయంలో ఒక ప్రొసీజర్ ఉంటుంది. దాని ప్రకారం అన్నింటినీ వెరిఫై చేస్తారు. ప్రతి క్లయింట్ ఫైల్ ని నిశితంగా పరిశీలిస్తారు. లీగల్ ఒపీనియన్ కూడా తీసుకుంటారు. ఆర్బీఐ నిబంధనల మేరకు, హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ అనుమతులు ఉంటేనే లోన్లు ఇస్తారు' అని బ్యాంకు అధికారులు చెబుతున్నారు. కస్టమర్ల కంటే ముందు డెవలపర్లు లోన్ తీసుకుంటారని, దీంతో ఆ ప్రాజెక్టుకు అనుమతులు దక్కినట్లుగా రికార్డులు ఉంటాయని పేర్కొంటున్నారు. అక్రమ నిర్మాణాలైతే రూ.వందల కోట్ల రుణం ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నిస్తున్నారు. ప్రాపర్టీని మార్ట్ గేజ్ చేసుకున్న తర్వాతే లోన్ సాంక్షన్ అవుతుందని, లోన్ ఇచ్చేటప్పుడు డూస్, డోంట్ డూస్ అనే చార్ట్ ఉంటుందని, దాని ప్రకారమే ముందుకెళ్తామంటున్నారు. టైటిల్ ట్రాన్స్ ఫర్ అవుతుందంటేనే లీగల్ కదా.. అలాంటప్పుడు బ్యాంకుల తప్పు ఎలా అవుతుందని ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయీస్ అసోసియేషన్ సెక్రటరీ బీఎస్ రాంబాబు 'దిశ'తో అన్నారు.

ఎఫ్టీఎల్, బఫర్ జోన్ పరిధి ఎలా తెలుస్తుంది?

ఎఫ్టీఎల్, బఫర్ జోన్ లో నిర్మిస్తున్నారని తమకెలా తెలుస్తుందని బ్యాంకులు ప్రశ్నిస్తున్నాయి. హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ, రెరా వంటి సంస్థల అనుమతులు చూసిన తర్వాతే బ్యాంకులు రుణాలు ఇస్తాయి. బ్యాంకుల మధ్య నిబంధనల్లో కాస్త తేడాలు ఉండొచ్చు. ఏ బ్యాంకైనా అనుమతులు ఉన్నాయా? లేవా? అన్నదే ప్రధానంగా చూస్తుంది. ఉదాహారణకు మల్లంపేట విల్లాలకు ఎల్ఐసీ హౌజింగ్ లోన్స్ అప్రూవ్ చేసింది. కొన్ని బ్యాంకులేమో రిజెక్ట్ చేశాయి. ఒక్కో బ్యాంకుకు ఒక్కో వెసులుబాటు ఉంటుంది. అయితే అధికారులు జారీ చేసిన అనుమతులు చెల్లవని హైడ్రా చెబితే బాధ్యత ఎవరిదని బ్యాంకులు ప్రశ్నిస్తున్నాయి.

రుణాల రికవరీ ఎలా?

లోన్లు తీసుకున్న ఏ క్లయింట్ కూడా తన ఇంటిని కూల్చేస్తే ఈఎంఐ కట్టే పరిస్థితి ఉండదు. బ్యాంకులు కూడా ఆక్షన్ పెట్టి సొమ్మును రికవరీ చేసే అవకాశముండదు. ఇలాంటి పరిస్థితుల్లో ఉన్నతాధికారుల సూచన మేరకు తాము పని చేయాల్సి ఉంటుందని, కోర్టుకు వెళ్లడం అనివార్యమని మేనేజర్ స్థాయి ఉద్యోగులు చెబుతున్నారు. అన్ని రకాల అనుమతులు ఉంటేనే లోన్లు తీసుకొని కొనుగోలు చేశామని, హైడ్రా కూల్చేస్తే తామేం చేయాలని కస్టమర్లు రిప్లయ్ ఇచ్చే అవకాశం ఉంది. దీంతో ఇక కోర్టు ఆదేశాలే కీలకంగా మారనున్నాయి. కస్టమర్ వాయిదాలు చెల్లించకపోతే ఏం చేయాలో తెలుసని, కానీ నిరాశ్రయుడైతే ఏ పద్ధతిని అనుసరించాలన్న గైడ్ లైన్స్ తమ దగ్గర లేవని ఓ బ్యాంక్ ఉద్యోగి జగన్ అభిప్రాయపడ్డారు.

టైటిల్ ట్రాన్స్ ఫర్ అనేదే ప్రామాణికం - బీఎస్ రాంబాబు, కార్యదర్శి, ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయీస్ అసోసియేషన్

హోమ్ లోన్స్ జారీలో బ్యాంకుల తప్పు ఉండదు. అన్ని నిబంధనలు పాటిస్తారు. అన్ని రకాల అనుమతులు ఉన్నాయా? టైటిల్ ట్రాన్స్ ఫర్ అవుతుందా? పరిశీలించి, లీగల్ ఒపీనియన్ తీసుకొని బ్యాంకులు లోన్స్ ఇస్తాయి. అనుమతులు తీసుకున్న తర్వాతే డెవలపర్స్ కూడా పెద్ద మొత్తంలో రుణం తీసుకుంటారు. ఆ తర్వాత కస్టమర్లు కూడా పొందుతారు. ఎఫ్టీఎల్, బఫర్ జోన్ ని గుర్తించే మెకానిజం, టెక్నికల్ నాలెడ్జ్ బ్యాంక్ ఎంపాయీస్ కి ఉండదు. అయితే ప్రభుత్వ ఇచ్చిన అనుమతులు ఇప్పుడు చెల్లవని అంటే జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏలే బాధ్యత వహించాలి. ఏయే బ్యాంకులు ఎంత వరకు లోన్లు ఇచ్చాయన్నది లెక్క తేలలేదు. ఇప్పుడు కోర్టుకు వెళ్లాల్సి వస్తుంది. ఎవరిది తప్పు? ఎవరు బాధ్యులు? అనేది కోర్టు తేలుస్తుంది.

కస్టమర్ మీద ఒత్తిడి కుదరదు -డి.లోకేశ్, డిప్యూటీ మేనేజర్, హెచ్ డీఎఫ్ సీ బ్యాంక్

ఏ ఫైనాన్షియల్ ఇనిస్టిట్యూషన్ అయినా అనుమతులు చూసిన తర్వాతే లోన్స్ ఇస్తాయి. కస్టమర్లు ఈఎంఐలు చెల్లించకపోతే ఎన్ పీఏలుగా మిగిలిపోతాయి. అయితే ఎగనిస్ట్ లోన్ మీద ఇన్సూరెన్స్ తీసుకొని ఉంటే రికవరీకి కొంత అవకాశం ఉంటుంది. అది కూడా సవాలక్ష ఆంక్షలతో కూడినదే. మొత్తం లోన్ రికవరీ కాకపోయినా 50 నుంచి 70 శాతం వరకు రావచ్చు. ఇల్లే లేనప్పుడు ఏ కస్టమర్ ఈఎంఐ కట్టడు. ఆక్షన్ వేయడానికి కూడా అక్కడ ప్రాపర్టే లేనప్పుడు ఇక ఎన్ పీఏగానే భావించాల్సి ఉంటుంది. అప్పటికే కస్టమర్ తన సొంత డబ్బు కూడా లాస్ అయి ఉంటాడు. ఇక బ్యాంకు లోన్ మీద ఒత్తిడి సాధ్యం కాదు. లీగల్ గా ప్రోసీడ్ కావడం తప్ప మరో మార్గమేదీ ఉండదు.


# కర్ణాటకలో కొత్త కాంట్రవర్సీ..!!



ఢిల్లీ : కర్ణాటకలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సారథ్యంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం సరికొత్త సమస్యకు తెర తీసింది. చిక్‌మగళూరు జిల్లాలోని ముడిగెరెలో అంగన్‌వాడీ టీచర్లకు ఉర్దూ భాషలో ప్రావీణ్యాన్ని తప్పనసరి చేస్తూ ఆదేశాలు జారీ చేయడం కొత్త వివాదాన్ని రేకెత్తించింది. ఇప్పటికే ఈ ఆదేశాలపై పెద్ద ఎత్తున నిరసనలు చెలరేగుతున్నాయి. ఇది కాస్త రాజకీయ రంగు పులుముకొంది. కన్నడ భాషను అమితంగా గౌరవించే కర్ణాటకలో భాషాపరమైన వివాదానికి ప్రభుత్వమే కారణం కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇది సామాజిక స్వరూపాన్ని మరింత దెబ్బతీసే ప్రమాదం ఉంది. ముస్లిం జనాభా గణనీయంగా ఉన్న ముడిగెరె, చిక్‌మగళూరుల్లో అంగన్‌వాడీ టీచర్ల కోసం దరఖాస్తు చేయాలనుకునే అభ్యర్థులకు ఉర్దూ భాషాలో ప్రావీణ్యాన్ని తప్పనిసరి చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ రెండు చోట్ల జనాభాలో 31.94 శాతం మేర ముస్లింలు ఉండటం వల్ల ఈ నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయం- భాషా ప్రాతిపదికన ఉద్యోగాలను కల్పిస్తోందనే వివాదానికి కేంద్రబిందువు అయింది. రాజకీయంగా ఒక సామాజిక వర్గాన్ని బుజ్జగింపు చర్యగా పలువురు వ్యాఖ్యానిస్తోన్నారు. ఈ ఆదేశాలు రాష్ట్ర భాషా సమైక్యతను దెబ్బతీస్తుందనే ఆందోళనలు వ్యక్తమౌతోన్నాయి. భాషా ప్రతిపాదికన జనాభాలో చీలిక తెచ్చే ప్రయత్నానికి కాంగ్రెస్ ప్రభుత్వం పూనుకుందంటూ బీజేపీ మండిపడుతోంది. ఈ చర్యను ముస్లిం బుజ్జగింపు చర్యగా అభివర్ణించారు మాజీ ఎంపీ నళిన్ కుమార్ కటీల్. ఆయనతో పాటు పలువురు బీజేపీ నాయకులు ఈ నిర్ణయం భగ్గుమంటోన్నారు. సొంత రాష్ట్రంలో కన్నడ మాట్లాడే అభ్యర్థులకు మున్ముందు ఉద్యోగ అవకాశాలు దక్కకపోవచ్చంటూ నిప్పులు చెరుగుతున్నారు. భాషాపరంగా కర్ణాటక రాజకీయాలు అత్యంత సున్నితమైనవిగా చెప్పుకోవచ్చు. హిందీని తప్పనిసరి చేయడాన్ని కన్నడిగులు గతంలో తీవ్రంగా వ్యతిరేకించిన విషయం తెలిసిందే. కన్నడ భాషకు ముప్పు వచ్చిన ప్రతీసారీ విస్తృతంగా నిరసనలు తెలియజేస్తూ వచ్చారు. ఈ పరిణామాల మధ్య ఎంపిక చేసిన ప్రాంతాల్లో ఉర్దూను తప్పనిసరి చేస్తూ ఆదేశాలను జారీ చేయడం, రాష్ట్ర అధికార భాష అయిన కన్నడ ప్రాబల్యాన్ని దెబ్బతీసే మరో అవాంఛనీయమైన సంఘటనగా పలువురు భావిస్తోన్నారు. కర్ణాటకలో ఎన్ని సామాజిక వర్గాలు ఉన్నప్పటికీ- కన్నడను తమ మాతృ భాషగా గౌరవిస్తారు. ముస్లిం జనాభా గణనీయంగా ఉన్న జిల్లాల్లో కూడా కన్నడ కంటే ఉర్దూకు ప్రాధాన్యత ఇవ్వాలంటూ తాజాగా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ఈ ఐక్యతను దెబ్బతీస్తుందనే ఆందోళనలు వ్యక్తమౌతోన్నాయి. కన్నడిగులకు ఇప్పటికే సొంత రాష్ట్రంలో అనేక ప్రయోజనాలు అందట్లేదనే ఆవేదన ఉంది. అదే సమయంలో ఇలాంటి ఉత్తర్వులు ఇవ్వడం భాషాపరమైన అగాథాన్ని మరింత పెంచుతుందని అంటున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి కర్ణాటకకు వలస వచ్చే వారి సంఖ్య అధికం. ప్రత్యేకించి- బెంగళూరు, మైసూరు, మంగళూరు వంటి నగరాల్లో వలస వచ్చిన వారి సంఖ్య ఎక్కువ. వారిలో చాలామంది హిందీ, తెలుగు, తమిళం, మరాఠీ మాట్లాడతారు. ఇది- భాషా వైవిధ్యానికి అద్దం పడుతుంది. గతంలో హిందీని తప్పనిసరి చేయడాన్ని వ్యతిరేకించిన కర్ణాటక ప్రభుత్వం ఇప్పుడు నిర్దుష్ట ప్రాంతాల్లో ఉర్దూకు అధిక ప్రాధాన్యతను ఇవ్వడం.. భాషా సాంస్కృతిక సమస్యను మరింత క్లిష్టతరం చేస్తోంది. భాషా వైవిధ్యాన్ని కలిగి ఉన్న రాష్ట్రంలో ఉర్దూకు అధిక ప్రాధాన్యతను ఇవ్వడం ప్రమాదకరమైన సంకేతాలను పంపించే అవకాశాలు లేకపోలేదు. ఉద్యోగం పొందడానికి అన్ని అర్హతలు ఉన్నా గానీ భాషా నైపుణ్యం లేకపోవడం వల్ల చివరికి ఉర్దూ మాట్లాడే అభ్యర్థులను కూడా ఇబ్బందుల్లో నెట్టేయవచ్చనే అభిప్రాయాలు వ్యక్తమౌతోన్నాయి. ప్రభుత్వ పథకాలు- లబ్దిదారుల మధ్య వారధులుగా ఉంటారు అంగన్‌వాడీ వర్కర్లు. ప్రత్యేకించి- గ్రామీణ ప్రాంతాల్లో వారి పాత్ర కీలకం. గ్రామీణ ప్రాంతాల్లో అత్యధికులు కన్నడ భాషనే మాట్లాడతారనడంలో సందేహాలు అక్కర్లేదు. ఉర్దూను తప్పనిసరి చేయడం ద్వారా ప్రభుత్వం అంగన్‌వాడి వర్కర్లు- స్థానికుల మధ్య భాషాపరమైన ఇబ్బందులను సృష్టించే ప్రమాదం ఉంది. గ్రామాల్లో ఉండే చాలా మందికి ఉర్దూ భాష సరిగ్గా అర్థం కాకపోవచ్చు. మైనారిటీ సామాజిక వర్గీయులకు మెరుగైన సేవలందించాలనే ఉద్దేశం ప్రభుత్వానికి ఉన్నప్పటికీ- అది అధికార యంత్రాంగం, మెజారిటీ ప్రజల ఆంతర్యాన్ని పెంచడానికి కారణమౌతుంది. కన్నడలో ప్రావీణ్యానికి ప్రాధాన్యత ఇవ్వడం తప్పనిసరి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. అంగన్‌వాడీ టీచర్లకు ఉర్దూను తప్పనిసరి చేయాలనే సిద్ధరామయ్య ప్రభుత్వ ఎత్తుగడ.. కర్ణాటకలో అత్యంత సున్నితమైన భాషా, సామాజిక సమతుల్యతను దెబ్బతీసే ప్రమాదం ఉంది. ఇదొక పేలవమైన ఆలోచనా విధానం. కన్నడ కంటే ఒక మైనారిటీ భాషకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం మెజారిటీ ప్రజలను దూరం చేసుకుంటోంది. ఈ నిర్ణయం సామాజిక విభజనకు కాకుండా భవిష్యత్ విధానాలకు సైతం ప్రమాదకరంగా పరిణమిస్తుంది. భాషాభిమానం, సాంస్కృతిక వైవిధ్యం వంటి గొప్ప చరిత్ర కలిగిన కర్ణాటకలో సమాజాన్ని భాషా ప్రాతిపదికన విభజించడం కంటే దాన్ని ఏకం చేయాల్సిన విధానాలు అత్యవసరం.

# పళ్ళెం, గరిటెతో చంద్రబాబుకు వినపడేలా వైఎస్ షర్మిల మోత!



అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చంద్రబాబు సర్కార్ హామీలిచ్చిన అన్ని పథకాలను అమలు చేయటం లేదని, చంద్రబాబుకి వినిపించేలా పళ్ళెం, గరిటెతో థాలి బజావ్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ చేపట్టింది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలోనూ పళ్ళెం, గరిటెతో మోగిస్తూ వినూత్న నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ధర్నా చౌక్ వద్ద నేడు ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల చంద్రబు సర్కార్ పై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.

సూపర్ సిక్స్ ఎప్పటి నుంచి అమలు చేస్తారు ?

సూపర్ సిక్స్ అమలు చేయని ప్రభుత్వం మంచి ప్రభుత్వమా ? ముంచే ప్రభుత్వమా ? అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ మీది ముంచే ప్రభుత్వంగా భావిస్తుందని షర్మిల పేర్కొన్నారు. గత ప్రభుత్వం ముంచిన ప్రభుత్వం కాబట్టే...ప్రజలు మంచి చేస్తారని మిమ్మల్ని నమ్మారని, కూటమిప్రభుత్వం సైతం విశ్వసనీయత కోల్పోతుందని వైఎస్ షర్మిల అభిప్రాయం వ్యక్తం చేశారు. సూపర్ సిక్స్ ఎప్పటి నుంచి అమలు చేస్తారు ? శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు.

సూపర్ సిక్స్ అమలుపై మీ ప్లాన్స్ ఏమీ లేవు

సూపర్ సిక్స్ లో భాగంగా 20 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తాం అన్నారు. ఏడాదికి 4 లక్షల ఉద్యోగాలు వస్తాయని భావిస్తే ఈ 100 రోజుల ప్రణాళికలో ఉద్యోగాల కల్పన మీద మీ ప్లాన్స్ ఏమీ లేవన్నారు. ప్రభుత్వ పరంగా 3 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి, వాటిని ఎలా నింపుతారో ప్రణాళికలు లేవని షర్మిల విమర్శించారు. అన్నదాత సుఖీభవ ఈ ఏడాది ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు.

వరదల పరిహారం మీద కోత పెట్టిన ప్రభుత్వం ముంచే ప్రభుత్వమే

20 వేలు ఇస్తామని చెప్పిన హామీ అమలుకు నోచుకోలేదన్నారు. ఈ మధ్య కాలంలో రాష్ట్రంలో పడిన వర్షాలకు 7 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగితే చంద్రబాబు కేవలం 2 లక్షల ఎకరాలకు పరిహారం అంటున్నారని అసహనం వ్యక్తం చేశారు. పరిహారం మీద కోత పెట్టిన ప్రభుత్వాన్ని ముంచే ప్రభుత్వం అనరా ? అంటూ ప్రశ్నించారు.

రాజధాని లేని రాష్ట్రమే కాదు...బడ్జెట్ లేని రాష్ట్రం కూడా

రాష్ట్రంలో రైతుల కష్టాలు కనిపించడం లేదా ? వరదలో సర్వం కోల్పోతే కేవలం 4 లక్షల మందికి పరిహారం ఇస్తారా ? అని ప్రశ్నించారు. మోదీకి రాష్ట్రం పై చిన్నచూపు ఉందని, రాష్ట్రం వరదలలో విలవిలలాడితే ఏం ఇచ్చారో చెప్పాలన్నారు. రాష్ట్రాన్ని మోసం చేసిన బీజేపీ తో ఎందుకు కూటమి కట్టారో బాబు సమాధానం చెప్పాలన్నారు. మనది రాజధాని లేని రాష్ట్రమే కాదు...బడ్జెట్ లేని రాష్ట్రం కూడా అని మండిపడ్డారు షర్మిల.

బాబు సర్కార్ కూడా విశ్వసనీయత కోల్పోతుంది

100 రోజుల్లో బడ్జెట్ పెట్టే ధైర్యం లేదన్నారు. కనీసం మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించే ధైర్యం కూడా చేయడం లేదని, ఇస్తామన్న హామీలను గాలికి వదిలేశారని మండిపడ్డారు. గతంలో జగన్ సర్కార్ విశ్వసనీయత కోల్పోయింది. ఇప్పుడు బాబు సర్కార్ కూడా విశ్వసనీయత కోల్పోతుంది అన్నారు.

# చీరలో ఉప్పెన పాప.. హై గ్లామర్ ట్రీట్



గ్లామరస్ బ్యూటీ కృతి శెట్టి తన మొదటి సినిమాతోనే టాలీవుడ్‌లోకి గ్రాండ్ ఎంట్రీ ఇచ్చింది. ఉప్పెన సినిమా ద్వారా యూత్‌లో ఫేవరెట్ హీరోయిన్‌గా మారిన కృతి, ఆ తర్వాత వరుసగా మంచి అవకాశాలు అందుకుంది. కానీ, ఆ సినిమాల ఫలితాలు అనుకున్నంత స్థాయిలో లేకపోవడంతో కెరీర్‌లో కొంత తగ్గుదల కనిపించింది. ఉప్పెన తర్వాత నాని తో చేసిన శ్యామ్ సింగరాయ్, నాగ చైతన్య తో చేసిన బంగార్రాజు సినిమాలు సక్సెస్ సాధించినా, ఆ తర్వాత వచ్చిన మాచర్ల నియోజకవర్గం, వారియర్, కస్టడీ చిత్రాలు బాక్సాఫీస్ వద్ద నిరాశపరిచాయి. అయితే, సినిమాల పరంగా వచ్చిన ఈ కష్టాలను పక్కన పెడితే, కృతి శెట్టి సోషల్ మీడియాలో మాత్రం పూర్తిగా తన క్రేజ్‌ను నిలబెట్టుకుంది. ఇటీవల తన గ్లామర్ ఫోటోషూట్స్‌తో ప్రేక్షకులను, అభిమానులను ఆకట్టుకుంటూ వస్తోంది. పలు స్టైలిష్ ఔట్‌ఫిట్స్‌లో కృతి తన గ్లామర్‌ను నూతన పంథాలో చూపిస్తూ ఫ్యాషన్ లవర్స్‌ని, యూత్‌ని ఎంతగానో ఆకర్షిస్తోంది. తాజాగా కృతి, పింక్ కలర్ చీరలో కనువిందు చేస్తూ,





ఫ్యాన్స్ హృదయాలను దోచుకుంటోంది. ఆమె బాడీ లాంగ్వేజ్, సున్నితమైన నడుము, చిరునవ్వుతో ఫోటోలో మరింత గ్లామర్‌ను మెరిసేలా చేస్తోంది. సోషల్ మీడియాలో ఆమె షేర్ చేస్తున్న ప్రతి ఫోటో వైరల్ అవుతూ, అభిమానుల నుంచి మంచి స్పందనను రాబడుతోంది. కృతి పిక్స్‌కు నెటిజన్లు "బేబమ్మ అదుర్స్", "సూపర్ గ్లామర్" అంటూ కామెంట్లతో ప్రేమను చాటుతున్నారు. ఇప్పటికే తమిళ, మలయాళ చిత్రాల్లో పలు ప్రాజెక్ట్స్‌లో బిజీగా ఉన్న కృతి, తెలుగు సినిమాల్లో తిరిగి అవకాశాలను అందుకునేందుకు ప్రయత్నాలు చేస్తోంది. మరి రాబోయే రోజుల్లో అమ్మడికి ఎలాంటి అవకాశాలు అందుతాయో చూడాలి.

# పొట్టి వైట్ సూట్ లో రష్మిక స్టన్నింగ్!





స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న.. ప్రస్తుతం నార్త్ టు సౌత్ చేతి నిండా సినిమాలతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. నాన్ స్టాప్ గా షూటింగ్స్ లో పాల్గొంటోంది. తక్కువ టైమ్ లోనే ఫుల్ పాపులారిటీ సంపాదిం చుకుంది. స్టార్ స్టేటస్ ను కూడా దక్కించుకుంది. స్టార్ హీరోల సినిమాల్లో నటించే అవకాశాలు అందుకుంది. బ్లాక్ బస్టర్ హిట్స్ సాధించింది. హైయెస్ట్ రెమ్యునరేషన్ తీసుకుంటున్న హీరోయిన్లలో ఒకరిగా నిలిచింది. నేషనల్ క్రష్ గా తన టాలెంట్ ఏంటో చూపిస్తుంది. కన్నడ కస్తూరి అయిన రష్మిక మందన్న సోషల్‌మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటోంది. తన సినిమాలకు సంబంధించిన వివరాలతో పాటు వ్యక్తిగత విషయాలను కూడా ఎప్పటికప్పుడు అభిమానులతో షేర్ చేసుకుంటూ ఉంటోంది. రీసెంట్ గా ఒక మూడు వారాలపాటు నెట్టింట ఎక్కడా కనిపించని అమ్మడు.. ఆ తర్వాత తనకు చిన్న ప్రమాదం జరిగిందని తెలిపింది. డాక్టర్ల సలహా మేరకు ఫుల్ గా రెస్ట్ తీసుకున్నానని పేర్కొంది. ఆ తర్వాత మళ్లీ యాక్టివ్ గా మారింది రష్మిక మందన్న. రీసెంట్ గా జరిగిన మిలన్ ఫ్యాషన్ వీక్ షోలో అదరగొట్టేసింది రష్మిక. ఈవెంట్ గా స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచింది. షో స్టాపర్ గా మెప్పించింది. తన గ్లామర్ షోతో ఫిదా చేసింది. బ్లాక్ కలర్ అండ్ వైట్ కలర్ ఔట్ ఫిట్స్ లో సందడి చేసింది. ఇప్పటికే బ్లాక్ కలర్ డ్రెస్ లో దిగిన పిక్స్ ను నెట్టింట షేర్ చేసిన బ్యూటీ.. ఇప్పుడు వైట్ కలర్ సూట్ లో తీసుకున్న ఫోటోలు పోస్ట్ చేసింది. ఇటాలియన్ ఫ్యాషన్ డిజైనర్ డోనాటెల్లో వార్సెస్ డిజైన్ చేసిన ఆ ఔట్ ఫిట్ లో రష్మిక వేరే లెవల్ లో ఉంది. పొట్టి సూట్ వేసుకున్న రష్మిక.. తన అందాలతో మైమరిపించింది. తన థైస్ షోతో మైండ్ బ్లాక్ చేసింది. బ్లాక్ కలర్ హ్యాండ్ బ్యాగ్ పట్టుకుని సింపుల్ గా పోజులిచ్చింది. తన గ్లోయింగ్ ఫేస్ తో అందరినీ క్లీన్ బౌల్డ్ చేసింది. నేషనల్ క్రష్ అని మరోసారి ప్రూవ్ చేసుకుంది. ప్రస్తుతం అమ్మడి పిక్స్ సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ గా మారాయి. ఓ రేంజ్ లో చక్కర్లు కొడుతున్నాయి. అమ్మడు సూపర్ గా ఉందని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. ఒక్కో ఫోటో.. వేరే లెవల్ లో ఉందని కొనియాడుతున్నారు. ఇక రష్మిక సినిమాల విషయానికొస్తే.. బాలీవుడ్ లో విక్కీ కౌశల్ కు జోడీగా ఛావాలో యాక్ట్ చేస్తోంది. శేఖర్ కమ్ముల దర్శకత్వం వహిస్తున్న కుబేరలో నటిస్తోంది. గర్ల్ ఫ్రెండ్ మూవీలో దీక్షిత్ శెట్టితో స్క్రీన్ షేర్ చేసుకుంటోంది. త్వరలోనే బ్లాక్ బస్టర్ హిట్ పుష్ప సీక్వెల్ తో సందడి చేయనుంది. ఫస్ట్ పార్ట్ లో శ్రీవల్లిగా అందరి మనసులను దోచుకున్న రష్మిక.. ఇప్పుడు శ్రీవల్లి 2.0గా అలరించనుంది. మరి తన అప్ కమింగ్ మూవీస్ తో ఎలాంటి హిట్స్ అందుకుంటుందో వేచి చూడాలి.

# ఘాటైన లుక్కులో షాలిని పాండే.. మైండ్ బ్లాక్!



శాలిని పాండే.. ఈ పేరు వినగానే తెలుగు ప్రేక్షకులకు వెంటనే గుర్తుకు వచ్చే చిత్రం అర్జున్ రెడ్డి. ఈ సినిమాలో తన నేచురల్ పెర్ఫార్మెన్స్ తోనే కాకుండా తన గ్లామర్ తో కూడా ప్రేక్షకులను కట్టిపడేసింది. మొదటి సినిమాతోనే భారీ క్రేజ్ సంపాదించుకున్న ఈ క్యూట్ హీరోయిన్, అప్పటి నుంచి ఇండస్ట్రీలో నిలదొక్కుకోవడానికి ప్రయత్నాలు చేస్తూనే ఉంది. అయితే అర్జున్ రెడ్డి తర్వాత అదే స్థాయిలో సక్సెస్ పొందలేకపోయింది. ఇప్పటివరకు పదిహేనుకు పైగా సినిమాలు చేసినప్పటికీ, శాలిని పాండేకు స్టార్ హీరోయిన్ స్థాయికి చేరే అవకాశాలు మాత్రం ఇంకా రావడం లేదు. అయినప్పటికీ, సోషల్ మీడియాలో తన గ్లామర్ ఫోటోషూట్లతో నిత్యం అభిమానులను ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ఈ మధ్యకాలంలో సోషల్ మీడియాలో పెరుగుతున్న ఫాలోవర్స్ తో పాటు, తన గ్లామర్ డోస్ ని కూడా పెంచుకుంటూ, ఫ్యాన్స్ లో మరింత క్రేజ్ పొందుతోంది. . తాజాగా ఆమె షేర్ చేసిన ఫోటో ఒకటి అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. ఈ ఫోటోలో ఆమె బ్లాక్ కలర్ డ్రెస్ లో స్టైల్ గా ఉన్నప్పటికీ, ఆమె గ్లామర్ మాత్రం మరింతగా హైలైట్ అయ్యింది. తలవంచి అలా ఇచ్చిన ఈ స్టిల్ అభిమానులను మరింత ఆకట్టుకుంది. ఫోటోలో ఆమె ముఖం మీద హ్యాపీ ఎక్స్‌ప్రెషన్ కనిపించడం, మెడ దగ్గర అందాలు ఘాటుగా ప్రెజెంట్ కావడం మరింతగా ఆకర్షణగా నిలిచాయి. షల్ మీడియాలో ఈ ఫోటోపై పాజిటివ్ కామెంట్స్ వెల్లువెత్తుతున్నాయి. "షాలిని మరోసారి ఇక సోతన గ్లామర్ తో స్టన్ అయ్యేలా చేసింది" అంటూ ఫ్యాన్స్ ప్రశంసలు కురిపిస్తున్నారు. గతంలో కూడా శాలిని పాండే ఈ తరహాలో బోల్డ్ ఫోటోలు షేర్ చేసినప్పటికీ, తాజా ఫోటో మాత్రం అభిమానులను కొత్తగా అనిపించింది. ఇక ప్రస్తుతం అమ్మడు తమిళంలోనే కాకుండా బాలీవుడ్ లో కూడా చిన్న చిన్న సినిమాలతో బిజీగా కనిపిస్తోంది.



# రాశీ వన్స్ మోర్.. స్టన్నింగ్ పిక్స్ చూశారా?

ఢిల్లీ బ్యూటీ రాశీ ఖన్నా.. యూత్ లో మంచి ఫాలోయింగ్ సంపాదించుకున్న విషయం తెలిసిందే. మద్రాస్ కేఫ్ మూవీతో సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన అమ్మడు.. మనం సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది. ఊహలు గుసగుసలాడే చిత్రంతో హీరోయిన్ గా మారింది. ఆ సినిమాలో తన యాక్టింగ్ తో అందరినీ ఆకట్టుకుంది. ఆ తర్వాత వరుసగా తెలుగు చిత్రాల్లో యాక్ట్ చేసింది. మధ్యలో విలన్ మూవీతో మలయాళం సినీ ఇండస్ట్రీలో తన లక్ ను టెస్ట్ చేసుకుంది. ఇమైక్కా నొడిగల్ సినిమాతో కోలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన రాశీ ఖన్నా.. ఓ రేంజ్ లో క్రేజ్ సంపాదించుకుంది. బాలీవుడ్ లో కూడా అడుగుపెట్టి తన సత్తా చాటింది. అలా కోలీవుడ్, బాలీవుడ్, మాలీవుడ్ లో నటిస్తోంది అమ్మడు. ప్రస్తుతం చేతి నిండా ప్రాజెక్టులతో బిజీగా ఉంది. 2024లో ఇప్పటికే యోధ, అరణ్మనై 4 సినిమాలతో పలకరించింది. త్వరలో గోద్రా రైలు దహన కాండ ఆధారంగా రూపొందుతోన్న ది సబర్మతీ రిపోర్ట్ మూవీతో ప్రేక్షకుల



ముందుకు రానుంది రాశీ ఖన్నా. నవంబర్ 15న విడుదల కానున్న ఆ మూవీలో కీలక పాత్ర పోషిస్తోంది అమ్మడు. తెలుగులో చివరగా పక్కా కమర్షియల్ సినిమాతో సందడి చేసింది. ఆ తర్వాత ఇప్పటి వరకు కనిపించలేదు. ఇప్పుడు తెలుసు కదా మూవీ చేస్తోంది. స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ హీరోగా తెరకెక్కుతున్న ఆ సినిమాలో కేజీఎఫ్ బ్యూటీ శ్రీనిధి శెట్టి హీరోయిన్ గా నటిస్తోంది. రాశీ ఖన్నా సెకండ్ హీరోయిన్ గా మెరవనుంది. లాంగ్ బ్యాక్ తర్వాత టాలీవుడ్ లో సందడి చేయనుంది అమ్మడు. అయితే కెరీర్ పరంగా ఎంత బిజీగా ఉన్నా.. సోషల్ మీడియాలో ఓ రేంజ్ లో మైమరపిస్తుంటోంది





రాశీ ఖన్నా. క్లీవేజ్, థైస్ షోతో నెట్టింట ఎప్పటికప్పుడు హీట్ పుట్టించే పిక్స్ షేర్ చేస్తుంటోంది. గ్లామర్ డోస్ బాగా పెంచేసి.. రకరకాల ఫోటో షూట్స్ పోస్ట్ చేస్తూ కుర్రకారు గుండెల్లో గుబులు పుట్టిస్తుంటోంది. తన అందచందాలతో నెట్టింట భారీ ఫాలోవర్స్ ను పెంచుకుంటోంది. తన గ్లామరస్ పిక్స్ తో ఆకట్టుకుంటూ.. కుర్రాళ్ల మతులు పోగుడుతుంటోంది రాశీ ఖన్నా. తాజాగా క్రేజీ పిక్స్ షేర్ చేసింది. ఫ్లోరల్ డ్రెస్ వేసుకున్న బ్యూటీ.. టీ తాగుతూ నేచర్ ను ఎంజాయ్ చేస్తున్న ఫోటో పోస్ట్ చేసింది. మరోసారి థైస్ షోతో సెగలు రేపింది. వేరే లెవల్ లో అందాలు ఆరబోసింది. నవ్వుతోనే మాయ చేసింది. ప్రస్తుతం ఆమె కొత్త పిక్స్ సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతున్నారు. మేడమ్ సార్ మేడమ్ అంతే అని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. లవ్ సింబల్స్ తో కామెంట్ సెక్షన్ నింపేస్తున్నారు. లైకుల వర్షం కురిపిస్తున్నారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- TELTEL12296